

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

శనివారం 22-11-2025 పేజీలు : 22


# కౌన్సిల్ రసాభాస

- 132 అంశాలకు గాను 131ఆమోదం
- వీధి లైట్లు, పారిశుధ్యం పై ఆగ్రహం

6వ పేజీలో



## పారదర్శక భూ.. రీ-సర్వే

- భూమి శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ
- విశాఖపట్టణం కలెక్టరేట్లో రీ సర్వేపై సమీక్ష
- ప్రజల నుంచి కమిటీ ఫిర్యాదులు స్వీకరణ



**విశాఖ సిటీ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:**

పదేపదే తలెత్తుతున్న భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమగ్ర ప్రణాళిక, కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్,

(తరువాయి 2వ పేజీలో)

## జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో అవినీతి తిమింగలం..!!

- టౌన్ ప్లానింగ్ ప్రధాన అధికారే అవినీతి కి రింగ్ మాస్టర్ ..!
- టిపిఓ కనుసన్నల్లోనే భారీ అక్రమ నిర్మాణాలు
- గతంలో మాజీమంత్రి ఆదిమూలపు సురేష్ బంధువంటూ హల్చల్
- అక్రమ ప్లానులతో అడ్డగోలు సంపాదన

3 లో



## గోమాంసం నిల్వ వెనుక గుట్టు అదేనా...?




- ఇతర రాష్ట్రాల నుంచి కోల్డ్ స్టోరేజ్ కు
- కోల్డ్ స్టోరేజ్ నుంచి పోర్టుల వైపు కంటైనర్లు
- నెల రోజుల వ్యవధిలో 13 కంటైనర్లు కోల్డ్ స్టోరేజ్ కు..!
- ఐదు కంటైనర్లు వేరువేరు ప్రాంతాలకు..?

2వ పేజీలో

## దారపాలెం ప్రభుత్వ భూముల కబ్జాలపై ప్రజలు ఆగ్రహం

- ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై ల్యాండ్ గ్రాఫిక్ కేసులు పెట్టాలి
- భయభ్రాంతులకు గురవుతున్న స్థానిక ప్రజలు
- వీఆర్వో పనితీరుపై స్థానికులు మండి పాటు

3వ పేజీలో



# భారీ గోమాంసం నిల్వ వెనుక గుట్టు అదేనా..?

- గో మాంసం నిల్వ కేసులో నత్త నడకన సాగుతున్న విచారణ..?
- కేసు విచారణలో ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిన సిపి,డిసిపిలు
- విచారణ చేస్తున్న సిట్ అధికారులు, స్థానిక పోలీసులు
- అనుభవ లేని అధికారులతో విచారణ పై విమర్శలు
- సిట్ లో కీలకంగా వ్యవహరిస్తున్న ఇటీవల ఎస్సై నుంచి సీఐగా ప్రమోట్ పొందిన వ్యక్తి
- కేసు విచారణ వేగవంతానికి అనుభవం ఉన్న సీనియర్ అధికారిని వేయాలని పలువురు విజ్ఞప్తి

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ ఆనందపురం కోల్డ్ స్టోరేజ్ లో భారీగా నిల్వ ఉంచిన గోమాంసం కేసు విషయంలో ఒక్కొక్కటిగా నిజాలు బయటపడుతున్నాయి.మొదటగా వెస్ట్ బెంగాల్, గుజరాత్ పోర్టులలో డీఆర్ఐ అధికారులు ఆకస్మిక సోదాలు చేపట్టి అక్కడ నుంచి విదేశాలకు గో మాంసం అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుసుకోవడం జరిగింది..?అసలు దీని వెనక ఎవరు ఉన్నారు, ఏంటి కథ అనే విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసినప్పుడు విశాఖ తో లింక్ ఉన్నట్లు తెలుసుకున్నారు.దీంతో విశాఖపట్నం పై దృష్టి సారించారు. ఇదిలా ఉండగా విశాఖపట్నం పోర్టు నుంచి కూడా గత ఆరు నెలలుగా విదేశాలకు గోమాంసం రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది.డిఆర్ఐ అధికారులు ఇక్కడ నేవి కస్టమ్స్ ఇంటెలీజన్సీ అధికారులు..విజిలెన్స్ శాఖకు ఉప్పందించడంతో వాళు కూడా రంగంలోకి దిగారు.తర్వాత అనంతపురం కోల్డేజ్ స్టోర్ లో తనిఖీలు అనంతరం ఇక్కడ గోమాంసం భారీ ఎత్తున నిల్వ ఉన్నట్లు గుర్తించారు.డాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారు.ఇతర రాష్ట్రాల నుంచి కోల్డ్ స్టోరేజ్ కు అలాగే కోల్డ్ స్టోరేజ్ నుంచి పోర్టుల వైపు కంటైనర్లు వెళ్తున్నట్లు గమనించారు. నెల రోజుల వ్యవధిలో 13 కంటైనర్లు కోల్డ్ స్టోరేజ్ కు వచ్చినట్లు తెలుస్తుంది.అలాగే ఐదు కంటైనర్లు ఇక్కడ నుంచి వేరువేరు ప్రాంతాలకు వెళ్లినట్లు సమాచారం.మొదట గాజువాక లో ఉన్న కోల్డ్ స్టోరేజ్ లోకి ఈ అక్రమ గో మాంసం నిల్వలు ఉంచాల్సి ఉండేది.. కానీ అక్కడ సిబ్బంది కి అనుమానం రావడంతో వారు స్టాక్ తీసుకోలేదు..సీపీ దృష్టి సారించిన తర్వాత పూర్తిస్థాయి విచారణలో శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్ వెనక గుట్టు ఏంటి అనేది వెలుగులోకి వస్తుంది.అనందపురం పోలీసులు పూర్తిస్థాయిలో విచారణల అలసత్వం వహించడం పట్ల విమర్శలు వస్తున్నాయి.

### అనుభవం ఉన్న అధికారులతోనే విచారణ చేయించాలి ..

విశాఖలోని ఆనందపురం కోల్డ్ స్టోరేజ్ లో గోమాంసం నిల్వ కేసు విచారణ నత్త నడకన సాగుతుందని విమర్శలు వస్తున్నాయి. సి పి ,డి సి పి లు విచారణ అధికారులకు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చినప్పటికీ ఇన్వెస్టిగేషన్ చేస్తున్న అధికారులు దానిని సద్వినియోగం చేసుకోకుండా తాత్సారం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసు విషయంలో విచారణ కోసం ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే స్థానిక పోలీసులు కూడా దర్యాప్తు సాగిస్తున్నారు. సిట్ లో టాస్కోర్స్ నుంచి అలాగే స్పెషల్ బ్రాంచ్ నుంచి వివిధ విభాగాల నుంచి పనిచేసి మంచి గుర్తింపు ఉన్న సిబ్బంది ఉన్నారు. కానీ సిట్ ను లీడ్ చేసే అధికారి కి సరైన అనుభవం లేకపోవడంతో విచారణలో జాప్యం జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇటీవల ఎస్ఐ నుంచి కొత్తగా సీఐగా ప్రమోట్ ఈ ఏడాది లొనే ప్రొబిషన్ ర్ పూర్తి చేసుకున్న వ్యక్తికి ఈ బాధ్యతను అప్పగించడం పై హిందూ సంఘాల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల సీపీ శంఖబత్రబాగ్చి పెండింగ్ కేసులపై, అలాగే అత్యతమైన కీలక మర్డర్ కేసుల పురోగతి దొరక వదిలేసిన కేసుల్లో సీపీ స్పెషల్ టీం ఏర్పాటు చేశారు.ఆ టీం లో సీనియర్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నడిచేది. సీనియర్ అనుభవంతో 10 ఏళ్ల నుండి ఎటువంటి పురోగతి లేని కేసులను సైతం ఆయన ఛేదించడం జరిగింది. దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన కేసులో అలాంటి అనుభవం, ఇంటలెజెంట్ అధికారికి ఈ అక్రమ గో మాంసం కేసు విచారణకు ఇచ్చి ఉంటే పురోగతి వచ్చేది అని విశ్వ హిందూ పరిషత్ సంఘాలుఇతర సంఘాలు పేర్కొంటున్నాయి.

### విశాఖ పోర్టు నుండే అనేకసార్లు అక్రమ రవాణా..!!

ఈ కోల్డ్ స్టోరేజ్ కి ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా త్వరలో వచ్చిన గోమాంసాన్ని విశాఖపట్నం నుంచి ఇతర దేశాలకు రవాణా చేసినట్లు తెలుస్తుంది.ఈ ఆరు నెలల్లో లక్ష కేజీలకు పైగా సౌదీ అరేబియా వెళ్లినట్లు సమాచారం!!.విశాఖ పోర్టు నుండే అనేకసార్లు అక్రమ రవాణా జరిగిన స్థానిక పోలీసులు ఈ విషయంపై విచారణ జరపకుండా వదిలేయడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.గత ఆరు నెలల నుంచి ఆనందపురం కోల్డ్ స్టోరేజ్ ద్వారా విశాఖపట్నం పోర్ట్ నుంచి ఇతర దేశాలకు గో మాంసం రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని హిందూ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.ఈ గో మాంసం మాఫియా మొదటి గుట్టు రట్టు చేసింది మాత్రం డైరెక్ట్ ఆఫ్ ఇంటెలిజెన్స్.ఆ తర్వాత వెటర్నరీ డాక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించడం జరిగింది.ఈ వ్యవహారం వెలుగులో కి రాకపోతే అప్పటికే కోల్డ్ స్టోరేజ్ లో ఉన్న ఈ అక్రమ గో మాంసం కూడా పోర్టు నుండే ఇతర దేశాలకు వెళ్లేందుకు ముందస్తు స్కెచ్ చేసినట్లు తెలుస్తోంది. అనందపురం శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్. నుండే కొనసాగుతున్న అక్రమ గో మాంసం మాఫియాకు అడ్డు అదుపు లేకపోవడంతో తమకు గల రాజకీయ అండదండలతో ఈ మాఫియా రెచ్చిపోతుందని హిందూ సంఘాలు అర్పిస్తున్నాయి. అంతా ఉత్తరప్రదేశ్ నుండే మొదలు అయినట్లు చెబుతున్నాయి.

### స్పీడ్ తగ్గిన విచారణ !!..

ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గిందని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈకేసులో సీపీ, డీసీపీ మొదటి నుండి పురోగతి విషయంలో ఎక్కడ తగ్గడం లేదు.ఈ కేసులో ఎలాంటి ఆదేశాలు కావాలన్న వినియోగించుకోమని పదేపదే చెబుతున్నారు.అయినప్పటికీ విచారణలో స్పీడ్ లేదనే ఆరోపణలు ఉన్నాయి.ఈ సిట్ లో కొందరు కింద స్థాయి అధికారులకు అనేక కీలక కేసులు సాధించిన ఘనత ఉంది.కానీ రాజు సరైన వాడుకాకపోతే, సైన్యం చతికిలపడవలసిన పరిస్థితి వస్తుంది. సిట్ చేసే వ్యక్తి కి సరైన అనుభవం లేకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని పలువురు ఆరోపిస్తున్నారు.గో మాంసం పై విశాఖలో సిట్ తో పాటు లోకల్ పోలీసులతోను విచారణ సాగుతుంది.ఇప్పటికే ప్రధాన నిందితుడు సెంట్రల్ జైల్ లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.ప్రధాన నిందితుడు సెంట్రల్ జైలు నుండి అనందపురం పోలీసులు విచారణకు తీసుకొచ్చేందుకు న్యాయస్థానం లో పిటి వారెంట్ "ప్రిజనర్ ట్రాన్సిట్ పిటిషన్" వేశారు.కోర్టులో వేసిన పోలీసులు న్యాయస్థానం నుండి ఇంకా ఎటువంటి అనుమతి రాలేదు. దీన్ని పట్టుకొని పోలీసులు మిగిలిన విచారణను పక్కన పెట్టి, దీని కోసం ఉన్న సమయాన్ని కాలయాపన చేస్తున్నట్లు హిందూ సంఘాల ఆరోపిస్తున్నాయి.

# పారదర్శక భూ రీ-సర్వే

డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం విశాఖపట్టణం జిల్లాలో పర్యటించిన ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజులతో కలిసి సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణలో పెట్టి భూ రీ సర్వే అమలు చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రికార్డుల నిర్వహణ, సరిహద్దుల గుర్తింపు, అభ్యంతరాల స్వీకరణ, సమస్యల పరిష్కారంలో కలెక్టర్, జేసీ, ఆర్డీవో, తహశీల్దార్ ల పాత్ర, ప్రభుత్వ, ప్రయివేటు భూముల వర్గీకరణ, సర్వే ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. సర్వే, రెవెన్యూ చట్టాల్లో తీసుకురావాల్సిన సవరణలు, జీవోల గురించి చర్చించారు. పలు అంశాలపై సమీక్షించిన క్రమంలో ఫిర్యాదుల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపడుతున్న సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, లోపాలు తలెత్తకుండా, గందరగోళం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రీ సర్వే చేయనున్న గ్రామాల్లో ముందుగా దండోరా వేయించాలని, గ్రామసభలు విధిగా నిర్వహించి ప్రక్రియను సజావుగా చేపట్టాలని సూచించారు. రైతుల సమక్షంలోనే ప్రక్రియ మొత్తంగా సాగాలని, అభ్యంతరాల స్వీకరణకు వీలుగా మొబైల్ మెజిస్ట్రేట్ బృందాలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అశాంతికి, గందరగోళానికి తావులేకుండా సర్వే ప్రక్రియ కొనసాగాల్సి ఉందని పేర్కొన్నారు. ఎక్కడైనా వివాదాలు తలెత్తిన క్రమంలో ఇరువర్గాల సమక్షంలోనే పరిష్కార చర్యలు చేపట్టాలని, అనివార్య కారణాల వల్ల ఒకవర్గం రాకపోతే.. వారికి మరొక అవకాశం ఇవ్వాలని, అప్పటికీ రాకపోతే సుమోటాగా తీసుకొని నిబంధనలను అనుసరించి అధికారులు తుది నిర్ణయం తీసుకోవచ్చని చైర్మన్ స్పష్టం చేశారు. భూమి వ్యత్యాసాలకు సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. రీసర్వే అయిన భూములకు ఆటో మ్యుటేషన్ జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### అభ్యంతరాల పరిష్కారానికి రెండేళ్లు గడువు

రైతుల నుంచి ఇప్పటికే వచ్చిన పిర్యాదులు ,అభ్యంతరాల పరిష్కారానికి తహశీల్దార్ స్థాయిలో ఉన్న ఏడాది కాలం పరిమితిని, మరొక ఏడాది పాటు పెంచాలని , కొత్తగా వచ్చిన పిర్యాదులకు రెండు సంవత్సరాలకు పెంచాల్సి ఉందని ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ అభిప్రాయపడ్డారు. దీన్ని సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి ఆచరణలో పెట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కమిటీ ప్రతిపాదించిన అంశాల్లో దీన్ని ప్రధానంగా పేర్కొని ప్రభుత్వానికి నివేదించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రయివేటు భూముల వివాదాల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ను బాధ్యుడ్ని చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ రాలేదని అధికారులు ప్రస్తావించగా త్వరితగతిన ఆర్డర్ వచ్చేలా ఉన్నతాధికారులతో చర్చిస్తానని ఛైర్మన్ పేర్కొన్నారు. అనంతరం పలువురు ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించారు. రీసర్వేకు సంబంధించిన వివరాలను సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ కమిటీకి వివరించారు. ఇప్పటి వరకు 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, అక్కడ సుమారు 7 లక్షల వరకు అభ్యంతరాలు వచ్చాయని, అందులో మూడు లక్షల వరకు సంక్లిష్టమైనవని, నాలుగు లక్షల వరకు పరిష్కరించడానికి వీలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రెండు లక్ష్యల అభ్యంతరాలను పరిష్కరించామని, మిగిలిన రెండు లక్షల అభ్యంతరాలకు 2025 డిసెంబర్ 31లోగా పరిష్కారం చూపుతామని చెప్పారు. 4,400 ఫిర్యాదులు కోర్టుల పరిధిలో ఉన్నాయన్నారు. మూడో విడతలో భాగంగా 2,093 గ్రామాల్లో రీసర్వే 2025, జనవరి నుంచి మొదలు పెట్టామని చెప్పారు. మిగిలిన మరొక 2,790 గ్రామాల్లో కూడా రీసర్వేను పూర్తి చేస్తామని వివరించారు.

### జామాబందీ పునః ప్రవేశ పెట్టాలి: ఎమ్మెల్యే కొణతాల

రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండేలా, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికారులంతా సంవత్సరంలో ఒకసారి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేలా జమాబందీ విధానాన్ని పునః ప్రవేశ పెట్టాలని కమిటీ సభ్యుడు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచించారు. భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకొనే విధంగా చట్టంలో సవరణ తీసుకురావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

### ఆర్.కార్డు లబ్ధిదారుల సమస్యకు పరిష్కారం చూపాలి : ఎమ్మెల్యే పల్లా

స్టీల్ ప్లాంట్ పరిధిలో ఆర్.కార్డు కలిగి ఎలాంటి ప్రయోజనాలు పొందలేకపోతున్నవారి సమస్యకు పరిష్కారం చూపాలని కమిటీ సభ్యుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. ఇప్పటికే మంజూరు చేసిన 472 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి గానీ, కంపెనీ నుంచి ఎలాంటి ప్రయోజనం అందలేదని ప్రస్తావించారు. అలాగే స్థానికంగా ఉన్న విమలా పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు, నిర్వహణ గురించి కూడా ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కమిటీ ఛైర్మన్ పరిష్కారం కోసం కేంద్రమంత్రితో చర్చిద్దామని, తనతో పాటు డిసెంబర్ రెండో తేదీన ఢిల్లీ రావాలని గాజువాక ఎమ్మెల్యేను కోరారు. ఈ క్రమంలో పల్లా శ్రీనివాసరావు తన నియోజకవర్గం పరిధిలో ఉన్న పలు సమస్యలను కమిటీకి నివేదించారు. జెట్టీ నిర్మాణం సందిగ్ధంలో ఉండటం వల్ల స్థానిక మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారని, వారికి నగదు బదిలీ పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని విన్నవించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ స్థానిక డిప్యూటీ కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏపీఐఐసీ పరిధిలో వేసిన లేఅవుట్, కూర్మన్నపాలెం బస్టాండ్ స్థలం గురించి, అపెరెల్ పార్క్ , ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, వీఎంఆర్డీఏ పరిధిలోని పంచవటి స్థలాలు ,టీడీఆర్ బాండ్ల పరిశీలన వంటి సమస్యలపై ప్రత్యేక కమిటీ వేయాల్సి ఉందని ఎమ్మెల్యే సూచించారు.

### జిరాయితీ భూములను 22-ఏ నుండి తొలగించాలి : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

రీ-సర్వే చేసిన సమయంలో కొన్నిచోట్ల జిరాయితీ భూములను 22-ఏ జాబితాలో చేర్చారని, వాటిని పునఃపరిశీలించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యుడు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సూచించారు. గంభీరంలోని సర్వే నెం.228-4లో మధుసూధన్ రాజు అనే వ్యక్తి కొనుగోలు చేసిన భూమిని తాజాగా ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారని సోదాహరణంగా వివరించారు. పూర్వాపరాలను అధికారులకు తెలిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో శాసన సభ డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గీతం దంతకళాశాల "వైట్‌కోట్" కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** దంత వైద్యంలో నూతన ప్రమాణాలు నెలకొల్పాలి గీతం దంతకళాశాల "వైట్‌కోట్" కార్యక్రమం నిర్వహించారు. డా.గీతాంజలి నోటి ఆరోగ్యం (ఓరల్ హెల్త్) ప్రాధాన్యతపై ప్రజలలో అవగాహన పెరుగుతోందని, అలాగే మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లు దంత సంరక్షణకు ప్రాధాన్యతను పెంచుతున్నాయని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రో%-%వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి పేర్కొన్నారు. గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రిలో దంత వైద్య విద్యను అభ్యసించడానికి 2025-26 విద్యాసంవత్సరానికి ప్రవేశం పొందిన నూతన విద్యార్థుల "వైట్‌కోట్ ధారణ" కార్యక్రమంలో శుక్రవారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నోటి ఆరోగ్యానికి గుండె జబ్బులు, మానసిక వత్తిడులకు, మధుమేహం, జీర్ణవ్యవస్థ సమస్యలకు సంబంధం ఉంటుందని వివిధ పరిశోధనలలో వెల్లడి అయిందని ఈ కారణంగా దంత వైద్యులుగా ఎదగాలనుకునే యువత సంబంధిత పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. భిన్నంగా ఆలోచించే కొత్తతరం దంతవైద్యుల ద్వారా దంతవైద్యానికి ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. వత్తిడికి లోనవకుండా వైద్య విద్యార్థులు వృత్తిలోని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహారావు మాట్లాడుతూ వైద్య వృత్తిలోకి ప్రవేశించే వారు నిరంతర విద్యార్థిగా ఉండాలని, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. వైద్య విద్యార్థులు చక్కటి భావ ప్రకటన సామర్థ్యంతోపాటు మంచి శ్రోతగా రోగుల బాధను ఓపికిగా విని ధైర్యం చెప్పాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజామూర్తి మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తెల్లకోటు ప్రాధాన్యతను అర్థం చేసుకొని విలువలతో వృత్తిలో ఎదగాలన్నారు. వైట్‌కోట్ ధారణలో భాగంగా నూతనంగా ప్రవేశం పొందిన దంత వైద్య విద్యార్థులకు విభాగాధిపతుల చేతుల మీదుగా తెల్లకోటును అందజేశారు. కార్యక్రమంలో గీతం దంత కళాశాల అనాటమి విభాగాధిపతి డాక్టర్ పద్మిని, ఫిజియాలజి విభాగం అధిపతి డాక్టర్ స్వరూప్ చాంద్, బయోకెమిస్ట్రి విభాగం అధిపతి డాక్టర్ కల్యాణ్, సీనియర్ వైద్యులు డాక్టర్ మనీష్‌కుమార్, డాక్టర్ సాహితి, డాక్టర్ సృతి, డాక్టర్ రవితేజ పాల్గొని దంత వైద్య విద్యలో బోధన అంశాలను వివరించారు. కార్యక్రమంలోవివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులుతో పాటు పెద్దఎత్తన తల్లితండ్రులు పాల్గొన్నారు.

# జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో అవినీతి తిమింగలం..!!

- **ఏళ్లు గడుస్తున్న ఒకే నగరంలోనే తిష్ట**
- **జోనల్ కార్యాలయం ఎదురుగా భారీగా అక్రమ నిర్మాణం**

**(మధురవాడ : మేజర్ న్యూస్)**



మధురవాడ జివిఎంసి టౌన్ ప్లానింగ్ లో ప్రధాని అధికారే అవినీతి రింగ్ మాస్టర్ గా మారిపోయారు. పైసాలు ఇస్తే చాలు కళ్ళ ముందు కట్టిన రెడ్1కార్పెట్ వేసి మరి అనధికార అనుమతులు ఇచ్చేస్తున్నారు. అడ్డుగోలుగా భారీ దోపిడీకి తెగబడుతూ రెండు జేబులు నింపుకుంటున్నా అధికారులు కోకోల్లలు. ముఖ్యంగా జీవీఎంసీలో వీరి పట్టు చాలా ఎక్కువగా ఉంది. ఇందులో టౌన్ ప్లానింగ్ అధికారుల సంగతి అయితే ఇక సరేసరి. జీవీఎంసీలు అత్యధికంగా అడ్డదారిలో సంపాదించేది ఎవరైనా ఉన్నారంటే అది టౌన్ ప్లానింగ్ అధికారులే అని చెప్పవచ్చు. అడ్డదారిలో అనుమతులు మంజూరు చేస్తూ లక్షల రూపాయలను సులువుగా సంపాదించడం వీరికి తెలుసు. ఇలాగే జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారి పనితనాన్ని ఉపయోగించి లెక్కకు రాబడి గడిస్తున్నాడు. ఏమంటే తాను గత ప్రభుత్వం వైఎస్సార్ సీపీ మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బంధువు అంటూ నేడు స్థానిక ఎమ్మెల్యే నేను ఎంత చెబితే అంటే అంటూ అందరినీ బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి! రాష్ట్రంలోనే భూస్కాములకు అడ్డాగా మారిన విశాఖలోని మధురవాడ ప్రాంతంలో ఈ వ్యవహారంలో సదరు అధికారి కీలక భూమిక పోషించాడు. జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా అక్రమ నిర్మాణం లక్షల్లో లంచాలు మింగేసి అక్రమ అనుమతులు ఇచ్చేశారూ. గతంలో సదరు టౌన్ ప్లానింగ్ అధికారి గుంటూరు మున్సిపాలిటీ లో రెడ్ హ్యాండెడ్ గా అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడి విధుల నుంచి బహిష్కరించబడినట్టుగా తెలుస్తుంది. గత మంత్రి ఆదిమూలపు సురేష్ మూలంగా ఏడేళ్ల గా నగరంలో తిష్ట వేసి కీలక జోన్లు 2,8 ఎంచుకొని భారీగా ముడుపులు కూడబెట్టారనే ఆరోపణలు వచ్చిపడుతున్నాయి. నేడు స్థానిక ఎమ్మెల్యేల సహకారం తో మళ్ళీ గత ఏడాది నుండి జోన్ 2 కి వచ్చినట్లు సమాచారం. గత వైసిపి ప్రభుత్వం నుంచి నేటి వరకు కూడా టౌన్ ప్లానింగ్ అధికారి చేయని అవినీతి పని లేదంటూ పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. స్వయంగా సిబ్బందే అతని పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. డబ్బు కోసం ఎంతకైనా తెగించే వ్యక్తని అతని వెనకాల రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతో అతనిని ఏమీ చేయలేని పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు.

**కళ్ళు మూసుకున్న ఏసీబీ..!!**

విశాఖ నగరంలో ఇంత దారుణం జరుగుతున్న ఏసీబీ అధికారులు కళ్ళు మూసుకోవడం పట్ల పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏసీబీ కళ్ళుమూసుకుని కూర్చోవడం తో ఈ అధికారి లక్షల్లో దోపిడీకి పాల్పడుతున్నాడు. ఇంత భారీ అవినీతి నిర్మాణం పై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడు. మాజీ మంత్రి అదిమలుపు సురేష్"ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే ఉన్నారు అంటూ బెదిరిస్తూ లంచాలు మింగేస్తూన్న టౌన్ ప్లానింగ్ ఏసీపీ పై చర్యలు తీసుకోవాలని పలువురు జీవీఎంసీ కమిషనర్ను కోరుతున్నారు.

# దారపాలెం ప్రభుత్వ భూముల కబ్జాలపై ప్రజలు ఆగ్రహం

**- ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై ల్యాండ్ గ్రాఫిక్ కేసులు పెట్టాలి**

**- భయభ్రాంతులకు గురవుతున్న స్థానిక ప్రజలు**

**- వీఆర్వో పనితీరుపై స్థానికులు మండి పాటు**

**ఆరిలోవ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమం ఫలాలు అందిస్తూ అభివృద్ధి ద్వేయంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో కబ్జాదారులు ప్రభుత్వ భూములు పై కన్నేసి కాజయ్యడానికి అన్ని విధాలుగా అక్రమ మార్గంలో రెవిన్యూ అధికారుల కు భారీ మొత్తంలో ముడుపులు అందజేసి ప్రభుత్వ భూములను కాజేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలోగల దారపాలెం 22 ఎ 15/12 కొండ పోరంబోకు స్థలాలను వీఆర్వో సాయంతో కబ్జాలకు పాల్పడుతున్నట్లు స్థానికుల సమాచారం. ముఖ్యంగా దారపాలెం ప్రాంతంలో వీఆర్వో ఎటువంటి ప్రభుత్వ భూములు నైనా చాకచక్యంతో కబ్జాదారులకు సలహాలిస్తూ ఆయనే అంతా చూసుకుంటూ.... అతనికి ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు.



గత ప్రభుత్వంలో వీఆర్వోను వేరేచోటకు మార్చక ప్రజాప్రతినిధులు సహకారంతో కబ్జాదారుల కు సహాయ పడేందుకు మార్చుకున్నట్లు సమాచారం. చిన గదిలి మండలం వీఆర్వో కు పైనాపిల్ కాలనీ, కామాక్షి నగర్ లో బినామీ పేర్లతో ఇల్లు ఉన్నట్లు స్థానిక లు చెబుతున్నారు. ఐదు సంవత్సరాలు పైగా ఒకే చోట పని చేస్తున్న వ్యక్తిని వేరే మండలాలకు మార్చు కుండా ఎందుకు ఉంచారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటిపై చినగదిలి ఎమ్మార్వో, విశాఖ కలెక్టర్, విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేసి చట్టరీత్యా చర్యలు చేపట్టి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని పలువురు కోరారు.

## జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో

# కార్పొరేటర్ మొల్లి హేమలత గళం

## మాస్టర్‌ప్లాన్ రహదారులు, కొండప్రాంతాలకు నీటి సరఫరాపై వినతి



**మధురవాడ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో 5వ వార్డ్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ తన గళాన్ని వినిపించారు. ముఖ్యంగా మధురవాడ ప్రాంతంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణం,కొండవాలు ప్రాంతాలకు నీటి సరఫరా కొరకు ప్రస్తావించారు.నేడు జరుగుతున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో మొల్లి హేమలత మాట్లాడుతూ మాస్టర్‌ప్లాన్ రోడ్ల విషయంలో ప్రజల సహనం నశించిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. శివశక్తినగర్, నగరంపాలెం,రేవల్లపాలెం వంటి కీలక ప్రాంతాలలో మాస్టర్‌ప్లాన్ రోడ్ల పనులు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాకపోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈరోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను,మేయర్ ను కోరారు. 5వ వార్డు పరిధిలోని కొండవాలు ప్రాంతాలకు మెరుగైన తాగునీటి సరఫరా లేకపోవడాన్ని ఆమె కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి తక్షణమే వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు.అనంతరం కమిషనర్ కేతన గార్గ్ కు వార్డు లో గల ప్రధాన సమస్యలు అయిన ఎన్టీఆర్ హుదూద్ కాలనీలకు జీవీఎంసీ త్రాగునీరు కోసం వెంటనే పైప్ లైన్లు వేయాలని,జాతీయ రహదారి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రధాన రహదారులకు విస్తరించి పునర్నించాలని, కొండవాలు ప్రాంతాలలో రోడ్లు కాలువలు మెట్ల మార్గాలు నిర్మించాలని తదితర అంశాలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

**- హాజరైన ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు ఆరిలోవ, సెక్టర్ - 5 లో కార్తీక మాస పోలి పాడ్యమి పర్వదిన సందర్భంగా శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం టిడిపి వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు తో కలసి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు పాత్రకండ దర్మారావు , వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, మహిళా ప్రధాన కార్యదర్శి కర్రి మణి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, వార్డు కమిటీ ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాసరావు,బిసి సెల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రుత్తల వెంకట్రావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ బాషా, టీడీపి నాయకులు యల్లమిల్లి సురేష్, సోనాపురం సుధాకర్, స్థానిక సంఘ నాయకులు , టీడీపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## గూడ్స్ రైలు డీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి



**లక్కవరపుకోట, నవంబర్21 (మేజర్ న్యూస్) :** మండలంలో రంగరాయపురం ఊరుని ఆనుకొని ఉన్న అగ్రహారం బందవద్ద గూడ్స్ రైలు డీకొట్టిన ప్రమాదంలో బత్తిన అప్పారావు (55) మృతి చెందినట్లు జిఆర్పీ ఎస్ఐ వి.బాలాజీరావు తెలిపారు. మార్లాపల్లి గ్రామానికి చెందిన అప్పారావుపిల్ల అగ్రహారంలోని తన కుమార్తె ఇంటికి వచ్చాడని తిరిగి తన స్వగ్రామం మార్లాపల్లి వెల్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కిరండోల్ నుండి విశాఖ వస్తున్న గూడ్స్ డీకొట్టినట్లు చెప్పారు.కేసు నమోదుచేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

### నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్‌గా

## జనార్ధన రావు బాధ్యతల స్వీకరణ



**నెల్లిమర్ల, నవంబరు 21, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్ గా ఎస్ జనార్ధన రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ టి.జయరాం, సిబ్బంది కొత్త కమిషనర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. జనార్ధన రావు విశాఖపట్నం నగరపాలక సంస్థలో శానిటరీ సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై నగరపంచాయతీ కమిషనర్‌గా వచ్చారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన జయరాం యథావిధిగా మేనేజర్ బాధ్యతలు చేపట్టారు. జనార్ధన రావు మాట్లాడుతూ నగరపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణపై దృష్టిసారిస్తానని చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### – కార్యదర్శులకు కమిషనర్ నల్లనయ్య ఆదేశం



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 21: మేజర్ న్యూస్ :** వార్డు సచివాలయాల పరిధిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. నగరంలోని 44, 45 వ నెంబరు సచివాలయాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలించిన ఆయన సకాలంలో కార్యదర్శులు విధులకు హాజరవుతున్నారా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న కార్యదర్శులను మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ ప్రతిరోజు సచివాలయాల పరిధిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు తక్షణమే పరిష్కారమయ్యే దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలు శతశాతం అమలయ్యే విధంగా చూడాలన్నారు.

## ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలి

### – రామ్ మల్లిక నాయుడు



**గుర్ల,నవంబర్ 21 మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మాలిక్ నాయుడు అన్నారు.గూడెం,కెల్ల పిఎ సిఎస్‌ల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ నాటి పాలకులు ధాన్యం కొనుగోలులో రైతులపై చూపిన వివక్షకు భిన్నంగా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ధాన్యం కొనుగులుచేసి 48 గంటల్లోనే రైతుల ఖాతాకు డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. గూడెం సొసైటీ అధ్యక్షులు పిల్ల అపలనాయుడు మాట్లడుతూ దళారి దారులనీ నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లోనే ధాన్యం అమ్మాలని సూచించారు.కెల్ల సొసైటీ చైర్మన్ విమలారని మాట్లాడుతూ సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు చనమల మహేశ్,జిల్లా టిఎన్ టీయుసి ఉపాధ్యక్షులు గొర్లి రామనాయుడు,ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర రమణమూర్తి ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి శివ ప్రసాద్, తహసీల్దార్ ఆదిలక్ష్మీ, వ్యవసాయ అధికారి తిరుపతి రావు, సొసైటీ డైరెక్టర్ కనిమెరక కృష్ణ,ఆయా సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 25న రెడ్ క్రాస్ శాశ్వత సభ్యుల సమావేశం



**చీపురుపల్లి నవంబర్ 21 మేజర్ న్యూస్ :** స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకు సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఏర్పాటు చేయడానికి ఈనెల 25న రెడ్ క్రాస్ శాశ్వత సభ్యుల సమావేశం నిర్వహించనున్నట్టు చీపురుపల్లి మండల తహసిల్దార్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు డి ధర్మరాజు, రెవెన్యూ డివిజన్ కోఆర్డినేటర్ బివి గోవిందరాజులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25 మంగళవారం చీపురుపల్లి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన ఉన్న రెడ్ క్రాస్ బిల్డింగ్ లో మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సదురు సమావేశమునకు చీపురుపల్లి రెవెన్యూ డివిజన్లో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ పేట్రన్స్, వైస్ పేట్రన్స్, శాశ్వత సభ్యులు హాజరుకావాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ : జాయింట్ కలెక్టర్ ఎస్. సేతుమాధవన్



**రామభద్రపురం, నవంబరు 21 (మేజర్ న్యూస్) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. సేతుమాధవన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని రొంపల్లి గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోళ్లు నిబంధనల ప్రకారం పూర్తిచేయాలని సూచించారు. యాప్లపై సరిగ్గా అధికారులు ఆపరేట్ చేయాలని సూచించారు. తేమశాతం 17 శాతం ఉండేటట్లు చూడాలన్నారు. అలాగే గోనె సంచులపై ఆరా తీశారు. 2025-26 సంవత్సరంలో ఖరీఫ్ సీజన్లో రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు ఉండదరాదని, దీనిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు శనివారం సాయంత్రంలోగా తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం విక్రయించిన 24 నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. అలాగే రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా జిల్లా కంట్రోల్ రూం నెంబరు 8978975284ను సంప్రదించాలని తెలిపారు. ఈ పర్యటనలో అజు రఫీ జాన్, సివిల్ సప్లై డీటీ ఆర్.సాయికృష్ణ, మండల వ్యవసాయాధికారి అమరాశివ, అధికారులు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్-హాకీ పోటీలకు ఐరిస్ పాఠశాల విద్యార్థి ఎంపిక



**బొబ్బిలి, నవంబర్ 21: మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో బొబ్బిలి ఐరిస్ స్కూల్ విద్యార్థి సత్తా చాటారు. రామభద్రపురం మండలం శ్రీరామనగర్ కాలనీకి చెందిన సవరాల కౌశిక్ అండర్-19లో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ -హాకీ పోటీలకు ఐరిస్ స్కూల్ విద్యార్థి ఎంపికయ్యారని ఐరిస్ స్కూల్ డైరెక్టర్ విజయ్ కుమార్ శర్మ మరియు ప్రిన్సిపాల్ వెంగళ శంకర్రావు శుక్రవారం తెలిపారు. విద్యార్థి శంకర్రావును పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : కిమిడి కళా వెంకటరావు



**చీపురుపల్లి నవంబర్ 21 మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు అధికారులకు సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఆయన హాజరై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటినిత్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా స్థానిక పార్టీ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై ప్రజలు ఎమ్మెల్యే కు వినతులు సమర్పించారు.

ప్రధానంగా వీధి దీపాలు వెలగకపోవడం, పారిశుధ్య లోపం, తాగునీటి ఇబ్బందులు, సిసి రోడ్ల నిర్మాణం వంటి అంశాల పైన వస్తున్న ఫిర్యాదులపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. రెవెన్యూ సమస్యలు, భూ ఆక్రమణలు, ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ల మంజూరు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ పలువురు అర్జీలు ద్వారా ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో సమస్యల పరిష్కారం కోసం వస్తారని వారి అర్జీల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించగలిగే ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లికి నాయుడు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, రామచంద్రుడు, వి శ్రీనివాసరావు, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వంద రోజుల హామీ ఏమైంది

- రాళ్లు తేలిన సిర్నువాడ కుంటిభద్ర రింగు రోడ్డు
- మెటల్ వేసి కన్పించని కాంట్రాక్టర్
- పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు ప్రజలు కష్టాలు పట్టావా
- ఎమ్మెల్యే హామీలు గాలికి



**కొత్తూరు, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** సిర్నువాడ -కుంటిభద్ర పంచాయితీ రాజ్ (రింగ్ రోడ్డు )సిర్నువాడ కుంటిభద్ర పీ ఆర్ బిటి రోడ్డు వంద రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని అట్ట హాసంగా ఏర్పాటు చేసిన శంఖుస్థాపన కార్యక్రమం వేదిక పై ప్రకటించారు.ఈ మాటలు అన్నది ఎవరో కాదు. పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. గత దశాబ్దం నుండి ఈ రోడ్డుకు మోక్షం కలుగ లేదు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఈ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం లో మాట్లాడుతూ వంద రోజులలో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్న సిర్నువాడ కుంటిభద్ర గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాట ఎమ్మెల్యే మరచి పోయారు. ఆయన ఇచ్చిన మాట ఎమ్మెల్యే గోవిందరావు మరచిపోవడం వలన రెండు గ్రామాల ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు. పాలకొండ హద్దు బంగి రహదారి నుండి జేసిబి రోడ్డు త్రవ్వేసి మెటల్ వేశారు. ఆ తర్వాత కాంట్రాక్టర్ పట్టించుకొనే దాఖలాలు లేవు. రాళ్లు తేలిపోయాయి. నిత్యం పాఠాశాల లకు వెళ్లే పిల్లలు, నరకం అనుభవిస్తున్నారు. ద్విచక్ర వాహన దారులు గగ్గోలు పెడుతున్నారు. తరచూ మారామత్తులకు గురౌతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రోడ్డు పనులకు నిధులు కొరతా, లేదా కాంట్రాక్టర్ బాధ్యతా రాహిత్యమా, పీ ఆర్ ఇంజనీరింగ్ అధికార్లు నిర్లక్ష్యమా అన్న విషయం తెలియక పోవడం వల్ల రెండు గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. పలు సార్లు రెండు గ్రామాల నేతలు రోడ్డు దుస్థితి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లినా పట్టించు కోవడం లేదన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా మండల దేశం పార్టీ నాయకులు కూడా రోడ్డు విషయం పట్టించు కోవడం లేదని, పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన నేతలు ఈ రోడ్డు విషయం లో కనీసం మాట్లాడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే పట్టించు కోలేదన్న విషయం పై గ్రామంలోనికి రాకుండా అడ్డుకొన్న సంఘటన విదితమే.కొత్తూరు మండల దేశం నేతలు వర్గ పోరాటలకు ఇచ్చిన ప్రాధాన్యత సమస్యలు పరిష్కారానికి ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి సిర్నువాడ కుంటి భద్ర రోడ్డు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే, మరియు సంభంధిత అధికారుల పై ఒత్తిడి తీసుకొని వచ్చి పనులు పూర్తి చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కోటి సంతకాల సేకరణ వేగవంతం



**శ్రీకాకుళం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కుంభ రవిబాబు ముఖ్య అతిధి గా జిల్లా వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు తో శ్రీకాకుళం జిల్లా వైసీపీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి యువనాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు హాజరైనారు. ఈ సమావేశం లో మాట్లాడుతూ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆయా కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి కోటి సంతకాలు సేకరణ వివరాలు పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం పంపించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు జిల్లా వైసీపీ నాయకులు వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ లు జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు, వైసీపీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలను పాటించాలి

- పలాస మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు



**పలాస, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఈ శ్రీనివాసరావు కోరారు.పలాస లేబర్ కాలనీ నుండి స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాల మీదుగా 23 లక్షల రూపాయలు అంచనా విలువతో 15 వ ఆర్ధిక సంఘ నిధులతో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను శుక్రవారం కమిషనర్ ఈ శ్రీనివాసులు తమ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించవలసిందిగా సూచించారు.ఈ కార్యాలయంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీకర్ కిరణ్ కుమార్ మరియు సచివాలయ ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిస్కారమే నా ద్యేయం

: ఎమ్యెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్యెల్యే గొండు.శంకర్, ప్రజల కష్టాలు తీర్చటానికి, అందరికోసం .. అందరివాడై, ప్రజాసమస్యలను భుజానవేసుకొని, సత్వర పరిస్కారమందిస్తున్నారని, ప్రజాదర్బార్ లో వినతులు అందించటానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలు, స్థానికులు తెలిపారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు శుక్రవారం జనవాహినితో కిక్కిరసిపోయింది. ప్రతీ సమస్యకు గొండు.శంకర్ తనదైన శైలిలో పరిస్కారమార్గం చూపిస్తుండటంతో, శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార మండల ప్రజలు, ప్రజాదర్బార్ కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యల పరిస్కారానికే పెద్దపీట వేస్తుందని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ



తిరుగులేని సుపరిపాలన అందిస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గడిచిన కాలంలో కూటమి అమలుపరిచిన పథకాలే ఇందుకు నిదర్శనమని, రానున్న కాలంలో రాష్ట్రభివృద్ధిని చూస్తారన్నారని, ప్రజాసమస్యల పరిస్కారమే నా ద్యేయమని, అందరికీ అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగర, మండల నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, క్లస్టర్ ఇన్ఛార్జ్, తదితరులు పాల్గొన్నారు.




## 11 అర్జీలు స్వీకరించారు

- పెన్షన్లు, ఉద్యోగం, సదరం, హౌసింగ్, అర్జీలు
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పెన్షన్లు కోసం అర్జీలు పెట్టుకున్న అర్జీదారులకు అర్హతలు ఉన్న వారికి సత్వరమే పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైని కలెక్టర్ పృథ్వి రాజ్, వికలాంగుల శాఖ ఇన్చార్జి ఎ.డి. బి.షైలజ, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రతీ మూడవ శుక్రవారం స్వాభిమాన్ దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నిర్వహించే 12వ శుక్రవారం గ్రీవెన్స్ కు 11 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. ఇందులో హౌసింగ్ కు సంబంధించినవి 3 అర్జీలు, పెన్షన్ మంజూరు కోరుతూ 2, ఉద్యోగం అవకాశం కల్పించవలసినదిగా కోరుతూ 2, సదరన్ సర్టిఫికెట్ కోసం 2, విద్యాశాఖకు సంబంధించి 1 అర్జీ వచ్చిందని, వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించి . తదుపరి పరిష్కారం కొరకు సంబంధించిన శాఖ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు. పెన్షన్లు, ఉద్యోగం,సదరం సర్టిఫికెట్, ఇల్లు మంజూరు కోరుతూ వచ్చే అర్జీలలో పూర్తిగా అర్హతలు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న స్వాభిమాన్ రోజునే ఉద్యోగుల గ్రీవెన్స్ ఉంటుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. అర్జీలు స్వీకరణలో జిల్లా పరిషత్ సిఈఓ సత్య నారాయణ పాల్గొన్నారు. స్వాభిమాన్ లో వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెంకట్రావు సేవలు ఎనలేనివి..

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం టిడిపి నాయకుడు త్రిపురాన వెంకట్రావు మృతి చెందారు. ఆయన మృతికి నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే రమణమూర్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీకి ఎనలేని సేవలు అందించిన వెంకట్రావు మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. వెంకట్రావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్టీ తరఫున వ్యక్తిగతంగా అన్ని





విధాలుగా తోడుగా ఉంటామని అన్నారు. త్రిపురాన వెంకట్రావు మిత్ర బృంద సభ్యులు, మాజీ నరసన్నపేట సర్పంచ్ పుచ్చల విశ్వేశ్వరరావు వెంకట్రావు అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు. స్నేహశీలి, మృదుస్వభావి మంచి వ్యక్తిని నరసన్నపేట పట్టణం కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఆరిలోవ, నవంబర్ 21, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 12 వ వార్డు ఆరిలోవ, బీసీ కాలనీ కొండపై ఓ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదం కుటుంబాన్ని శుక్రవారం తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు స్థానిక నాయకులతో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఇంటిని పరిశీలించారు. ఈ ఇంటిలో నివాసముంటున్నకొండేటి ఈశ్వరరావు, లక్ష్మి కుటుంబాన్ని అగ్ని ప్రమాదం ఎలా జరిగింది అగ్ని ప్రమాదంలో ఎటువంటి వస్తువులు కాలి పోయాయి అని అడిగి తెలుసు కున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి నష్టపరిహారాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, 13 వ వార్డు ఏడువాక సన్యాసిరావు, టిడిపి సీనియర్ నాయకులు గాడి సత్యం, ఒమ్మి పోలరావు, పరదేశీ ఆనంద్, కొల్లి ఎర్రాజీ, గోలగాని రాంబాబు, రాపర్తి గణపతి, వీఆర్‌ఓ శాంతి, స్థానికులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 21, మేజర్‌న్యూస్: గొన్న కళాశాలలో జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తామని, విద్యార్థులకు వక్తృత్వ పోటీలు కళాశాలలో నిర్వహించామని, మంచి ప్రతిభ చూపించిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ గొన్న హేంచంద్ నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్. పి. ఎస్.ఎన్.మూర్తి, బహుమతులు ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ గ్రంథాలయాల ఉపయోగాల గురించి వివరించారు. లైబ్రేరియన్స్ శ్రీరామ్ మూర్తి, శ్యామలరావు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు



పద్మనాభం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: మండలంలోని మద్ది పంచాయతీ పరిధిలో శ్రీ ధర్మశాస్త్ర సేవ పీఠంలో అయ్యప్ప స్వామి భక్తులు మాలాధారణ వేసి అయ్యప్ప స్వామి ను పీఠం దగ్గర నుంచి మద్ది గ్రామంలోని సింహాచలం నుండి విజయనగరం కి వెళ్లే ప్రధాని రహదారి గుండా గ్రామంలోని ప్రధాన వీధి గుండా అయ్యప్ప స్వామిని అత్యంత సుందరంగా అలంకరించిన వాహనంపై స్వామి మాల ధరించిన భక్తులందరూ అత్యంత వైభవంగా ఊరేగింపు కార్యక్రమం చేశారు. భక్తిశ్రద్ధలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ ఊరేగింపు జరిపారు. అనంతరం గోస్తని నదిలో అయ్యప్ప స్వామి విగ్రహాన్ని జలాభిషేకం చేసి మరల స్వామి వారిని పీఠం వద్ద కు తీసుకొని వచ్చి అయ్యప్ప స్వామి భక్తులందరూ శరణు ఘోష చెబుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైసిపి మండల యువత అధ్యక్షులు బుగత సత్యనారాయణ ఆధ్వర్యంలో జరపగా మాలాధారణ ధరించిన స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కౌన్సిల్ రసాభాస

విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం రచ్చ రాజేసింది. సమావేశం ప్రారంభంలోనే వైసీపీ, వామపక్ష కార్పొరేటర్లు జీవో అవర్ కోసం పట్టుబట్టారు. అంబుజా సిమెంట్ ఏర్పాటుకు, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ముందు అజెండాలో అంశాలపై చర్చించాలని మేయర్ పీలా శ్రీనివాసరావు చెప్పినప్పటికీ.. సభ్యులు వెనక్కు తగ్గలేదు. మేయర్ పోడియం వద్దకు వెళ్లి జీవో అవర్ కోసం నినాదాలు చేశారు. అజెండాలో అంశాలపై చర్చించేందుకు సభ్యులు అంగీకరించకపోవడంతో మేయర్ కూడీ జీరో అవర్‌కు అనుమతిచ్చారు. దీంతో నగరంలో వార్డుల్లో ఉన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురావాలని మేయర్ సభ్యులకు సూచించారు. దీనిపై ప్రతిపక్షంతో పాటు అధికార పక్ష కార్పొరేటర్లు కూడా వార్డుల్లో నెలకొన్ని సమస్యలపై ఏకరువు పెట్టడం గమనార్హం. శుక్రవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీలో మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇందులో చర్చించి ఆమోదించేందుకు 90 అంశాలతో ప్రధాన అజెండా, 42 అంశాలతోజీవీఎంసీ కౌన్సిల్ సమావేశం రచ్చ రాజేసింది. సమావేశం ప్రారంభంలోనే వైసీపీ, వామపక్ష కార్పొరేటర్లు జీవో అవర్ కోసం పట్టుబట్టారు. అంబుజా సిమెంట్ ఏర్పాటుకు, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ముందు అజెండాలో అంశాలపై చర్చించాలని మేయర్ పీలా శ్రీనివాసరావు చెప్పినప్పటికీ.. సభ్యులు వెనక్కు తగ్గలేదు. మేయర్ పోడియం వద్దకు వెళ్లి జీవో అవర్ కోసం నినాదాలు చేశారు. అజెండాలో అంశాలపై చర్చించేందుకు సభ్యులు అంగీకరించకపోవడంతో మేయర్ కూడా జీరో అవర్‌కు అనుమతిచ్చారు. దీంతో నగరంలో వార్డుల్లో ఉన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురావాలని మేయర్ సభ్యులకు సూచించారు. దీనిపై ప్రతిపక్షంతో పాటు అధికార పక్ష కార్పొరేటర్లు కూడా వార్డుల్లో నెలకొన్ని సమస్యలపై ఏకరువు పెట్టడం గమనార్హం. శుక్రవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీలో మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇందులో చర్చించి ఆమోదించేందుకు 90 అంశాలతో ప్రధాన అజెండా, 42 అంశాలతో టేబుల్ అజెండాను రూపొందించారు. సభ ప్రారంభంలోనే వైసీపీ, వామపక్ష కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ప్రధానంగా పెదగంట్యాడలో అంబుజా సిమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు స్థానిక ప్రజల నుంచి వ్యతిరేకత ఉండడంతో దానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని పట్టుబట్టారు. అలాగే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు చేయకూడదని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వార్డుల్లో పారిశుధ్యం, విద్యుత్ లైట్లు, ఇతర సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అలాగే ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు కౌన్సిల్ తీర్మానం లేకుండా 40 శాతం విస్కో నుంచి నీటిని ఎలా అందిస్తున్నారని జీవీఎంసీ అధికారులను ప్రశ్నించారు. వీటన్నింటిపై చర్చించడానికి జీరోఅవర్ సమయం ఇవ్వాలని పట్టుబట్టారు. దీనికి మేయర్ కూడా లంచ్ వరకు సమయం కేటాయించారు.

### పారిశుధ్యంపై రగడ

నగరంలో పారిశ్యుధ్యంపై కౌన్సిల్ సమావేశంలో రగడ జరిగింది. అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ వార్డుల్లో పారిశ ధ్యం సరిగా లేదని చెప్పడం గమనార్హం. వార్డుల్లో అవసరమైన సంఖ్యలో పారిశుధ్య కార్మికులు లేరని చెప్పుకొచ్చారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలోను ఈ సమస్యను లేవనెత్తినప్పటికీ.. ఇప్పటికీ ఎటువంటి నిర్ణయం గానీ, చర్యలు గానీ తీసుకోవడం లేదని కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వార్డులకు అవసరమైన పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వర్షాలు, ఇతర సమయాల్లో వార్డుల్లో పరిస్థితులు అస్తవ్యస్తంగా తయారవుతున్నాయని మండిపడ్డారు.

### వీధి లైట్ల నిర్వహణపై ఆగ్రహం

నగరంలో వీధి లైట్ల పరిస్థితిపై అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు మరోసారి కౌన్సిల్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డుల్లో వీధి లైట్లు సగానికి పైగా పనిచేయడం లేదని, కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో వీధి లైట్ల సమస్యపై ప్రస్తావించినప్పటికీ.. పరిస్థితిలో మార్పు రావడం లేదని, ఈ విషయంపై అధికారులు సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు నగరంలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

### అసెంబ్లీయా.. కౌన్సిలా..?

నగరంలో కొన్ని వార్డుల్లో ఎమ్మెల్యేలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు లేకుండానే శంకుస్థాపనలు చేసేస్తున్నారని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేటర్ పీవీ సురేష్ మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు శిలాఫలకంపై మొదట మేయర్ పేరు రాయాల్సి ఉండగా.. ఆ స్థానంలో ఎమ్మెల్యే పేరు ఎందుకు రాస్తున్నారని ప్రశ్నించారు. ఇది మేయర్‌ను అవమానించడమే అని అన్నారు. అలాగే కార్పొరేటర్లు తమ వార్డుల్లో పనులకు అధికారులకు లేఖలు ఇస్తున్నారని, ఎమ్మెల్యేలు కూడా అదే పనులకు లేఖలు ఇస్తున్నప్పటికీ.. ఆ పనులు జరుగుతున్న సమయంలో ఆ క్రెడిట్‌ను ఎమ్మెల్యేలు తమ ఖాతాలో వేసుకుంటున్నారన్నారు. ఇది అసెంబ్లీయా లేదా కౌన్సిలా అని ప్రశ్నించారు. 20వ వార్డు కార్పొరేటర్ ఎన్.లక్ష్మి మాట్లాడుతూ స్టడీ టూర్‌కు వెళ్లిన సమయంలో తమ వార్డులో ఎమ్మెల్యే తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పనులకు శంకుస్థాపనలు చేసేశారని ఇది ఎంత వరకు సమంజసమన్నారు.

### చైన్‌మన్ల వ్యవస్థను రద్దు చేయాలి

వైసీపీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. చైన్‌మెన్ దురాఘతాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. గతంలో వైసీపీ మేయర్ ఉన్న సమయంలో ప్రస్తుత మేయర్‌గా ఉన్న పీలా శ్రీనివాసరావు కూడా చైన్‌మెన్‌పై ఆరోపణలు చేశారని, ఇపుడు ఆ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీరి కారణంగానే నగరంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. అలాగే మరో కార్పొరేటర్ చెన్నా జానకిరామ్.. మాట్లాడుతూ తమ వార్డులో కొన్ని ప్రాంతాల పేర్లు మార్పు చేయాలని, రెల్లి వీధి, ఇతర వీధులకు కొత్త పేర్లు పెట్టాలని కోరారు. టేబుల్ అజెండాను రూపొందించారు. సభ ప్రారంభంలోనే వైసీపీ, వామపక్ష కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ప్రధానంగా పెదగంట్యాడలో అంబుజా సిమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు స్థానిక ప్రజల నుంచి వ్యతిరేకత ఉండడంతో దానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని పట్టుబట్టారు. అలాగే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు చేయకూడదని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వార్డుల్లో పారిశుధ్యం, విద్యుత్ లైట్లు, ఇతర సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అలాగే ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు కౌన్సిల్ తీర్మానం లేకుండా 40 శాతం విస్కో నుంచి నీటిని ఎలా అందిస్తున్నారని జీవీఎంసీ అధికారులను ప్రశ్నించారు. వీటన్నింటిపై చర్చించడానికి జీరోఅవర్ సమయం ఇవ్వాలని పట్టుబట్టారు. దీనికి మేయర్ కూడా లంచ్ వరకు సమయం కేటాయించారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్లుపై కమిషనర్ దృష్టి





విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ రెండవ రోజు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగముగా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న 7 ప్రధాన బృహత్తర ప్రణాళిక రహదారులలో 3.83 కి మీ మేర నిర్మిస్తున్న 80 అడుగుల రహదారిని నేరెళ్ళవలస – తాళ్ళవలస , 1.67 కి మీ పొడవున చేపట్టిన శివశక్తి నగర్ – హరిత ప్రాజెక్ట్ రహదారిని అదేవిధముగా 6.32 కి. మీ పొడవు గల చిప్పాడ – పోలిపల్లి (దివిస్) 80 అడుగుల రహదారుల పనుల పురోగతిని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులు మరియు అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువు లోపల, నాణ్యతలో రాజీ పడకుండా పనులను ఎట్టిపరిస్థితుల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రహదారులన్నీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించే సమయానికి పూర్తిచేయాలన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారిణి శిల్పా, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదన రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.




# మరుగుదొడ్ల వినియోగంపై గ్రామీణ ప్రజలను చైతన్యపరచండి

**– అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం గోడ పత్రిక ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** గృహ మరియు సామూహిక మరుగుదొడ్ల వినియోగంపై గ్రామీణ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని గ్రామలలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 తేదీ వరకు నిర్వహించాలన్నారు. గ్రామాలలో మరమత్తులకు గురైన వ్యక్తిగత గృహ మరియు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల (సి ఎస్ సి ) ల మరుగుదొడ్లు గూర్తించి వాటిని సత్వరమే వాడుకలోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 19న అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం జరుపుకుంటారని కలెక్టర్ తెలిపారు.ఆవిష్కరణ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ కార్యనిర్వాహక ఇంజనీర్ జె అనిల్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సావిత్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో మునగపాక ముందంజ



**మునగపాక, నవంబరు 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైనమునగపాక బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమం మరియు గ్రామ కమిటీలు మునగపాక మండలంలో దిగ్విజయంగా పూర్తి అయినా సందర్భంగా 26 పంచాయితీల ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనమాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్, యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మ శ్రీ,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త,అరకు పార్లమెంట్ పరిశీలకులు,బొడ్డేడ ప్రసాద్ లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మన మండలంలో దిగ్విజయంగా పూర్తయిందని, ఇదే స్ఫూర్తితో రానున్న స్థానిక ఎన్నికల్లో పనిచేయాలని, కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందని, దీనిని ప్రజల్లోకి తీసుకువెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కల్పించే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు,జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, సర్పంచులు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బీసెట్టి గంగప్పలనాయుడు, సుందరపు తాతాజీ, కారుకొండ రాజు,దొడ్డి వరాహ, పథకం శెట్టి రామజోగి నాయుడు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు,బొడ్డేడ బుజ్జి, మల్ల కాశి సురేష్, కాంద్రేగుల కిరణ్, ఇళ్ల శిరీష నాగేశ్వరరావు,ఆడారి కాశి బాబు, కాంద్రేగుల జగన్, నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి కు గుండె ఆపరేషన్ చేయించి' ప్రాణం' పోసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం, చీడుగుమ్మల గ్రామానికి చెందిన షేక్ వహీదా బేగం (11) గుండె సమస్యతో బాధపడుతోంది. ఆమె గుండెలో రంధ్రం ఉండటం వలన ఆపరేషన్‌కు విశాఖపట్నం ఆస్పత్రిలో సుమారు 5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేదలైన ఆ కుటుంబానికి అంత స్తోమత లేకపోవడంతో, స్థానిక నాయకులు కామిరెడ్డి గోవిందు, షేక్ అజీన్ ద్వారా ఈ విషయం స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి దృష్టికి వెళ్ళింది. ఆమె వెంటనే ఈ విషయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు తెలియజేయడంతో వెంటనే ఆయన స్పందించారు. చిన్నారి వహీదాను తక్షణమే చికిత్స నిమిత్తం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు పంపించారు. అక్కడి డాక్టర్లతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా ఫోన్ లో మాట్లాడి, పాపకు ప్రత్యేక శ్రద్ధ (స్పెషల్ కేర్) తీసుకొని ఉచితంగా ఆపరేషన్ చేయించేలా చూశారు. ఆపరేషన్ విజయవంతం కావడంతో, తగిన మందులతో వహీదాను క్షేమంగా ఇంటికి పంపించారు. చిన్నారి ఆపరేషన్ విజయవంతమైన సందర్భంగా, శుక్రవారం కామిరెడ్డి గోవిందు ఇతర గ్రామ నాయకులతో కలిసి షేక్ వహీదాను, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కామిరెడ్డి గోవిందు మాట్లాడుతూ, గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తమ దృష్టికి విషయం వచ్చిన వెంటనే స్పందించి, ప్రత్యేక శ్రద్ధతో ఉచితంగా ఆపరేషన్ చేయించినందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “ఇంత పెద్ద సహాయం చేసి, మా బిడ్డకు ప్రాణం పోసి, క్షేమంగా ఇంటికి తీసుకువచ్చినందుకు స్పీకర్ కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిదండ్రులకు మిస్సింగ్ బాలుడు అప్పగింత

**– 48 గంటల్లోనే కేసును ఛేదించిన కశింకోట పోలీసులు**

**– ప్రశంసల వర్షం కురిపిస్తున్న ప్రజలు**




**అనకాపల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** తప్పిపోయిన బాలుడిని 48 గంటల్లో గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు శుక్రవారం అప్పగించడంతో కశింకోట పోలీసులపై ప్రజల ప్రశంసలు వర్షం కురుస్తుంది. మిస్సింగ్ అయిన బాలుడు యజల్ల నరేంద్ర (15 ), కశింకోటలోని డీపీఎన్ హైస్కూల్‌లో చదువుకుంటూ, బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం హాస్టల్ నుండి వాచ్‌మెన్‌కు సమాచారం ఇవ్వకుండా బయటికి వెళ్లడంతో, తిరిగి వచ్చినప్పుడు వాచ్‌మెన్ మందలిస్తూ “నీ తండ్రికి చెబుతా” అని చెప్పాడు. దీంతో భయపడిన బాలుడు తండ్రి తనను కొడతాడేమో అనుకుని హాస్టల్‌ను విడిచి బయటకు వెళ్లిపోయాడు. శోధన జరుగుతున్న నేపథ్యంలో భీమవరం ప్రాంతం నుండి ఒక వ్యక్తి “ఇలాంటి లక్షణాలు ఉన్న బాబును బస్ స్టాండ్‌లో చూశాను” అని సమాచారం ఇచ్చాడు. వెంటనే హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్, హెడ్ కానిస్టేబుల్ భీమవరానికి వెళ్లి, అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించి సమాచారాన్ని ధృవీకరించారు. కానీ ఆ బాలుడు నడుచుకుంటూ నీలకంఠపురం గ్రామానికి వెళ్లి అక్కడే ఉండిపోయాడు. పోలీసులు కేసు పై నిరంతరం శ్రమిస్తూ సామాజిక మాధ్యమాలు, ప్రెస్ నోట్లు ద్వారా బాలుడి వివరాలను ప్రజలకు చేరవేశారు. ఆ ప్రెస్ నోట్ చూసిన నీలకంఠపురం గ్రామస్థులు బాలుడిని గుర్తించి కశింకోట ఇన్‌స్పెక్టర్ అల్లు స్వామినాయుడుకి సమాచారం ఇవ్వగా సీఐ తన సిబ్బందితో వెళ్లి బాలుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. కశింకోట పోలీసులు సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ కె. లక్ష్మణ్ రావు, పి. మనోజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ రాజశేఖర్, గోపి లు మూడు బృందాలుగా ఏర్పడి చేసిన వేగవంతమైన, సమర్థవంతమైన కృషితో బాలుడును సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.

# అధికారులతో సమీక్ష జరిపిన

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** గుండాల జంక్షన్ లో గల జీవీఎంసీ ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష చేసి అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చించి అధికారులకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్సీ జీవీఎంసీ డి ఈ జెర్సీ ఎలక్ట్రికల్ ఏఈ వాటర్ వర్క్స్ పబ్లిక్ వర్క్స్, ఇంచార్జ్ అధికారులు హౌసింగ్ బోర్డ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రజలకు సంబంధించిన పలు విషయాలు వార్డుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు.

# రాజానగరం హైస్కూల్లో ప్రమాదం

**– ఉపాధ్యాయురాలు మృతి**



**పాయకరావుపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రమాదంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు జోత్స్నా బాయ్(47) మృతి చెందారు.బిల్డింగ్ పనులు జరుగుతుండగా స్లాబ్ వేసే క్రమంలో కాంక్రీట్ మోసుకెళ్లే ఐరన్ బకెట్ తెగి ఆ పక్కగా వెళ్తున్న టీచర్ జోత్స్న పై పడటంతో అక్కడి అక్కడే మృతి చెందారు.అయితే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఉపాధ్యాయురాలు మృతి చెందడం పట్ల హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఘటన పై అధికారులతో మాట్లాడిన హోంమంత్రి విచారణకు ఆదేశించారు.ఉపాధ్యాయురాలు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.




## చెల్లం నాయుడు వలసలో అన్నదాన కార్యక్రమం



**సీతానగరం నవంబర్ 21 మేజర్ న్యూస్ :** మండలం చెల్లం నాయుడు వలస గ్రామంలో కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్త డిజిఎస్‌వి త్రినాధ నాగరత్నం దంపతుల ఆధ్వర్యంలో పువ్వుల పాధ్యమే పురస్కరించుకొని ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం చివర రోజు సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు.

# మీ స్థాయిలోనే సమస్యలు పరిష్కరించండి

**– ప్రతీ కార్యాలయంలో 15 శాతం రిజర్వేషన్ అమలుకావాల్సిందే – రాష్ట్ర ఎస్.సి.కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్**




**పార్వతీపురం, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయిలో వచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను, సమస్యలను మీ స్థాయిలోనే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్.సి.కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై చైర్మన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతీ కార్యాలయంలో తప్పనిసరిగా 15 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని, వాటికి సంబందించిన రిజిస్టర్లను నిర్వహించాలని అన్నారు. అలాగే వసతి గృహాల్లో పర్యవేక్షణ తప్పనిసరి అని, తద్వారా వసతి గృహాల్లో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, ఆహర నాణ్యత, పారిశుధ్యం తదితర వివరాలు తెలుస్తాయని అన్నారు. విద్యార్థులతో ముచ్చటించడం వలన అక్కడ సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అధికారి వారంలో కనీసం రెండు సార్లు సందర్శనలు చేయాలని, దానివల్ల విద్యార్థులలో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని, జిల్లాలో మంచి అనుభవం కలిగిన కలెక్టర్, అధికారులు ఉన్నారని, వారంతా బాగా పనిచేయాలని ఆకాంక్షించారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ 65% మంది ప్రజలు నేరుగా ఎంపీ, ఎంపీటీసీ, సర్పంచ్, జిల్లా స్థాయి నేతల వద్దకు వచ్చి పిటీషన్లు ఇస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర ఎస్.సి.కమిషన్ కార్యదర్శి చిన రాములు మాట్లాడుతూ జిల్లాలో తలెత్తే ఎటువంటి సమస్య అయినా జిల్లాస్థాయిలోనే పరిష్కారం కావాలని పేర్కొన్నారు. తమ స్థాయి వరకు రాకుండా చూడాలని, తమ స్థాయిలో కూడా పరిష్కారం కానందున జాతీయస్థాయికి ఫిర్యాదీదారులు వెళ్తారని గుర్తుచేశారు.అటువంటి వాటికి తావులేకుండా వచ్చిన అర్జీదారుల పట్ల మర్యాదగా నడుచుకుంటూ, వారి సమస్యను సావధానంగా విని పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ చేసిన సమీక్ష అధికారులకు ఒక వర్క్‌షాప్‌లాగా ఉపయోగపడిందని అన్నారు. జిల్లాలో రిజర్వేషన్ పక్కాగా అమలవుతుందని, ప్రతీ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది , బ్యాక్ లాగ్ పోస్టుల వివరాలను వారంలోగా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఎస్డిసీలు పి.ధర్మచంద్రా రెడ్డి, ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలి పాడ్యమి కార్యక్రమం పరిశీలించిన తహసిల్దార్ బాల



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన పోలి పాడ్యమి కార్యక్రమంను మండల తహసిల్దార్ పి.బాల రెవిన్యూ అధికారులు మరియు పోలీస్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పవిత్ర నాగావళి నది ఒడ్డున నిర్వహించిన పోలి పాడ్యమి కార్యక్రమంలో భక్తులు ఎటువంటి అసౌకర్యం కు గురికాకుండా ఉండేలా తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ దేవస్థానం అధికారులకు తహసిల్దార్ పి బాల తగు సూచనలు సలహాలను అందజేశారు. పోలి పాడ్యమి సందర్భంగా బందోబస్తు ఏర్పాటు గురించి స్థానిక ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ పరిశీలనలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ అన్నెం బాబ్జీరావు, చిన్నారావు, గ్రామ రెవెన్యూ అధికారులు అల్లువాడ బుచ్చిబాబు, రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

# దళితులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదు

**దళితులకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి నాకు బాధ్యతలు అప్పగించారు : రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్**



**పార్వతీపురం, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడైనా దళితులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని, దళితులను ఇబ్బందులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్.జవహర్ అన్నారు. శుక్రవారం పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ముందుగా 24 మంది దళిత రైతులను ఆయన కలుసుకొని ఆక్రమణకు గురైన తమ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదబొండపల్లి గ్రామానికి చెందిన 24 మంది దళిత రైతులు తమ భూములు ఆక్రమణకు గురయ్యాయని, మా భూములు మాకు ఇప్పించాలని తనకు అందిన పిర్యాధిమేరకు తాను పర్యటించాను అని అన్నారు. ఈ మేరకు ఆక్రమణకు గురైన భూములను పరిశీలించడం జరిగిందని అన్నారు. సుమారు 24 మంది ఎస్సీ రైతులు ఈ గ్రామంలో సాగుచేసుకుంటున్న భూములను 2020లో గత వైసీపీ ప్రభుత్వంలో భయపెట్టి లాక్కున్నారని అన్నారు. 2020 వరకు లబ్ధిదారులైన దళితులకు న్యాయం చేస్తామని అన్నారు. ఆక్రమించిన వ్యక్తిని ప్రశ్నించగా ఈ భూమి తనదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో చూస్తే ప్రభుత్వ భూమని ఉందని, ఈ భూమిని స్వాధీనం చేసుకోమని తహసిల్దార్‌కు చెప్పామని, జిల్లా కలెక్టర్ను కలిసి ఈ విషయం పై విన్నవిస్తానని, 24 మంది దళిత రైతులకు న్యాయ సహాయం అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ భూములను పూర్తిగా విచారణ చేసి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. దళితులకు అన్యాయం జరిగిన చోట న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉంటారని అన్నారు. దళితులకు న్యాయం చేసేందుకు తనకు తనకు ఈ బాధ్యత అప్పగించారని, దళితులపై ఎటువంటి దాడులు జరిగినా ఉపేక్షించేది లేదని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## డిఎల్‌డివో కార్యాలయానికి స్థల పరిశీలన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** డివిజన్ లెవెల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయానికి శుక్రవారం తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి డిఎల్‌డిఓ గోపాలకృష్ణతో కలిసి స్థల పరిశీలన చేశారు.ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఉన్నస్థలాన్ని గుర్తించారు. 10 సెంట్లు స్థలాన్ని గుర్తించి కార్యాలయం నిర్మాణానికి అనువుగా ఉంటుందన్నారు. వీరితో పాటు డిఎల్పిఓ ప్రసాద్ రావు మండల సర్వేయార్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



**సీతంపేట నవంబర్ 21మేజర్ న్యూస్ :** సీతంపేట ఎస్ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలు తనిఖీ చేశారు. పిఎంఆర్‌సి, ఐటీడీఏ జంక్షన్‌లు వద్ద, డ్రైవింగ్ లైసెన్సెస్ హెల్మెట్ ఇతరత్రా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఏఎస్ఐ సంజీవ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎస్‌సి కమీషన్ కార్యదర్శి

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్యదర్శి చినరాముడు**

**ఎస్.సి.కమిషన్ కార్యదర్శికి ఘన సన్మానం**



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామిని రాష్ట్ర ఎస్‌సి కమీషన్ కార్యదర్శి ఎస్.చినరాముడు శుక్రవారం దర్శించుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన రాముడు వచ్చిన నేపథ్యంలో తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఎస్‌సి కమిషన్ కార్యదర్శి చినరాముడు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి.వి.అప్పలాచార్యులు ఆశీర్వచనములు అందజేయడంతో పాటు తీర్థ, ప్రసాద ములను అందజేశారు. అనంతరం రాష్ట్ర ఎస్‌సి కమిషన్ కార్యదర్శి ఎస్ చినరాముడుకు దేవస్థానం కార్యని ర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలాచార్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణ

## నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



**నెల్లిమర్ల, నవంబరు 21, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల మండలంలోని నారాయణ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రయివేటికరిస్తే పేదలకు ఖరీదైన వైద్యం, వైద్య విద్య దూరమవుతోందని చెప్పారు. పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడానికి వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలలను స్థాపిస్తే వాటిని కూటమి ప్రభుత్వం ప్రయివేటి వ్యక్తులకు దారదత్తం చేయడానికి యత్నించడం తగదని అన్నారు. తక్షణమే ఆ జీఓని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం నాయకులు పత్తిగిడి శ్రీను, సూరి నాయుడు, చనమల్లు చిరంజీవి, పి.సంతోష్ పాల్గొన్నారు.

## 24న సమగ్రశిక్ష ఉద్యోగుల ధర్నా



**నెల్లిమర్ల, నవంబరు 21, మేజర్ న్యూస్ :** తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 24న విజయనగరం కలెక్టరేట్ వద్ద సమగ్రశిక్ష ఉద్యోగులు ధర్నా చేపడుతున్నట్లు నెల్లిమర్ల మండల సమగ్రశిక్ష సిబ్బంది తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందించారు. ఉద్యోగులు దీర్ఘకాలంగా సమగ్రశిక్షలో పని చేస్తున్నా హెచ్ ఆర్ పాలసీ కాని ఎంటిఎస్ కల్పించకపోవడం దారుణమని అన్నారు. 7 ఏళ్ళుగా సమగ్రశిక్ష ఉద్యోగులకు కనీసం జీతాలు పెంచకపోవడంతో ఆర్థికంగా ఎన్నో బాధలు పడుతున్నామని తెలిపారు. ఈ సమస్యలపై ఇప్పటికే అధికారులను, నాయకులను కలిసిన నేటికీ పరిష్కారం కావడం లేదని వాపోయారు. దీంతో పోరాటమే లక్ష్యంగా రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 24న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీసు సిబ్బంది రామకృష్ణ, భారతి, ప్రశాంతి, గోవిందమ్మ, సిఅర్ఎంటి లు రేవతి, అచ్చెంనాయుడు, రమేష్, లక్ష్మణ్, ఈశ్వరరావు, రమణ పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణ.. సమాప్తం

– కొలిక్కివచ్చిన ముంజేరు కాలువ రగడ – ఒకవైపు పోలీస్ పికెటింగ్.. మరో వైపు పూర్తిచేసిన కాలువ నిర్మాణం





**భోగాపురం, నవంబర్ 21: మేజర్ న్యూస్ :** గ్రామంలో ఒక కాలువ తగాదా కొలిక్కి రావడానికి సుమారు 10 ఏళ్లకు పైగా పట్టింది. ఇందుకోసం రెండు వర్గాల ప్రజలు ఇన్నేళ్లపాటు 'నువ్వా నేనా' అంటూ సవాలు విసురుకునే పరిస్థితిని మనం చూసాం. ఆఖరిగా కారాలు జల్లుకోవడంతో పాటు రాళ్లు రువ్వుకోవడం కూడా జరిగింది. భోగాపురం మండలం ముంజేరు పంచాయతీలో ఉన్న సిద్ధార్థ నగర్ కాలనీ వైపుగా వెళ్లే కాలువ సమస్య ఎట్టకేలకు ఒక కొలిక్కి రావడం జరిగింది. ఇటుగా వేసే కాలువ తమకు వద్దంటే వద్దు అని ఒకరు.. ప్రభుత్వ స్థలంలో వేయడం మీకేంటి నష్టం అంటూ మరొకరు.. ఇలా ఇన్నాళ్లుగా తగాదా కాస్త కొట్లాటకు దారితీసింది. ఒక వర్గం దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి కొలిక్కి వచ్చేలా తీర్పును సంపాదించుకోగలిగింది.

ఇక ఇదే అదునుగా ఒక వర్గం కాలువ ప్రారంభించేందుకు ముందుకు రావడంతో ఇరు వర్గాలు బాహాబాహీగా నువ్వా నేనా అంటూ రణరంగానికి కాలుదువ్వారు. సుమారు రెండు గంటలపాటు ఇరువర్గాల మధ్య జరిగిన తగాదా అనంతరం కాలువ నిర్మాణం సజావుగా చేపట్టారు. జరిగిన సంఘటన తెలుసుకున్న డి.ఎస్.పి వచ్చి పరిశీలించి వెళ్లిపోయారు. సిద్ధార్థ నగర్ కాలనీ వాసులు మాత్రం కాలువ నిర్మాణాన్ని ఆపాలంటూ జిల్లా ఎస్పీతోపాటు ఎస్సీ కమిషనర్ ను కలసి తమ గోడును వెలబుచ్చుకున్నారు. ఒకపక్క ఇలా జరుగుతున్న కాలువ ఏమాత్రం ఆపకుండా పూర్తి చేయగలిగారు. భవిష్యత్తులో ఇరు వర్గాల మధ్య శాంతియుత చర్చలు మాత్రమే దారితీయాలంటూ, ఎలాంటి అల్లర్లకు పోకుండా ఇరు వర్గాలు అన్నదమ్ముల కలిసి ఉండాలని ఆశిద్దాం.

## పరిశుభ్రమైన హరిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

– ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, నవంబర్ 21 మేజర్ న్యూస్ :** పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ చేపట్టిన థీమ్–5 కార్యక్రమం కింద పరిశుభ్రత మరియు పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న శిక్షణల భాగంగా శుక్రవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో ముగడ గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రలు, గ్రీన్ గార్డులు, పంచాయతీ కార్యదర్శులకు రెండు పూటలా శిక్షణ నిర్వహించారు. "విజిబిలీ క్లీన్ విలేజ్" అంశంపై నిపుణులు వివరాలు అందించి, గ్రామ స్థాయిలో చెత్త నిర్వహణ, పచ్చదనం ప్రోత్సాహం, పర్యావరణ రక్షణ వంటి విషయాలపై ఎంపీడీవో అవగాహన కల్పించారు. విజన్–2047 లక్ష్యాలకు అనుగుణంగా శిక్షణను సద్వినియోగం చేసుకొనిగ్రామాలను పరిశుభ్రమైన, హరిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే ఈ శిక్షణల ప్రధాన ఉద్దేశ్యమని ఎంపీడీవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో పి.దేవకుమార్ గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రామంలో విత్తన శుద్ధి బీజామృతం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** బాడంగి గ్రామంలోని సచివాలయం వద్ద వ్యవసాయ అధికారి జి.సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారంప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అపరాళ్లు, పెసలు, మినుములు వంటి పంటల విత్తన శుద్ధి కోసం బీజామృతం తయారీ ప్రక్రియను రైతులకు ప్రాయోగికంగా చూపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అంబటి తవిటినాయుడు, వి ఏపి లావణ్య, ఐ సిఆర్పి రామలక్ష్మి, ట్రైనింగ్ ఐసిఆర్పిహైమ, ఎఫ్ఎంటి వై. సత్యనారాయణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులు సహకారంతో బీజామృతం సిద్ధం చేసి విత్తన శుద్ధి ప్రాముఖ్యంపై విలువైన సూచనలు ఆయన రైతులకు అందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి పిలుపు



**తెర్లాం నవంబర్ 21 మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని అమ్మకాలు జరిపి ఆ కేంద్రాల ద్వారా లబ్ధి పొందాలని బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె.కె.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు మద్దతు ధర ఇదివరకే ప్రకటించిందని అందుకు రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మిల్లులకు తద్వారా ఆదాయాన్ని చవి చూడాలన్నారు. అదేవిధంగా తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన మిల్లు యజమానులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఏ ఒక్క రైతు నుంచి ఫిర్యాదుల అందిన వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు సివిల్ సప్లై అధికారిణి అల్లు స్వర్ణలత రైతులను ఉద్దేశించి పలు రకాల సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోనేల రూప ఎంపీటీసీ జి.ఆనంద్ సచివాలయం ఉద్యోగులు వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి




**భోగాపురం, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతగా తీసుకోవాలని, బాలల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రముఖ సైకాలజిస్ట్ ఉదయ్ కుమార్ తెలిపారు. భోగాపురం మండలం వెలుగు సమాఖ్య భవన సముదాయంలో మండల స్థాయి విద్య, వైద్య ఆరోగ్యం, పోలీస్, శిశు సంక్షేమ మండల పరిషత్ తదితర శాఖలకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలిపల్లి పిహెచ్సి వైద్యాధికారులు మనస్వి, దివ్య మాట్లాడుతూ బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలు ముఖ్యంగా ఫోక్సో యాక్ట్ వాటి యొక్క విధి విధానాన్ని గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపారాణి, ఎస్సై సూర్య కుమారి, ఎంఈఓ చంద్రమౌళి, ఏవో కామేశ్వరరావు, హెచ్వి కిమిడి రాణి, సిహెచ్ఓ ఎన్.పి జయకుమారి, హెచ్ఎస్ ఎన్.వి.సత్య నారాయణ, సిహెచ్ఓ ఎన్పి జయకుమారి, హెచ్ఎస్ ఎం.వి.సత్యనారాయణ, పీహెచ్ఎన్ సావిత్రి, ఏఎన్ఎం, అశాస్, అంగన్వాడీ టీచర్స్, వెల్ఫేర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విలేకరి ఉపాధ్యాయుల మధ్య సయోధ్య.!



### ఇకపై సోదరభావంతో ఉండాలని కోరిన ఎంఇఓ

**మెరకముడిదాం నవంబర్ 21 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలంలో గల శాతం వలస పాఠశాలలో గురువారం విలేకరి కి, ఉపాధ్యా యుల మధ్య జరిగిన వివాదం సద్దుమణిగింది. న్యూస్ కవరేజీలో భాగంగా విశాలాంధ్ర విలేకరి పాఠశాల ఆవరణలో ఫొటోలు తీస్తుండగా, ఉపాధ్యాయు నికి, విలేకరి మధ్య జరిగిన వివాదం పత్రికల్లో రావడంతో మండల విద్యాశాఖ అధికారి ఎం.చంద్రశేఖర్, రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి. రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మాస్టారు స్పందించారు. పాఠశాలలో జరిగిన విషయాలపై పాఠశాల ప్రధానోపాధ్యా యులు కృష్ణ మాస్టారుతో జరిగిన వివాదంపై ఆరా తీశారు. సోదర భావంతో కలిసి, మెలిసి ఉండవలసిన విలేకరులు, ఉపాధ్యాయుల మధ్య పాఠశాలలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా, అందరము కలిసికట్టుగా ఉండాల న్నారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఇరువర్గాలను కూర్చుండబెట్టి, సయోధ్యను కుదిర్చారు. ఈ సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొన్న పాఠశాల ఉపాధ్యాయుడుతో, విలేకరికి కరచాలణం చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన నా మాటలతో మీరు బాధపడి ఉంటే, ఆ మాటలు వాపసు తీసుకుంటున్నానని ఉపాధ్యాయుడు విలేకరికి చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

# ఉపకరణాలతో పని సులభం.. విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

**బొబ్బిలి, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** ఉపకరణాలతో పని సులభంగాను, వేగంగాను చేయవచ్చని రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు అన్నారు. శుక్రవారం స్థానిక పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో శిక్షణ తీసుకుంటున్న 40 మంది విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను రోటరీ క్లబ్ కార్యదర్శి, ఐ టి ఐ సహాయక శిక్షణ అధికారి 10 వేల రూపాయల తమ సొంత నిధులు వెచ్చించి సమకూర్చిన ఉపక రణాలను (కాంబినేషన్ ప్లయిర్, వైర్ స్ట్రిప్పేర్,టెస్టర్స్, ఇన్సులేషన్ టేప్స్, మొదలగునవి) పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా పాల్గొన్న రోటరీ జిల్లా అధ్యక్షులు జెసి రాజు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామిక విద్యను క్రమశిక్షణతో అభ్యసించాలన్నారు .పాటిశ్రామిక శిక్షణ విద్యను అభ్యసించిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, ఎన్అర్ ఐసిఈఓ రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు శ్రీని వాసన్, సిబ్బంది రాములప్పుడు, హరి కృష్ణ , యుగంధర్ చేతుల మీదుగా ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.

# జీడి మామిడి పంటపై రైతులకు శిక్షణ : ఉద్యాన శాఖ అధికారి ఎం. అనూష



**మెరకముడిదాం నవంబర్ 21 మేజర్ న్యూస్ :** యాడిక సర్పంచ్ సహకారంతో బొత్స. మోహన్ సహకారం తో శుక్రవారం యాడిక గ్రామం లో జీడి మామిడి పంటలపై శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీడిమామిడి పంట యాజమాన్యంలో భాగంగా ఎరువులు మరియు సస్యరక్షణ చర్యలు రైతులు చేపట్టవలిసిన కార్యక్రమంలు విపులంగా రైతులుకి ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, రస్తకుంటబాయి డా.యస్ శ్రీనివాసరాజు తెలియజేశారు.

మామిడి, జీడిమామిడి తోటలలో అంతర పంటగా అనాస సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. అనంతరం జీడిమామిడి సాగు మీద ప్రస్తుత ఆచరణలో ఉన్న పద్ధతులు పై ముఖాముఖి చర్చ జరిపి రైతులు సందేహాలు నివృత్తి చేసారు. అనంతరం ఉద్యాన అధికారి ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మహేష్, రైతు సోదరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం ప్రారంబొత్సవంలో పాల్గొన్న ఎంపీ శ్రీ భరత్





**లక్కవరపు కోట, నవంబర్ 21 (మేజర్ న్యూస్) :** మండలంలోని రంగ రాయపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమం లో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ శుక్రవారం పాల్గొన్నారు ఈ సందర్బంగా మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు శ్రీ భరత్ కి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి లకు ఘన స్వాగతం పలికారు దారి పొడవునా స్వాగత కట్ అవుట్ లు మేళ తాళా లు మహిళల పూల జల్లుల తో ఎంపీ ఎమ్మెల్యేలను గ్రామం లోకి ఆహ్వానించారు ఈ సందర్బంగా సీతారాముల ఆలయంలో ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కోళ్ల మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు లు గత టీడీపీ ప్రభుత్వం లో జరిగిన పెండింగ్ బిల్లులు 60 వేలు వరకు మిగిలి వున్నాయి అని వీటిని ఇప్పించే బాధ్యత తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి అని విజ్ఞప్తి చేశారు అలాగే తమ గ్రామం లో పెండింగ్ లో వున్నా సచివాలయం ఆర్ బి కె కేంద్రం స్మశానవాటిక అభివృద్ధి కి నిధులు ఇవ్వాలి అని ఈశ్వర రావు కోరగా నియోజకవర్గం అభివృద్ధి కి సహకారం అందించాలి అని ఎమ్మెల్యే కోరారు తనకు ఏడాదికి కేంద్రం ఇచ్చే 5 కోట్లు నిధులు తో అంగన్వాడీ భవనాలు స్కూల్ బిల్డింగ్ లు హాస్పిటల్ అవసరాల కి మొదటి ప్రాధాన్యత ఇస్తాను అని అలాగే జిల్లా కలెక్టర్ కి చెప్పి మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూస్తాను అని హామీ ఇచ్చారు గ్రామం లో యువత బాగా చదివి మంచి ఉద్యోగాలు లేదా ఉపాధి అవకాశాలు పొందాలని అదే తనకు సంతోషం కలిగించే విషయం గా ఎంపీ పేర్కొన్నారు ప్రతి గ్రామంలోమెరుగైన యువత ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గండి బాబ్జి గొంప కృష్ణ మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి ఏ ఏం సి చైర్మన్ మల్లు నాయుడు గవర కోర్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ జనసేన మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఎంపిటీసీ జగ్గన్న దొర సర్పంచ్ రామ లక్ష్మి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# కొర్లం నుండి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



**చీపురుపల్లి నవంబర్ 21 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అభినందిస్తూ వాటిని మరింత బలోపేతం చేసేందుకు వైసీపీ నుండి శుక్రవారం మెరకముడిదాం మండలం కొర్లం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం పట్ల ఆ పార్టీ నాయ కులు వారిని సాధారంగా ఆహ్వానిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మెరకముడిదాం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తాడ్డి సన్యాసి నాయుడు, శ్రీరామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి**



**బొబ్బిలి, నవంబర్ 21 మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని అమ్మకాలు జరిపి ఆ కేంద్రాల ద్వారా లబ్ధి పొందాలని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద శు క్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌ఆర్ కె.కె.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు మద్దతు ధర ఇదివరకే ప్రకటించిందని అందుకు రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మిల్లులకు తద్వారా ఆదాయాన్ని రైతులు నేరుగా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగరాజు, సర్పంచ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిమర్ల జూట్ మిల్ యాజమాన్యం పిఎఫ్ బకాయిలు చెల్లించాలి



**నెల్లిమర్ల, నవంబరు 21, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల జూట్ మిల్ యాజ మాన్యం తక్షణమే పిఎఫ్ పాతబకాయిలు తక్షణమే చెల్లించాలని శ్రామిక సంఘం అధ్యక్షులు చిక్కాల గోవిందరావు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల జ్యూట్ మిల్ గేటు వద్ద శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 నుంచి 2022 వరకూ పిఎఫ్ బకాయిలు చెల్లించాలని కోరారు. 2023 నుంచి 2025 వరకూ ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు పిఎఫ్ బకాయిలు, గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలన్నారు. కార్మికులకు అందజేసిన పోస్టు డేటెడ్ చెక్కులకు బ్యాంకులో నగదు జమచేయాలని కోరారు. 2016 నుంచి రిటైర్డు అయిన కార్మికుల లిస్ట్ ప్రకటించి నగదు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి బేత అప్పారావు, ప్రతినిధులు జి.ప్రసాద్, రెడ్డి సన్యాసి నాయుడు, సముద్రపు అప్పారావు, పి.గోవింద, బి.రామునాయుడు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు

– కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జెసి సేధు మాధవన్



**బొబ్బిలి, నవంబర్ 21 : మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. సేధుమాధవన్ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఆయన శుక్రవారం బొబ్బిలి మండలాల్లో పర్యటించారు. బొబ్బిలి మండలం మెట్టవలస, రామభద్రపురం మండలం రొంపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్లు ఎం.శ్రీను, డిటీ సాయికృష్ణ, మండల వ్యవసాయాధికారులు ఎం.శ్యాంసుందర్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలి పాడ్యమి రోజున పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ



**గుర్ల నవంబర్ 21 (మేజర్ న్యూస్) :** కార్తిక మాస చివరి రోజు పోలిపాద్యమి నాడు శుక్రవారం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పోలుపల్లి కనకరాజు వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సొంత గ్రామమైన పున్నపురెడ్డి పేట గ్రామంలో తమ సొంత నిధులు ఖర్చు చేసి పలువురు పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే వచ్చిన వారికి అన్న ప్రసాద వితరణ కూడా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు ఉన్నంతలో పేదలకు సహాయం చేయడంలో ఎంతో తృప్తి ఉందని అన్నారు. కార్తీక మాసంలో ఎవరైనా పేదలకి ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఎంతో పుణ్యం దక్కుతుందని పెద్దలు నమ్మకం అని తెలిపారు. పల్లెల్లో నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని అలాంటి వారికి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతగా ఉండేలా సిబ్బంది చూడాలి



**బొబ్బిలి, నవంబర్ 21: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం కృష్ణాపురం గ్రామంలో కంపోస్ట్ పిట్ ను ఎంపిడిఓ పి రవికుమార్ తనిఖీ చేసారు. ఈ మేరకు ఎంపిడిఓ మాట్లాడుతూ కంపోస్ట్ పిట్ ఐదు అడుగులు పొడవు అయిదు అడుగులు వెడల్పు మూడు అడుగులు తవ్వి పేడ అందులో నింపితే కంపోస్టుగా తయారవుతుందని తెలియపరిచారు. మరియు దానిని ఎరువుగా వాడుకోవచ్చుని తెలిపారు. అనంతరం బొబ్బిలి మండలంలో కృష్ణాపురం గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై అన్ని పంచాయతీలు గ్రీన్ అంబాసిడర్లు సెక్రటరీలు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఆర్పిలు కూడా పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీవో రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు, సర్పంచ్ సింహాచలం, పంచాయతీ కార్యదర్శి మరియు జిల్లా కోఆర్డినేటర్ రమణ, మండల ఎస్బిఎం కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ బిల్లులు చేస్తానంటూ అక్రమ వసూలు

**పూసపాటిరేగ, నవంబరు 21, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాల పేరు చెప్పి కొందరు అక్రమార్కులు నిరుపేదల వద్ద అక్రమ వసూలు చేసేందుకు కొందరు పని కట్టుకొని కూర్చుంటున్నారు. గతంలో ఇటువంటి చిల్లర వసూలుకు అలవాటు పడిన వారు తాజాగా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ఎరగా చూపి అమాయకులు వద్ద సొమ్మును కొట్టేసే ప్రయత్నాలను శ్రీకారం చుడుతున్నారు.



అందులో భాగంగా మండలంలోని కుమిలి సచివాలయం పరిధిలో ఉన్న సచివాలయంలో అంటు పెట్టుకొని ఉన్న నీలాపు వెంకటరమణ అనే ఓ ప్రైవేటు వ్యక్తి గృహ నిర్మాణాలకు సంబంధించిన పథకం అందుబాటులోకి వచ్చిందని, ముందుగా రూ.500 ఇస్తేనే కొత్త గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేసే విధంగా సహాయపడతానంటూ చెప్పి వెంకటరమణ డబ్బులు వసూలు చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన పలువురు బహిరంగంగానే పేర్కొంటున్నారు.

గృహనిర్మాణ పథకానికి తాను చెబితేనే ఆన్లైన్ చేయడం జరుగుతుందని, తన ద్వారా ఆన్లైన్ చేసిన వాటికే గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు అవుతాయంటూ చెబుతుండడంతో కొందరు ఆశావాహులు వెంకటరమణకు డబ్బులు ఇస్తున్నట్లు చెబుతున్నారు. అందులో భాగంగానే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకురాలైన చుక్క అప్పల నరసమ్మ వద్ద పక్కా గృహానికి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదని అందుకే ఖర్చుల నిమిత్తం రూ.500 ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో డబ్బులు ఇవ్వడం జరిగిందని అప్పల నరసమ్మ "సూర్య" వద్ద తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ విషయమై సూర్య స్థానిక సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేశ్వరరావును వివరణ కోరగా పథకాలు చెప్పి మధ్యవర్తులకు ఎవరైనా డబ్బులు ఇస్తే తమకు సంబంధం లేదని, తన ద్వారా అప్లికేషన్లు వచ్చిన వాటికే ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# బాలల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలి

**పూసపాటిరేగ. నవంబరు 21, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో మండల స్థాయి అధికారులకు బాలల హక్కుల పరిరక్షణపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగినది. ఈ కార్యక్రమం వైద్యాధికారిని డాక్టర్ ఎస్ ప్రమీల దేవి ఆధ్వర్యంలో నిర్వహించగా మండల స్థాయిలో విద్య, వైద్య ఆరోగ్యం, పోలీస్, శిశు సంక్షేమ మండల పరిషత్ తదితర శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలు బాలల హక్కుల పరిరక్షణ అంశాలను సైకాలజిస్ట్ ఎస్ రమణ కౌన్సిలర్ ఎం లావణ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పూసపాటిరేగ పోలీస్ సబ్ ఎస్సై దుర్గాప్రసాద్ బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించి దోహదపడిన పలు సూచనలు తెలియజేశారు. బాలల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి అని బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలు ముఖ్యంగా ఫోక్సో చట్టం వాటి యొక్క విధి విధానాన్ని గూర్చి తెలియజేశారు.. వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీల దేవి బాలల స్నేహపూర్వక వాతావరణానికి దోహదపడిన పలు అంశాలను గూర్చి తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు పాపి నాయుడు, రాజ్ కుమార్



విద్యను అభ్యసించేందుకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించేందుకు అవసరమైన చర్యలను గూర్చి తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.హనుమంతరావు బాలల లైంగిక వేధింపులు గురికాకుండా వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే రాజేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వేదమని, సూపర్వైజర్ ఉమాపతి ,ఏఎన్ఎంలు అంగన్వాడీలు ,మహిళా పోలీసులు, స్నేహ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి : కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 21, మేజర్ న్యూస్ :** నగరంలో పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని అడ్మిన్ కార్యదర్శులను నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. పన్నుల వసూళ్ల పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పిన ఆయన సచివాలయాల వారీగా ఇంతవరకు జరిగిన పన్నుల వసూళ్పై ఆరా తీశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, నీటి ఛార్జీలను త్వరితగతిన వసూలు చేసి నగరభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. పన్ను పరిధిలో లేని ఆస్తి వివరాలు వెంటనే గుర్తించి వాటికి పన్ను విధింపు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్ స్పెక్టర్లు అప్పలరాజు వినోద్ కుమార్ సాయి ప్రసాద్, చిన్నం నాయుడు పాల్గొన్నారు.

# ఎల్.కోట చేరుకున్న ఏంటి డ్రగ్స్ సంకల్ప ప్రచార సైకిల్ యాత్ర

**లక్క వరపు కోట, నవంబర్ 21 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో యువత మాదకద్రవ్యాలు బారిన పడి జీవితాలను నాశనం చేసుకోకుండా అవగాహన కల్పించే ఉద్దేశంతో విశాఖ రేంజ్ డీఐజీ గోపి నాథ్ ఆదేశాల మేరకు 25 మంది కానిస్టేబుల్స్ పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన యాంటీ డ్రగ్స్ సంకల్ప ప్రచార సైకిల్ యాత్ర శుక్రవారం ఎల్.కోట చేరుకుంది ఈ సైకిల్ యాత్రకు ఎస్ కోట రూరల్ సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో అన్ని మండలాల పోలీస్ అధికారులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎల్ కోట మోడల్ స్కూల్ లో జరిగిన అవగాహనా కార్యక్రమం లో విజయనగరం డి ఎస్ పి ఆర్ గోవింద రావు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు డ్రగ్స్ జోలికి ఎవరూ పోవద్దని గంజాయి ఇతర మత్తు పదార్థాలు మన ఆరోగ్యాన్ని హరించి జీవితాలను నాశనం చేస్తాయి అని ఇటువంటి డ్రగ్స్ వాడినా అమ్మినా జైలు శిక్ష పడుతుంది అన్నారు కనుక యువత ఇటువంటి చెడు వ్యాసనాలకు అలవాటు అయ్యేది వారితో వుండే



చెడు బుద్ధి కలిగిన చెడు స్నేహితులు వలెనే అని కనుక మంచి వారితో స్నేహం చేసి మంచి అలవాట్లు అలవర్చుకొని మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు గంజాయి లేదా ఇతర మత్తు పదార్ధాలు ఎవరు వాడు తున్నా లేక అమ్ము తున్నా 1972 నెంబర్ కి ఫోన్ చేసి చెప్పాలి అని విద్యార్థులకు సూచించారు తప్పుడు స్నేహితులు వద్దు తప్పుడు పనులు చెయ్యొద్దు ఒక్క సారి జైలు కి వెళితే జీవితం అంతా ఆ మచ్చ పోదు అని సి ఐ అప్పలనాయుడు తెలిపారు అనంతరం మోడల్ స్కూల్ నుంచి హాస్టల్ జంక్షన్ వరకు ర్యాలీనిర్వహించారు ఈ కార్యక్రమం లో ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ జామి వేపాడ ఎస్ ఐ లు సిబ్బంది ఈగల్ సిబ్బంది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ విదర్థులు పాల్గొన్నారు. సైకిల్ యాత్ర లో పాల్గొన్న పోలీస్ లకు శ్రీ రాంపురం లో గల స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసి వారు చేస్తున్న మంచి పనిని ప్రోత్సాహించారు.

# ప్రజా వైద్యం-ప్రజల హక్కు

– మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



పార్వతీపురం, నవంబర్ 21, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం పార్వతీపురం నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారథ్యంలో ఉధృతంగా కొనసాగుతున్నది. నేడు కార్యక్రమం నిర్వహనలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో గల దా, బిఆర్ అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద వద్ద నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంతకాలు చేసి కోటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపికి తమ మద్దతు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

# షిరిడి సాయిబాబా సకల దేవతాలయంలో ప్రత్యేక పూజలు



పాలకొండ, మేజర్ న్యూస్ : కార్తీక మాసం ముగింపు మార్గశిర శుద్ధ పాడ్యమి (పోలు పాడ్యమి) సందర్భంగా పాలకొండ నక్కల పేటలోని షిరిడి సాయిబాబా సకల దేవతాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత మహిమాన్వితమైన మరకత లింగానికి ఆలయ అర్చకులు పర్రి శరత్ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శివపార్వతులకు జరిపే ప్రత్యేక పూజలలో పాల్గొనేందుకు తెల్లవారు జామునుండే భక్తులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు. అనంతరం పాలకొండ టీడీపీ సీనియర్ నాయకులు ఆలయ వ్యవస్థాపకులు పల్లా కొండలరావు ఆధ్వర్యంలో 3000 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదానం కార్యక్రమంలో వెలమల మన్మథ రావు, కడగల రమణ, భాసూరు కాంతారావు, బాబీ, కోలా లక్ష్మి, కొత్తకోట నాగేశ్వరరావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# రావుపల్లిలో ధాన్యం కొనుగోలు ప్రారంభం



గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్ న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసు కోవడంతో పాటు ప్రభుత్వం ప్రకటిం చిన మద్దతు ధరలు పొందాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహే శ్వరరావు మహేష్ అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రమును శుక్రవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ తెలుగుదేశం పార్టీ నాయ కులు బోను సత్యనారాయణ మాస్టారుతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు దాన్యమును విక్రయించి మద్దతు ధరను పొందా లని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు మాట్లాడుతూ రైతుల కష్టాలను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం రైతులే దేశానికి వెన్నె ముకగా భావించి రైతుల సంక్షేమం కోసం పండించిన ధాన్యము విక్రయించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు విక్రయించాల న్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు బొంతాడ శంకర్రావు, దాసరి బలరాము నాయుడు, బోను జగన్నాథంనాయుడు, గుంట్రెడ్డి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు ఫ్రైడే డ్రైడే



గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్ న్యూస్ : దోమల ద్వారా వచ్చే వ్యాధు ల పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శుక్రవారం గ్రామ సచివాలయ సిబ్బం ది, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన ర్యాలీలో కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు ఆధ్వర్యంలో నిర్వ హించిన ర్యాలీలో పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్య క్రమంలో భాగంగా గ్రామ పంచా యతీ పరిధిలో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచడం జరుగుతుందని వెల్లడించారు. పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతుందని తెలిపారు. పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేం దుకు చర్యలు చేపట్టామని కార్యదర్శి రంభ శశిభూషణరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవింద నామంతో పులకించిన తోటపల్లి







గరుగుబిల్లి ,నవంబర్ 21, మేజర్ న్యూస్:పోలి పాడ్యమి సందర్భంగా శుక్రవారం గోవింద నామంతో తోట పల్లి పులకించింది. అదే విధంగా ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీపం అంటూ...పోలి పాడ్యమి సంద ర్భంగా తోటపల్లి వద్ద పవిత్ర నాగావళి నదిలో పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు అరటి డొప్పలలో దీపా లను విడిచి పెట్టారు. ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆల యంలో పోలి పాడ్యమి కార్యక్ర మమును దేవస్థానం అధికారులు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈమేరకు పోలిపాడ్యమి కార్యక్రమానికి గురువారం అర్ధరాత్రి నుంచి ఆయా ప్రాంతాల నుంచి తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు భక్తులు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈనేపథ్యంలో భక్తులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేలా తగు ఏర్పా ట్లు చేశామని తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు,శ్రీకోదండరామ స్వామి ఆలయాల కార్యనిర్వాహణా ధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్ల డించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసం ముగిసిన అనంతరం పవిత్ర నాగావళి నది ఒడ్డున పోలిపాడ్యమి కార్యక్రమమును ఘనంగా నిర్వహించ దం జరుగుతుందన్నారు. పోలి పాడ్యమి సందర్భంగా తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి నాగావళి నది ఒడ్డు వరకు ప్రత్యేక విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశా మని పేర్కొన్నారు. పవిత్ర నాగావళి నదిలో భక్తులు అరటి తెప్పలపై దీపాలు విడిచి పెట్టేందుకు వీలుగా నది పరివాహక ప్రాంత పరిసరాలను యంత్రాలతో శుభ్రం చేయించామన్నా రు. భక్తులు ఎటువంటి అసౌకర్యాని కి గురికాకుండా ఉండేలా ప్రత్యేక క్యూలైన్ లను ఏర్పాటు చేశామన్నా రు. పోలిపాడ్యమి పర్వదినం సంద ర్భంగా పవిత్ర నాగావళి నదికి నదీ హారతి కార్య క్రమంను ఆలయ ప్రధా న అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని ఈ వో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేలా స్థానిక ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. టీ డీ ఎస్ టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్ర మంలో గ్రామ రెవెన్యూ అధికారులు అల్లువాడ బుచ్చిబాబు, రామక్రిష్ణ , దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లోని థీమ్-5 శిక్షణ తరగతులు



సీతానగరం, నవంబర్ 21, మేజర్ న్యూస్ : సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లోని థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అందరు గ్రీన్ అంబాసిడర్లకి ఎంటిటిలు శశి భూషణ్. సంతోష్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. అంతకు ముందు చినభోగిలలో 80 మంది గ్రీన్ 3 గ్రామంల్ క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ మేరకు ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ స్థానికీకరించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రాధాన్యంగా తీసుకుని ముఖ్యముగా థీమ్ -5 పరిశుభ్రత మరియు పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీ లపై దృష్టి సారిస్తోంది. చెత్తతో సంపద గ్రామాల పరిశుభ్రత తద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉంది. రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ, సామర్థ్యాల పెంపు మరియు నైపుణ్యతలపై శిక్షణ ఇస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతలను గ్రామస్థాయిలో కార్యరూపంలోప్రభుత్వప్రాధాన్యతలను గ్రామస్థాయిలో కార్యరూపంలోకి తీసుకొని వచ్చే క్రమంలో పంచాయతీరాజ్ వ్యవస్థలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఇబ్బంది మరియు కమ్యూనిటీ ఆధార్యా సంస్థలు మొదలైన వారికి గ్రామీణ నేపథ్యంలో అవసరమైన జ్ఞానం మరియు అవగాహన నైపుణ్యాలను అందించడం ద్వారా సామాజిక పరివర్తనకై కృషి చేస్తుంది. థీమ్ -5 లో భాగంగా పరిశుభ్రత మరియు పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీలను సాధించడం కొరకు నవంబర్ 3 నుంచి 29 వరకు రాష్ట్రస్థాయిలో శిక్షణల ద్వారా వారిని శక్తివంతు లుగా చేయాలని , విజన్ 2047 లక్ష్యాలతో అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో మండల పరిధిలో అందరూ క్లాప్ మిత్ర మరియు గ్రీన్ గార్డ్ లకు రెండు పూటలా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ రోజు శిక్షణ విసిబిలీ క్లీన్ విలేజ్ అనే అంశం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లాప్ మిత్ర గ్రీన్ గార్డ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష 10 వేల జరిమానా



లక్కవరపు కోట, నవంబర్ 21 (మేజర్ న్యూస్) : మండలంలోని రంగరాయపురం గ్రామం కి చెందిన రామారావు అనే వ్యక్తి మద్యం తాగి వాహనం నడిపి కారణంగా ఎల్.కోట పోలీస్‌లు డ్రంక్&డ్రైవ్ కేసు నమోదు చేయగా ఆ వ్యక్తికి కొత్తవలస కోర్టు మెజిస్ట్రేట్ గ విజయ్ చంద్ర వారం రోజులు జైలు శిక్ష అలానే పదివేలు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ నవీన్ పడాల్ మాట్లాడుతు ఎవరైనా సరే మద్యం సేవించి వాహనాలు గాని నడిపిన యెడల వారి పైన కూడా ఇదేవిధంగా పోలీసు వారు మరియు కోర్టు వారు కఠిన చర్యలు తీసుకుంటారని కాబట్టి మద్యం సేవించి వాహనాన్ని నడిపిన అనవసరంగా జైలు పాలు కావద్దని మద్యం ప్రియులకు హెచ్చరించారు.

# పొల్ట్రీ యూనిట్ మంజూరు చేయండి.. పీజే ఆర్ఎస్‌కి 35వినతులు



**సీతంపేట, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** ప్రతీ శుక్రవారం సీతంపేట ఐటిడిఏలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 35 మంది గిరిజన ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటీడీఏ ఏపీవో ఎస్.వి గణేష్, డిడి అన్నదొర అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు.భామిని మండలం చింతలగూడ గ్రామానికి చెందిన ఊయక బుచ్చిబాబు పవర్ టిల్లర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన సవర రవికుమార్ మేకల లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం వెంకటిగూడ గ్రామానికి చెందిన గిరిబాబు పౌల్ట్రీ యూనిట్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.

సీతంపేట మండలం చీడిమానుగూడ గ్రామానికి చెందిన సవర సింహాచలం టాటా మ్యాజిక్ వాహనం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం రామానగరం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు ఆటో లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం కిల్లాడ గ్రామానికి చెందిన బాలచంద్ర నాటు కోళ్ల ఫారం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు మండలం భూతలగూడ గ్రామానికి చెందిన సవర సునీల్ నా యొక్క భూమి విస్తీర్ణం సరిచేసి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం మధ్య మొగదరగూడ గ్రామానికి చెందిన సవర శ్రీను సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం ముత్యాలబొంతు గ్రామానికి చెందిన గంది బింజయ్య రేషన్ కార్డులో నా కుమారుడి పేరు తొలగించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, డీఈ నాగభూషన్, పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, భామిని ఆర్ డబ్ల్యూఎస్ ఏ ఈ సందీప్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామభక్తులు ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** మండలంలోని తోటపల్లి పంచాయతీ పరిధిలోని నందివాని వలస గ్రామం లో శుక్రవారం కార్తీక మాసంలో శ్రీరామ మాల ధారణ చేసుకున్న భక్తులు గురుస్వామి రెడ్డి భాస్కరనాయుడు ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు తగు చర్యలు చేపట్టారు.గ్రామంలోని ఆయావీధులలో పారిశుద్ధ్యం లోపిం చడంతో శ్రీరామ మాల ధారణ చేసు కున్న భక్తులు జెసిబితో పలుచోట్ల ఉన్న చెత్తకుప్పలను తొలగించడం తోపాటు పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.పార్వతీపురం కురుపాం ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పరిధిలోని మెయిన్ రోడ్డు పరిసరాల్లో చీకటిగా ఉండకుండా ఉండేలా బల్బులను వేయడం జరిగింది.గ్రామ పరిసరాలలో రహదారి పక్కన ఎటు వంటి మలవిసర్జన చేయవద్దని పేర్కొంటూ ప్రత్యేకంగా బ్యానర్లను ఏర్పాటు చేశారు.అదే విధంగా శ్రీరామ మాల ధారణ చేసిన భక్తులు ప్రతిరోజు నగర సంకీర్తన కార్యక్రమ మును చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రెడ్డి భాస్కరనాయుడు, మరడాన శివున్నాయుడు,రెడ్డి లక్ష్మ ణనాయుడు, మరడాన అప్పలనా యుడు,గొళ్ళు జగన్నాథంనాయుడు, గొల్లు సింహాద్రినాయుడు,రెడ్డి శ్రీనివా సరావు,కర్రి గంగునాయుడు, కర్రి రామకృష్ణ, మరడాన రామకృష్ణ, గొళ్ళు శ్రీనివాసరావు, భీమవరపు రవికుమార్, కొప్పర తిరుపతి, చట్టపల్లి శ్రీధర్,గొల్లు సన్యాసినా యుడు,నగిరెడ్డి పోలినాయుడు, మీనక రామకృష్ణ, లచ్చిపతుల భరత్ కుమార్ ,కెల్ల విశ్వనాథం రెడ్డి శివకుమార్, రామమందిరం అర్చకులు పన్నీరు పుండరీ కాక్షార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ద్వారా కొంతవరకు వ్యాధులను అరికట్టవచ్చు : ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్



**సీతానగరం నవంబర్ 21 మేజర్ న్యూస్ :** మన ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకుంటేనే కొంతవరకు వ్యాధులను అరికట్టవచ్చని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు . ఆయన ఆధ్వర్యంలో మండలంలో అన్ని పంచాయతీలలో కార్యదర్శుల పరివేక్షణలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను ర్యాలీలో కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు ఫ్రైడే డ్రైడే వంటి కార్యక్రమాలు జిల్లా అధికారుల ఆదేశాలతో నిర్వహించడం జరుగుతుందని గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచడం జరుగుతుందని వెల్లడించారు.పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతుందని .పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేం దుకు చర్యలు చేపట్టామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయా పంచాయతీ కార్యదర్శులు. సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చినభోగిల గ్రామం లో క్లీన్ అండ్ గ్రీన్ స్పెషల్ డ్రైవ్ :**

చినభోగిల గ్రామం లో ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున క్లీన్ అండ్ గ్రీన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా అలాగే నిలువ నీరు ఉండకుండా ఎక్కడికి అక్కడ తక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీతయ్య కుటుంబం వితరణ



**పాలకొండ,మేజర్ న్యూస్ :** స్థానిక వెంకటరాయుడి కోనేరు గట్టుపై నిర్వహిస్తున్న సాహితి సుధ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా పాలకొండకు చెందిన సీతయ్య కుటుంబం సభ్యులు పేదలకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. కార్తీక మాసంలో 30 రోజులపాటు భోగాది సీతయ్య, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం చేపట్టారు. చివరి రోజు పోలి పాడ్యమి సందర్భంగా దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. నెల రోజులుగా అన్నదానానికి సహకరించిన సీతయ్య, ప్రదీప్ కుటుంబ సభ్యులకు సొసైటీ నిర్వాహకులు ప్రసాద్ మాస్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నవారు అన్నదాత సుఖీభవ అంటూ నిర్మించారు. అదే విధంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి వలంటీరుగా సహకరిస్తున్న బోనుమంతు బుజ్జి, కిల్లారి రామకృష్ణ, ముంజెటి ఉమమహేశ్వరరావు, శిల్లా మల్లి, గోవింద్, మహేష్, సూరపునాయుడు, లోకేష్, కన్ను తదితరులను మాస్టార్ అభినందించారు.

# ఈపీఎఫ్-95 పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 9వేల రూపాయలు ఇవ్వాలి



**సీతానగరం నవంబర్ 21 మేజర్ న్యూస్ :** సుగర్, జూట్, కార్మికులు శ్రమతో దాచుకున్న ఫి.ఎఫ్ సొమ్మును చెల్లించకుండా పెన్షన్ రాకుండా చేసిన యజమానులుపై ప్రభుత్వాలు చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని, సిఐటియు ఆధ్వర్యంలో సీతానగరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన,అనంతరం తహసీల్దార్ ప్రసన్న కుమార్ గారికి వినతి పత్రంఇవ్వడమైనది. ఈ మేరకు సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ జూట్ మిల్లు షుగర్ ఫ్యాక్టరీ తదితరపరిశ్రమల్లో ప్రభుత్వ సంస్థల్లో 30,40 సంవత్సరాలు పనిచేసే లక్షల రూపాయలు దేశంలో 72 లక్షల మంది. మన ప్రాంతం కార్మికులు ఈపీఎఫ్ పెన్షన్ లో కష్టార్జితం దాచుకుంటే వచ్చే పెన్షన్ 5 వందల నుండి 2వేల రూపాయలు లోపే కేంద్రంలో మోడీ ప్రభుత్వం పెన్షన్ చెల్లిస్తుంది. ఆల్ ఇండియా రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ కనీస పెన్షన్ 9వేలు ఇవ్వాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కోరుతూనే ఉన్నాం.కొందరికి 5 వందల నుండి750 రూపాయలు ఫించన్ వస్తుంది, కేంద్రం ఇచ్చిన చాలీ చాలని పెన్షన్ తో బ్రతకలేక ఈ వృద్ధాప్యంలో చనిపోయే పరిస్థితి ఉంది, ఈ దేశంలో 20 కోట్ల మంది ఈపీఎఫ్ 95 చందాదారులుగా ఉన్నాం ఈపీఎఫ్ వద్ద 25 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ డబ్బుకు వడ్డీ సంవత్సరానికి 52 వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. కేవలం మాకు ఇచ్చే పెన్షన్కు 15వేల కోట్లు లోపే చెల్లిస్తున్నారు. మిగతా డబ్బంతా ఈపీఎఫ్ సంస్థకు పోతుంది. ఈ 25 లక్షల కోట్ల రూపాయలు షేర్ మార్కెట్లో 15 శాతం పెట్టాలని ఆదాని లాంటి దొంగోడికి ఈ డబ్బులు దోచిపెట్టడానికి మోడీ ప్రభుత్వం సిద్ధం అవుతుంది. మోడీ ప్రభుత్వం 20 కోట్ల మంది శ్రమజీవులకు ద్రోహం చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం దుర్మార్గానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు 9వేలు పెన్షన్ పెంచాలని. మన ప్రాంతంలో షుగర్ కార్మికులు,జూట్ కార్మికులు 30, 40 సంవత్సరాలు పనిచేసే పిఎఫ్ దాచుకుంటే సంస్థకే కట్టకుండా యజమానులు వాడుకున్నారు దానితో ఈరోజు షుగర్ ఫ్యాక్టరీలో సుమారు రెండు వందల మందికి దాచుకున్న పిఎఫ్ రాలేదు,ఫెన్సన్ కి అర్హులు కాలేదు,వీరి సొమ్ముని యజమానుల వద్ద నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాబెట్టాలని కార్మికులకు న్యాయం చేయాలని . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి ఈశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు ఆర్, రాము, శ్రీరామా సుగర్యూనియన్ నాయకులు బార్నాల అప్పారావు, కార్మికులు అలజంగి సింహాచలం, కె,బుచ్చినాయుడు, ఎం, రామచంద్ర రావు, వి. చిన్నం నాయుడు గౌరమ్మ.ఎరుకమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరు మంచి, చెడు గుర్తించాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్య క్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఏఎస్ఐ ఝాన్సీ భాయ్ మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. బాలబాలికల రక్షణ కోసం 1972 సైబర్ క్రైమ్ కొరకు 1930 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకొండ శక్తి టీం సభ్యులు ఝాన్సీ భాయ్, ప్రకృతాంబ, గణపతి, రాము గణేష్ లు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను పరిశీలించిన ఎంఇఓ



**తెర్లాం, నవంబరు 21, మేజర్ న్యూస్ :** పెరుమాలి ఆదర్శ పాఠశాల ను మండల విద్యాశాఖాధికారి జె.త్రినాథ రావు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన నీట్ ఐ ఐ టి స్టడీ మెటీరియల్ బుక్స్ ప్రథమ ద్వితీయ సంవత్సరం చదువుకున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు అందించారు. అలాగే గణితం ఫిజిక్స్ కెమిస్ట్రీ బోటని సబ్జెక్ట్ లకు చెందిన స్టడీ మెటీరియల్ కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థులు కు పోటీ పరీక్షలకు సంబంధించి న విజ్ఞానం పెంపొందించు కునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వీటితో పాటు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ మాన్యువల్ కూడా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ ప్రయోగ కరదీపిక ల ద్వారా విద్యార్థులు కు ప్రయోగాలు చేయడంలో అవగాహన కలుగుతుందని వివరించారు.

## వంట కుక్ చిన్నారావు మృతి

**సీతంపేట నవంబర్ 21 మేజర్ న్యూస్ :** సీతంపేట గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో వంట కుక్ గా పనిచేస్తున్న జి చిన్నారావు శుక్రవారం రోడ్ ప్రమాదానికి గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం చంద్రరావు, డిప్యూటీ వార్డెన్ గాసయ్య, తదితర ఉపాధ్యాయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలగే గిరిజన సంక్షేమ శాఖ డిడి అన్న దొర, డిప్యూటీ డీఈఓ రామ్ మోహన్ రావు తమ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిఎంఆర్సి రోడ్లో కుటుంబంతో చిన్నారావు నివాసం ఉంటున్నాడు. జిల్లేడు పాడులో శుక్రవారం చావు జరిగితే పరామర్శికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు, బంధువులు జిల్లేడు పాడు వెళ్ళారు. ఆయనకు ప్రభుత్వ పరంగా రావాల్సిన బెనిఫిట్స్ వచ్చేందుకు కృషి చేస్తామని హెచ్ ఎం చంద్ర రావు తెలిపారు.

## హిక్కింవలస పాఠశాలలో "ముస్తాబు" కార్యక్రమం

### – హెచ్ఎం మురళీమోహన్, సిఆర్పి రామకృష్ణ



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ముస్తాబు కార్య క్రమం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం, విద్యార్థుల ఆరోగ్యం, ఆత్మవి శ్వాసం మరియు నేర్చుకునే సామ ర్థ్యాన్ని పెంచుతుందని మండల పరి ధిలోని హిక్కింవలస గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొట్నాన మురళీమోహన్ అన్నారు. పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్తాబు కార్యక్రమమును ప్రతి రోజు నిర్వహిస్తున్నారు.ఈ మేరకు శుక్రవారం "ముస్తాబు" కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు వస్తున్న విద్యార్థులు చక్కగా ఉండేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు కొట్నాన మురళీమోహన్ తెలిపారు. అదే విధంగా విద్యార్థులు భోజనాలు ముందు చేతులు శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ తెలిపారు. ఈకార్యక్రమంలో సిఆర్పి బోను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందుతున్న తీరుపై పరిశీలన

### ప్రజారోగ్యం దృష్ట్యా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ఉండాలి

### – ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



**కొమరాడ/పార్వతీపురం నవంబర్21 :** ప్రజారోగ్యం దృష్ట్యా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. కుమ్మరిగుంట, చినకేర్జిల, పెదఖేర్జిల గ్రామాల్లో శుక్రవారం సందర్శించి వైద్య సేవలు అందుతున్న తీరుపై పరిశీలించారు. సంచార చికిత్సా శిబిరాన్ని సందర్శించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ప్రతీ నెలా ఏ మేరకు మెరుగు పడుతుందనీ ఆరోగ్య పరీక్షల నివేదికలు తనిఖీ చేశారు. వారితో మాట్లాడి జీవన శైలి, ఆహార నియమావళిపై తెలుసుకొని తగు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ హాస్టల్ సందర్శించి అక్కడ పరిసరాలు,టాయిలెట్ల శుభ్రత్తపై పరిశీలించారు.సిక్ రూమ్ లో విద్యార్థితో మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు.విద్యార్థులకు మెరుగైన ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. హెల్త్ వెల్నెస్ కేంద్రంలో రికార్డులు, మందుల లభ్యతపై తనిఖీ చేశారు. ఎన్సిడి, ఆర్బి.ఎస్.కె,లేప్రసీ, శాన్స్ సర్వేలపై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు. డ్రైడే నిర్వహణ పై ఆరా తీశారు.వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో సందర్శిస్తూ సకాలంలో రోగాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి.దేవేంద్ర, సూపర్వైజర్స్ వాసుదేవరావు, నిర్మల, సర్పంచ్ లక్ష్మణరావు,హెచ్ఎమ్ గణపతి,వార్డెన్ సుదర్శన్,వైద్య సిబ్బంది అనిల్,వాణి,నారాయణమ్మ, విజయకుమారి,104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకు వెళ్తాం

### – రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**పార్వతీపురం, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం వ్యవసాయాధారిత జిల్లా అని, ఇక్కడ వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన జిల్లా సమీక్షా సమావేశం అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పండిన వరి పంటలో చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులు ఖాతాల్లో నగదు జమ చేసిందుకు 48 గంటలు సమయం నిర్ణయించినప్పటికీ, శాఖాధికారుల చొరవతో కేవలం ఎనిమిది గంటల్లోగా రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతున్న సంగతిని మంత్రి గుర్తుచేస్తారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ధాన్యం రంగుమారిన, చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు అధికారులకు జారీచేసామని అన్నారు. మొంథా తుఫాను, అంతకుముందు వచ్చిన తుఫానుల వలన నష్టపోయిన రైతుల వివరాలు సేకరించామని, వ్యవసాయ, ఉద్యానవన పంటలతో పాటు పశు నష్టాన్ని గుర్తించి వారికి ఇన్ పుట్ సబ్సిడి కింద నష్టపరిహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో పత్తి దిగుబడి అధికంగా ఉందని, ఇప్పటికే భామిని, సాలూరు ప్రాంతాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, కొమరాడలో కూడా పత్తి కొనుగోలు కేంద్రం కావాలని రైతులు కోరుతున్నారని, దానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాదిలో కురిసిన వర్షాలతో పత్తి తడిసి రంగు మారిందని, ప్రభుత్వ నిబంధనలను సడలించి ఆ పత్తిని కొనుగోలు చేసేలా కేంద్ర ప్రభుత్వ కాటన్ సంస్థతో మాట్లాడి పత్తి రైతులకు న్యాయం చేయాలని చూస్తున్నట్లు మంత్రి వివరించారు. అన్నదాత సుఖీభవ కింద రూ.7వేలు రెండో విడత విధులు విడుదల చేసామని అన్నారు. ఇనాం భూములున్న రైతులకు జిల్లాలో దాదాపు రూ.8కోట్ల రూపాయిలు మేర అన్నదాత సుఖీభవ నిధులు జమకాలేదని, వారిని గుర్తించి నిధులు మంజూరుచేసినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఖరీఫ్, రబీలో వేయాల్సిన పంటలు, లాభసాటి, వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించేలా ఐదు రోజుల పాటు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్స్, వినూత్నమైన కార్యక్రమాలను అమలుచేసి రైతులకు మేలు చేసేలా ప్రధానాంశంగా తీసుకున్నట్లు తెలిపారు. డిసెంబర్ మూడో తేదీన ప్రతి రైతు సేవా కేంద్రం వద్ద సభ పెట్టి రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా, రైతుల ఆలోచనను కూడా తీసుకోనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పాడి పరిశ్రమకు జిల్లా అనుకూలమని, ఇక్కడ పాడి పరిశ్రమ బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. చిత్తూరు జిల్లా మాదిరిగా ఈ జిల్లాలో పాడి ఉత్పత్తి, మాంసం ఉత్పత్తులు పెంచడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో సరైన వసతులు లేక ఇటీవలవిద్యార్థులు అనారోగ్యం పాలైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రతీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైన టాయిలెట్లను మంజూరు చేసేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. గతంలో 270 మరుగుదొడ్లను మంజురుచేశామని, వాటిలో 170 పూర్తయ్యాయని, ఈ నెలాఖరులోగా మిగిలిన టాయిలెట్లను పూర్తికానున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి కొరకు 2017లో ఆర్.ఓ ప్లాంట్లను మంజూరు చేసామని, వాటిలో కొన్ని పాడయ్యాని, కొన్ని మరమ్మతులకు గురైయ్యాని అన్నారు. ప్రతీ పాఠశాలలో తాగునీటి ఏర్పాటుకై రూ.5 కోట్లు నిధులను మంజూరుచేసినట్లు మంత్రి స్పష్టం చేసారు. వీలైనంత త్వరగా టెండర్లను పిలిచి అన్ని పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. జనవరి 26 నాటికి కుంకీ ఏనుగులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలని జిల్లా అటవీ శాఖాధికారిని ఆదేశించినట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ తదితరులు ఉన్నారు.

## జోగింపేట బాలుర గురుకుల పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్, ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**సీతానగరం నవంబర్ 21 మేజర్ న్యూస్ :** మండలం జోగింపేట బాలుర గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను, డార్మెటరీ, మరుగుదొడ్లు పరిశీలించారు. అలాగే విద్యార్థులు ఉంటున్న వసతి గదులను, తరగతి గదులను, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పెడుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారికి కల్పిస్తున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. అలాగే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, ఎప్పటికప్పుడు వైద్య తనిఖీలు చేయించాలని సంబంధిత ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని అన్నారు.

## ఎవరినడిగి గ్రామంలో చొరబడ్డారు

### – విఎంఆర్డీఏ సర్వేను అడ్డగించిన చెరుకుపల్లి గ్రామస్తులు



**భోగాపురం, నవంబర్ 21: మేజర్ న్యూస్ :** అధికారికంగా ఎలాంటి ప్రకటన లేకుండా మా గ్రామంలో సర్వే ఎందుకు చేస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి ఆనుకుని ఉన్న కొండ సమీపంలో విఎంఆర్డీఏ సంబంధించి కొందరు అధికారులు వచ్చి సర్వే చేపట్టడంపై ఒక్కసారిగా గ్రామానికి చెందిన కొందరు ఉలిక్కిపడ్డారు. పంచాయతీ అధికారులకు గానీ, గ్రామ పెద్దలకు గానీ ఎలాంటి సమాచారం, నోటీసులు కూడా జారీ చేయకుండా సర్వే చేపట్టడంతో పలు అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో సంబంధిత సిబ్బంది జిల్లా అధికారుల సూచనలు మేరకు సర్వే చేసేందుకు వచ్చామని చెప్పగా తక్షణమే ఇక్కడి నుంచి వెళ్లకపోతే ఏమి జరుగుతుందోనని హెచ్చరించారు దీంతో వారు తీసుకొచ్చిన పరికరాలను తీసుకొని అక్కడి నుంచి వెనిదిరిగారు. సంఘటన స్థలంలో గ్రామస్తులైన సరగడ తోగులురెడ్డి, రామసూరప్పుడు, ఆదినారాయణ, ఎస్.ఎర్రయ్య తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కమిషన్ సభ్యుడుగా విద్యావేత్తకు అవకాశం కల్పించాలి

**– ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపీ దళిత నాయకులు డిమాండ్..**

**రణస్థలం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎచ్చెర్ల నియోజకవర్గం ముక్కు ఆదినారాయణ ను తొలగించి టిడిపి దళిత విద్యావంతులకు అవకాశం కల్పించాలని ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలో శుక్రవారం విలేఖరులు సమావేశంలో పలువురు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ దళిత నాయకులు మాట్లాడుతూ ముక్కు ఆదినారాయణ జూలై ఏడో తేదీన తెలుగుదేశం పార్టీ పదవికి రాజీనామా చేసారని వారు గుర్తు చేశారు.



తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ గల పార్టీ దానికి వ్యతిరేకంగా పత్రికా సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులను అలాగే ప్రభుత్వాన్ని కించపరిచేలా మాట్లాడి మీడియా ద్వారా చెప్పడం జరిగింది. ఇటువంటి వ్యక్తిని ఒక కమిషన్ సభ్యుడుగా ఎటువంటి విధ్యా అర్హత లేని వారిని ఎంపిక చేయడం ఉత్తరాంధ్రలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు తెలుగుదేశం పార్టీ పైన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అనేక సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో దళిత నాయకులు విద్యావంతులు మేధావులు ఉన్నటువంటి వ్యక్తులకి కమిషన్ సభ్యుడుగా అవకాశమిస్తే మన పార్టీకి, మా ఎస్సీ కులానికి మన ప్రభుత్వానికి మా ఎస్సీ కులానికి మంచి పేరు వస్తుందని మీడియా ద్వారా తెలియజేసారు. ప్రభుత్వం ఈ అంశం పై ఆలోచనచేసి ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వచ్చేలా ఎవరినైనా విద్యావంతుడికి అవకాశం కల్పించాలని పలువురు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు డొంక సవరయ్య, రణస్థలం మండలం ఎస్సీసెల్ అధ్యక్షుడు దుంగ వెంకటరమణ, లింగాల రామకృష్ణ, నిడిగింట్ల రమణ,దువ్వాన సంతోష్ ,కేత రామకృష్ణ ,కుప్పిలి పోలయ్య,గండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు

**– మంచినీరు వృధా వాడండి**

**– తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం**



**రణస్థలం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం కోష్ట పంచాయతీలో కోష్ట, పల్లెపేట, పైడిపేట, దువ్వానపేట గ్రామాలలో 'జలజీవన్ మిషన్' ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా వెళ్లాలని ఎక్కడా నీరు వృధా కాకుండా పని జరగాలని గ్రామ పెద్దలు, కూటమి నాయకుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిసిని జగన్నాథ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఏ విధమైనటువంటి ఇబ్బందులు పడకూడదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యమ పట్ల శ్రద్ధ వహించి ప్రతి ఇంటికి మంచినీరు అంది ఇవ్వాలని ఉద్దేశ్యముతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రతి ఒక్కరూ మంచినీరుని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు హరిబాబు , ఎంపీటీసీ పిసిని ఆసిరినాయుడు , మాజీ ఎంపీటీసీ పైడి అప్పుడుదొర , యువ నాయకులు పిసిని హరికృష్ణ , పిసిని అప్పలనాయుడు , పిసిని చిన్నారావు , కరిమజ్జి రామారావు , కెల్లా గోవింద , పిసిని పాపినయుడు , పిసిని సూరిబాబు , పిసిని అప్పారావు , పల్లె సూరి మరియు కూటమి నాయకులు పాల్గున్నారు. కోష్ట పంచాయతీ సెక్రటరీ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకతాయిలకు కౌన్సిలింగ్



**రణస్థలం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** రణస్థలం లో కాలేజీ లు దగ్గర , జంక్షన్ దగ్గర ఆకతాయిలు గా తిరుగుతున్న వాళ్ళని జే ఆర్ పురం ఎస్సై చిరంజీవి, ట్రైనింగ్ ఎస్సై, శక్తి టీం వారు వాళ్లని పట్టుకొని స్టేషన్ కి తీసుకొని వచ్చి వాళ్ళకి కౌన్సిలింగ్ చెయ్యడం జరిగింది, వారి యొక్క తల్లిదండ్రులని పిలిపించి అప్పజప్పడం జరిగింది.

## మెట్టూరు బిట్ వన్ లో మహా అన్న ప్రసాదం

**కొత్తూరు, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ వన్ వంశధార నిర్వాసిత గ్రామంలో వెలసిన శ్రీ ఉమా నీల కంటేశ్వర స్వామి దేవాలయం లో ఆలయ ధర్మ కర్త బూర్లె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం లో వచ్చే పోలి పాడ్యమి సందర్భంగా శుక్రవారం శ్రీనివాసరావు మహా అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.





మెట్టూరు బిట్ వన్ మరియు టు గ్రామాల తో సహా నీలకంఠ పురం,ఎన్ని రామన్న పేట, ఉప్పర పేట గ్రామస్తులు తో సహా పరిసర గ్రామస్తులు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చర్మ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదు..

**– ప్రముఖ చర్మ వ్యాధి నిపుణులు డా ఆషా షేక్**



**నరసన్నపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పద్మావతి డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నానికి చెందిన ప్రముఖ చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ ఆషా షేక్ హాజరయ్యారు. గ్రామీణ ప్రాంత ప్రజలలో చర్మ సమస్యలు, వాటి నివారణపై అవగాహన కల్పించడానికి, ఉచిత వైద్య సేవలు అందించడానికి ఆమె తన బృందంతో కలిసి ఈ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఆషా షేక్ మాట్లాడుతూ చర్మ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదని, శుభ్రత లోపం, సీజనల్ మార్పులు, సరైన ఆహారం లేకపోవడం వల్ల చాలా సమస్యలు వస్తాయన్నారు. సరైన సమయంలో వైద్యుడిని సంప్రదిస్తే చిన్న సమస్యలను కూడా సులువుగా నయం చేయవచ్చున్నారు తెలిపారు. ఈ శిబిరంలో సాధారణ చర్మ సమస్యలు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, అలెర్జీలు, దురద మరియు ఇతర చర్మ రుగ్మతలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్, నిమ్మాడ హెల్త్ సెంటర్ వైద్యాధికారి సురేష్ కుమార్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మాకెన సతీష్ ఎన్ఎస్ ఎస్ పిఓ కే రాము, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

## జర్నలిస్టు మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**– డిఐపిఆర్ఓ కమ్మినాన చెన్నకేశవరావు**

**శ్రీకాకుళం, నవంబరు 21, మేజర్‌న్యూస్:** అక్రిడిటేషన్లు దరఖాస్తు చేసుకోదలచిన జర్నలిస్ట్ లు తమ పేపర్లు ఛానల్స్ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కమ్మినాన చెన్నకేశవరావు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు విజయవాడ నుండి రాష్ట్రంలోని అందరు జిల్లా అధికారులతో గురువారం ఆయన జూం కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్ద పత్రికలు, శాటిలైట్ ఛానల్స్, ఎంపానెల్డ్ చిన్న పత్రికలకు సంబంధించి డాక్యుమెంట్లను సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ కార్యాలయంలో పేర్లను నమోదుకు చర్యలు తీసుకోవాలని ,జిల్లా అధికారులను ఆదేశించారు. ఎం ప్యానల్ కానీ చిన్న పత్రికలు సొంత రన్నింగ్ కేబుల్ కలిగి యున్న కేబుల్ నెట్వర్క్లు జర్నలిస్ట్ లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వద్ద పత్రిక లకు సంబంధించిన పత్రములను సాఫ్ట్ కాపీలు హార్డ్ కాపీలు అందజేసి నమోదు చేసుకోవలెను. https://mediarelations.ap.gov.in వెబ్ సైట్ లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## లషెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చెయ్యాలి

**– ఎమ్మార్వో, ఎంపీడీవో, పంచాయతీ అధికారులకు ప్రజలు ఫిర్యాదు**



**రణస్థలం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో డబల్యూ ఎం ఇ చర్చ్ ఆవరణంలో జె ఆర్ పురం పంచాయతీ వెంకటేశ్వర కాలనీ 6వ వార్డులో ఎయిర్టెల్ టవర్ వారు స్థానిక డబల్యూ ఎం ఈ చర్చి వారితో ఒప్పందం కుదుర్చుకొని టవర్ నిర్మాణాన్ని చేపట్టడానికి పనులు ప్రారంభించారు. వెంకటేశ్వర కాలనీ ప్రజలు ఈ విషయం తెలుసుకుని ప్రజలు ఆరోగ్యముతో చెలగాటం ఆడవద్దని టవర్ వల్ల రేడియేషన్ విడుదలై ఇక్కడ ప్రజలు అనారోగ్యాన బారిన పడతారని టవర నిర్మాణం ఆపాలని నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేశారు. టవర్ నిలుపుదల చేయాలని శుక్రవారం రణస్థలం డిప్యూటీ తాసిల్దార్ కి, ఎంపీడీవో కి, పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయటం జరిగింది. ఈ విషయంలో మండల అధికారులు, నాయకులు ప్రజల బాగోగులు దృష్టిలో ఉంచుకొని షెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## కడపలో ఆర్‌టీపీపీ - ఏపీజెన్కోసందర్శించిన కూనలి రవికుమార్

**- ప్లాంట్ ఆదాయ వ్యయాలపై సమీక్ష సమావేశం**

**సరుబుజ్జిలి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఎర్రగుంట్లలో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఆర్ టి పిపి- ఏపీ జెన్కో ను ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ గురువారం సందర్శించారు. ప్లాంట్ కార్యకలాపాలు, ఉత్పత్తి సామర్థ్యం, నిర్వహణ వ్యవస్థ తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.



అనంతరం పీయూసీ కమిటీ సభ్యులు, ఏపీ జెన్కో ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంస్థ యొక్క లాభనష్టాలు, ఆదాయ–వ్యయాల వివరాలను అధికారులు సమగ్రంగా వివరణాత్మకంగా సమర్పించగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాంట్ పనితీరు మెరుగుపరచడం, ఖర్చులను సమర్థవంతంగా నియంత్రించడం, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై ఆయన సూచనలు చేశారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో ఆర్‌టీపీపీ పాత్ర కీలకమని, దీన్ని మరింత మెరుగుపర్చే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు కమిటీ సభ్యులు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నయన, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, ఎమ్మెల్సీ రాంరెడ్డి భూపాల్ రెడ్డి, ఏపీ జెన్కో ఇంజనీరింగ్ అధికారులు, ప్లాంట్ మేనేజ్‌మెంట్ బృందం పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**అరకులోయ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల పరిధిలోని గన్నెల, సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(డిఎం అండ్ హెచ్ ఓ)డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణపై ఆరా తీసి వైద్య సిబ్బంది పనితీరును ఆయన గిరిజనులను అడిగి తెలుసుకున్నారు.పి హెచ్ సి ల నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.అంతకుముందు అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన మాదల పంచాయితీ, ములియగలుంగు గిరిజన గ్రామాన్ని సందర్శించారు. ఆగ్రామంలో ఇటీవల శిశువులు మృత్యువాత పడిన సంఘటనపై ఆయన విచారించారు.శిశు మరణాలు జరిగిన విషయం కొంతమంది డి ఎం అండ్ హెచ్ ఓ దృష్టికి తీసుకువెళ్లడంతో ముల్య గలుంగు గ్రామంలో పర్యటించి వాస్తవ విషయాలు తెలుసుకున్నారు.మృతి చెందిన శిశువుల తల్లిదండ్రులు అయిన బెబోర్త సంగీత,అప్పలరాజు దంపతుల 49 రోజుల ఆడ శిశువు19వ తేదీ బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.పూర్తి స్థాయి విచారణను చిన్నపిల్లల ప్రత్యేక వైద్య నిపుణులతో నిర్వహించి నిజ నిజాలు తెలుసుకుంటామని ఈ సందర్భంగా అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి. కృష్ణమూర్తి తెలిపారు.మునియగలుంగు గ్రామంలో ఇంటింటికి వెళ్లి గర్భిణిలు,బాలింతలు,శిశువు లను ఆయన పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఈ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి చికిత్సలు అందించాలని వైద్యాధికారికి ఆయన ఆదేశించారు. చిన్నారుల్లో న్యూమోనియా కేసులు ఎక్కువగా నమోదవుతున్న దృష్ట్యా ముందుగా అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే వ్యాధి తీవ్రతను తగ్గించ వచ్చని, శీతాకాలంలో న్యూమోనియా వ్యాధి తీవ్రంగా వ్యాప్తిచెందే అవకాశం ఉందని,ఈ మేరకు అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు,వృద్ధులకు, అదేవిధంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఈవ్యాధి వ్యాప్తిచెందే అవకాశం అధికంగా ఉంటుందని ఆయన వివరించారు.ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు వ్యాధి బారినపడి అధిక సంఖ్యలో మృతిచెందడం జరుగుతుందని, న్యూమోనియా వ్యాధి ముఖ్య లక్షణాలు జ్వరం,దగ్గు, శ్వాసలో ఇబ్బంది,ఆయాసం, ఛాతి నొప్పి,శరీరం నీలం రంగులోకి మారడం, పిల్లలలో మగత,ఆకలి లేకపోవడం తదితర వంటివని ఆయన తెలిపారు.వ్యాధి లక్షణాలు కనిపించిన రోగులను సకాలంలో గుర్తించి చికిత్సలు అందించినట్లయితే ప్రాణాపాయం ఉండదని ఆయన చెప్పారు.నిమోనియా వ్యాధి వ్యాప్తిచెందకుండా ఉండేందుకు శిశువులకు తల్లిపాల ప్రాధాన్యత, పి.సి.వి వ్యాక్సిన్ మొదటి,రెండవ బూస్టర్ డోసులు, రొటీన్ వ్యాక్సినేషన్‌ను సకాలంలో పూర్తి చేయించాలని,పిల్లలను పొగ,కాలుష్యం నుంచి దూరంగా ఉంచాలని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లాలో శిశు మరణాలు అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో ప్రజలకు, చిన్నారుల తల్లిదండ్రులకు న్యూమోనియా వ్యాధిపై, తల్లిపాల ప్రాముఖ్యత, పాలుపట్టే విధానం, శిశువులకు వెచ్చటి దుస్తులతో కప్పఉంచే విధానం, చలిలో తిరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, అనారోగ్యం వచ్చిన వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిపించేందుకు చర్యలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు.పి.హెచ్.సిల పరిధిలోని ఏ.ఎన్.ఎంలు, సి.హెచ్.ఓలు,ఆశ కార్యకర్తలతో టీమ్ లను ఏర్పాటుచేసి ఇతర శాఖల సమన్వయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల వరకు విస్తృతంగా న్యూమోనియాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులకు ఆదేశించామన్నారు. ఈ పర్యటనలో పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ జె.కె. నాయుడు, డాక్టర్ కె.ఉపేంద్ర, డాక్టర్ ఎస్.ఉదయ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తీర ప్రాంతాల్లో సాగర్ కవచ్

**- పోలీస్ నావి మెరైన్, అధికారుల తనిఖీలు**

**- పూడిమడక తీరంలో పోలీసు అధికారులు**



**అచ్యుతాపురం, నవంబరు 21, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం, పూడిమడక తంతడి సముద్రతీరంలో మండలాల పరిధిలోని తీర ప్రాంతాల్లో మెరైన్, నేవీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు గురువారం సాగర్ కవచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగర మార్గం ద్వారా ఉగ్రవాదులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వాళ్లు వస్తే వారిని గుర్తించి ఎ లా పట్టుకోవాలనే దానిపై రెండు రోజులు ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని నిర్వహి స్తా రు. ఈ సందర్భంగా పూడిమడక తీరంలో భారీగా పోలీసులు మోహరించారు. పూడిమడక తీరంలో నుంచి అచ్యుతాపురం వైపు వెళ్లే దారుల్లో పోలీసు బందోబ స్తు ఏర్పాటుచేసి వాహనాలు తనిఖీ చేశారు. పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్, మె రైన్ సీఐ సింహాద్రి నాయుడు, అచ్యుతాపురం సీఐ ఆర్వీఎస్ఎస్ చంద్రశేఖర్ రావు ధ్వర్యలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి

**- గసబ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్**

**దుంబ్రిగుడ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** గసభ పంచాయతీ పరిధి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతిపత్రం అందజేసినట్లు గసభ పంచాయతీ మాజీ సర్పంచ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామంలో ఇంటర్నల్ సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలనీ కోరారు. అలాగే గరిడేలు గ్రామంలో అడవి తల్లి బాట రోడ్డు నిర్మాణ పనులు మద్యలోనే




నిలిచిపోయిందని వెంటనే పూర్తి చేయాలన్నారు.నాడు నేడు పథకం క్రింద మంజూరైన గొందివలస, చిమిలిగూడ, జంగిడివలస, మొర్రిగూడ పాఠశాల భవనం వెంటనే నిర్మాణం చేయాలనీ, పాఠశాల భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పాడేరు జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో ఉన్న మొర్రిగూడ టీచర్ సాగర విశ్వనాథంను వెంటనే మొర్రిగూడ పాఠశాలలో పంపించాలని, ఉపాధ్యాయులు కొరత ఉండటంతో విధ్యాభోధన కష్టంగా మారిందనీ , వెంటనే ఉపాధ్యాయుని నియమించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పి సత్యనారాయణ, సిపిఎం నాయకులు పద్దు, బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాష పట్ల శ్రద్ధ వహించాలి

**దుంబ్రిగుడ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** గిరి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్ల బాసపట్ల నైపుణ్యం పెంచే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఫార్వర్డ్ సంఘం అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ కిమ్ముడు రమేష్ చెప్పారు. మండలంలోని . గుంటగన్నేల పిత్త గూడ



గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల బోధనపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆంగ్ల బాసపై బాగా చదువుతుండగా మరికొంతమంది వెనుకబడి ఉన్నారన్నారు. అటువంటి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఆంగ్లంపై పట్టు సాధించేవరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం

**- అచ్యుతాపురం మండల అధ్యక్షులుగా పలివెల వెంకట్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక**



**అచ్యుతాపురం. నవంబర్ 21, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం కేంద్రంగా ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అచ్యుతాపురం మండల అధ్యక్షులుగా పలివెల వెంకట రావు ఎన్నికయ్యారు. జిల్లా మరియు డివిజన్ కార్యవర్గ సభ్యులు నాయుడు మరియు శశి ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండలం వి ఆర్ ఓ ల సంఘం నూతన కమిటీ ఎన్నిక నేడు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగింది.మండల అధ్యక్షులుగా పలివెల వెంకట రావు, ఉపాధ్యక్షులుగా శ్రీను, కార్యదర్శిగా సత్య, సహ కార్యదర్శిగా నాగమణి, కోశాధికారిగా చిన అప్పారావు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. నూతన కమిటీ కి తహసీల్దార్ కె. వరహాలు ,డి టీ శ్యామ్ , మరియు రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ ఓ లు అందరూ పాల్గొన్నారు.

## చోడమాంబికా అమ్మ వారి ఆయలంవద్ద బిచ్చ ముగింపు కార్యక్రమం

**అచ్యుతాపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో గల శ్రీ శ్రీ చోడమాంబిక అమ్మవారి ఆలయం వద్ద కార్తీకమాస అన్న సమారాధన కార్యక్రమం పూర్తి కావస్తున్న సందర్భంగా గురువారం నాడు భారీ అంబలం పూజ నిర్వహించడం జరిగింది. రేపటితో అనగా శుక్రవారం నాడు తో ముగియనున్న ఈ కార్యక్రమానికి



ఒక రోజుకి సుమారు 1000 మంది అయ్యప్ప భక్తులకు భవాని భక్తులకు శివాని బాల ధర్మా భక్తులకు భిక్ష కార్యక్రమం అందించడం జరుగుతుంది. ఈ రోజున శుక్రవారం నాడు సదరు భక్తులతో పాటు గ్రామస్తులు అందరికీ కూడా ఈ అన్న సందర్భంగా అందించబడుతుంది. ఈ కార్తీకమాస అన్న సమారాధన కార్యక్రమానికి ఆర్గనైజర్లుగా కాకి నూకరాజు ఇల్లా లోకనాథం వ్యవహరించారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి సరిపడా వనరులు అందించే విరాళ దాతలు గండిబోయిన అప్పలరాజు, సర్పంచ్ గండిబోయిన వెంకట్ కొల్లి సూర్యారావు కాకి నూకరాజు గద్దర్ నూకరాజు కాకి అవతారం ఒడిసెల సురేష వడిశెల నాగేశ్వరరావు మరియు అమ్మ ఆఫ్టికల్స్ వారు నెల రోజులుగా సరిపడా సరుకులు అందించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి బిక్ష ముగింపు



**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో ప్రసిద్ధి చెందిన అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద నిత్య అన్నదానం( బిక్ష ) గత నెల 13 ప్రారంభించి ఈనెల 21వ తేదీ వరకు 41 రోజులు మధ్యాహ్నం అయ్యప్ప, భవాని, శివ స్వాములకు బిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి నాగులపల్లి గ్రామానికి చెందిన బొడ్డేడ శివాజీ,=5,00,000/, వంటశాల నిర్మాణానికి బొడ్డేడ ప్రసాద్ =80,000/, నిత్య అన్నదానానికి శాశ్వత నిధి విరాళం పెంటకోట ప్రకాష్ రావు =26,000/ విరాళంగా అందజేశారు, అలాగే ప్రతిరోజు దాతలు విరాళం ఇవ్వడం, లేని రోజున దేవస్థానం నుంచి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు,ఈ 41 రోజు మధ్యాహ్నం బిక్ష కార్యక్రమానికి వంట సహాయకులుగా సేవలందించిన దాడి పోలీస్, ఆడారి పద్మ, కిరణ్, కిష్టప్ప, వెలగా రామకృష్ణ, తదితరులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మొల్లేటి సరళ సత్యనారాయణ, టెక్కలి పరుశురాం, బొడ్డేడ అప్పలనాయుడు, పెంటకోట స్వామి సత్యనారాయణ, మళ్ల జయమ్మ, ఆడారి గణపతి అచ్చం నాయుడు, విల్లూరి నూక నర్సింగరావు, దాడి శివ, ఆడారి కాశి బాబు, కాండ్రేగుల పరదేశి రావు, కాండ్రేగులజగ్గారావు, మళ్ల సంజీవరావు,దిమ్మల అప్పారావు, కోనపల్లి రామమోహన్రావు, ఆడారి గోవిందా, కింతాడ మోహన్రావు, దాడి ముసలి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్..

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు.ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. నరసన్నపేట నియోజవర్గంలో ఉన్న ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వాళ్లు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, భూసమస్యలు తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## “ఔషధ మొక్కల ప్రాధాన్యత” అవగాహన..



**నరసన్నపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ విభాగం ఆధ్వర్యంలో ఔషధ మొక్కల ప్రాధాన్యత అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మొక్కలు ప్రాధాన్యత పరిసరాలలోని వివిధ ఔషధ మొక్కల ఉపయోగాలు, వాటిలోని ఔషధ గుణాలు, వైద్యంలో వాటి వినియోగము ప్రాధాన్యత వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత మాట్లాడుతూ పురాతన కాలము నుండి ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని, మన పూర్వీకులు ప్రకృతి వైద్యం మీదే ఆధారపడి జీవనం సాగించే వారిని, మన చుట్టూ ఉన్న పరిసరాల్లో అనేక ఔషధ మొక్కలు ఉన్నాయని వివరించారు. బోటనీ అధ్యాపకులు లక్ష్మీ తనూజ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము సాంప్రదాయ వైద్యం పట్ల అవగాహన పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా మొక్కల దోహదపడతాయని పేర్కొన్నారు. అధ్యాపకులు శాంతిహెమ్, రవికుమార్ అన్నాజీ రావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## మృతురాలి ఆచూకీ లభ్యం

**సంతబొమ్మాలి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడలో గుర్తు తెలియని వివాహిత మృతిచెందగా మృతురాలి ఆచూకీ లభ్యం. మృతులాది టెక్కలి మండలంకొండభీంపురం గ్రామానికి చెందిన దాసరి పుష్పలతగా గుర్తించారు. మృతికి గల కారణాలను తెలుసుకోవడానికి పోలీసులు మృతురాలు భర్త దాసరి బాలకృష్ణ అదుపులోకి తీసుకొని శుక్రవారం విచారణ చేస్తున్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో ఆరు నెలలుగా వేరుగా ఉంటున్నారు. గ్రామ పెద్దలు సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగాయి. ఈ తరుణంలో మృతురాలు పుష్పలతను భర్త బాలకృష్ణ హత్య చేశారని సమాచారం. అయితే అధికారికంగా పోలీసులు ప్రకటన చేయవలసి ఉంది. హత్య జరిగితే వీటిలో ఎంతమంది ప్రీమియం ఉన్నదన్నది తెలియవలసి ఉంది.

## సుడా చైర్మన్ తో జనసేన ఇన్చార్జ్ ప్రవీణ్ భేటీ..



**నరసన్నపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో రెవెన్యూ విభాగానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, ఫిర్యాదులు, పెండింగ్‌లో ఉన్న ప్రజా సేవా అంశాలను శుక్రవారం సూడా చైర్మన్ కొరికాన రవి కుమార్ దృష్టికి తీసుకువెళ్లిన నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్. సుడా పరిధిలోని అంశాలను పరిశీలించి, ప్రజా సేవలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలను సుడా చైర్మన్ కు ప్రవీణ్ కుమార్ వివరించారు. నరసన్నపేట పట్టణంలోని పలు ఫిర్యాదులపై చర్చించినట్లు సమాచారం. అనధికార నిర్మాణాలపై సమావేశంలో చర్చకు వచ్చినట్లు విశ్వసినీయ సమాచారం. ప్రజా సమస్యల వినతులను రైతులతో కలిసి స్వయంగా సుడా చైర్మన్ కు బలగ ప్రవీణ్ కుమార్ అందించారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు చైర్మన్ కొరికాన రవి కుమార్ తక్షణ చర్యలు తీసుకుని సంబంధిత శాఖలతో మాట్లాడి వేగంగా పరిష్కారం చూపుతామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ సేవలు సులభంగా అందేలా చూడటానికి హామీ ఇచ్చారని నరసన్నపేట జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

## క్లీన్ అండ్ గ్రీన్ అందరి బాధ్యత..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత అనేది సమిష్టి బాధ్యతని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధించాలంటే అందరి సహకారం అవసరమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్ట లక్ష్యంతో పనిచేస్తున్నాయని గ్రామాలను కూడా క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు అంతా కలసి పనిచేయాలన్నారు.పోలా కి మండలం,సంతలక్ష్మిపురం గ్రామంలో నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు దేశాభివృద్ధికి పట్టుకొమ్మలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా అక్కడి పరిసరాలన్నీ కూడా పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. పిల్లలు,పెద్దలు అంతా కూడా ఆరోగ్యకర వాతావరణంలో జీవించాలన్నారు. స్వచ్ఛ భారత్ -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను ప్రజలు అర్థం చేసుకుని తమ గ్రామాలు,వార్డులు పరిశుభ్రంగా ఉండేందుకు ఎవరికి వారుగా తమ వంతు బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కాలింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, క్లస్టర్ , యూనిట్ ఇన్చార్జి లు ,అధికారులు, సచివాలయం సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం



**సరుబుజ్జిలి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బూర్జ మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన పొందూరు సూరయ్య, అన్నపూర్ణ దంపతుల జ్ఞాపకర్థం శుక్రవారం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పొందూరు రాము స్వప్న దంపతులు కలిసి 40 మంది అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చిన రాము దంపతులకు కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి చిన్ను ధన్యవాదములు తెలియజేశారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరి రాము, లింగిబేరి ఆనంద్, సంతోష్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రూ.10వేలు జరిమానా

**టెక్కలి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనం నడిపిన ( డ్రంక్ అండ్ డ్రైవ్) కేసులో పట్టుబడిన టెక్కలి పోలీస్ స్టేషన్ పరిధిలో జీడిపేటకు చెందిన పసుపు రెడ్డి నరేష్ మరియు పెద్దసానకు చెందిన అట్టాడ నాగరాజుకు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యు. మాధురి చెరో 10,000 రూపాయలు చెప్పున జరిమానా విధించినట్లు టెక్కలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తాగి వాహనం నడపడం వలన నడిపిన వ్యక్తికి మాత్రమే కాకుండా ఎదుటి వ్యక్తులకు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువలన అలాంటి ప్రమాదాల నివారణ కొరకు నిరంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేపడుతున్నట్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నిందితులను కోర్టులో ప్రవేశపెట్టి తగు శిక్ష పడేటట్లు చేస్తామని హెచ్చరించారు.




## ప్రకృతి వ్యవసాయంతో నిరంతర ఆదాయం..



**నరసన్నపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకివలస గ్రామం జరుగుల్ల. కమలమ్మ ప్రకృతి వ్యవసాయ A గ్రేడ్ ,ATM మోడల్ ప్రదర్శన క్షేత్రాలలో ఓల్డ్ ఐసిఆర్పిలు, ట్రైనీ ఐసిఆర్పిలకు ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ తోట. రమణ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ ప్రతి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తన సొంత పొలంలో 365 రోజులు పంటలు పండించి విధంగా ఉండాలని, ప్రతి క్యాడర్ తన సొంత పొలంలో ATM మోడల్, ఏ గ్రేడ్ మోడల్ వేసి గట్లపైన కొబ్బరి, మునగా, బొప్పాయి, జామ, అరటి, కరివేపాకు తోపాటు కూరగాయలు, ఆకుకూరలు , తీగజాతి, దుంప జాతి మొక్కలు, విత్తనాలు నాటు కావాలని వివిధ రకాల పంటల వలన నెలకు 15000 వేల నుండి 25000 వేలు ఆదాయం వచ్చేలా చూడాలని. తద్వారా నిరంతరం ఆదాయం వచ్చి ఆర్థిక ఇబ్బందులు మెరుగుపడతాయని. ఇలాంటి పద్ధతులు గ్రామస్థాయి రైతులు వరకు తీసుకెళ్లాలని. రైతుల యొక్క ఆదాయం పెంచాలని ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్ ఎంతో ఉపయోగకరమని ఫీల్డ్ లెవెల్ సిబ్బందికి ట్రైన్ ట్రైన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# హరిత రాయబారుల సేవలు వెలకట్టలేనివి

## – కరోనాలో వారి సేవలు అద్భుతం

## : ఎమ్మెల్యే బండారు



**మాడుగుల, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** నిత్యం గ్రామాలలో ప్రజా ఆరోగ్యం కోసం గ్రామాల శుభ్రతకు నిరంతరం కృషి చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ల అనబడే హరిత రాయబారుల (పారిశుద్ధ్య కార్మికుల) సేవలు వెలకట్టలేనని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కొనియాడారు. ముఖ్యంగా కరోనా సమయంలో వారు అందించిన సేవలు అద్భుతమని అందుకు ఎందరో పాద పూజలు కూడా నిర్వహించారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మాడుగుల మండలం చింతలూరు గ్రామంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలని అందువల్ల సంపూర్ణ ఆరోగ్యం లభించగలదన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమంలో తడి చెత్త పొడి చెత్త విధానం ఆరోజు పాన్ మంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడుతో కలిసి సింగపూర్ వెళ్లి అక్కడ అమలు చేస్తున్న ఈ పథకాన్ని పరిశీలించి ఆంధ్రాలో అమలు చేయడం జరిగిందన్నారు. ఈ తడి చెత్త పొడి చెత్త తో విద్యుత్తు ఎరువులు తయారు చేయవచ్చని అలాగే రహదారులు కూడా నిర్మించవచ్చున్నారు. పచ్చదనంతో నిండిన గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని ప్రస్తుతం రాష్ట్రంలో అనేక గ్రామాలు ఇదే విధానంలో ఆనందంగా అందంగా కనిపిస్తున్నాయని చెబుతూ ప్రతి గ్రామం కూడా పచ్చదనంతో పరిశుభ్రతతో ఉండాలంటే ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే గ్రీన్ నెంబర్ సెటర్లకు స్వచ్ఛత కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించాలని, వారికి జీతాలు పెంచాలని, దుస్తులు, ట్రై సైకిల్లు వంటివి అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిప్యూటీ డి డి ఓ నాగలక్ష్మి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ప్రస్తుతం 570 షెడ్లలో తడి చెత్త పొడి చెత్త కార్యక్రమాలు జరుగుతున్నాయని మరికొన్నిచోట్ల షెడ్ల నిర్మాణం లో ఉన్నాయని చెప్పారు. ఇంకొన్నిచోట్ల స్థలం భావించేత షెడ్ల నిర్మాణం జరగలేదన్నారు. ఒకక హరితరాయి వారి నెలకు 300 కేజీల చెత్త సేకరించాలని ఒక టన్ను ఎరువు తయారు చేయాలని వాటి ద్వారా వచ్చే ఆదాయంతో జీతభత్యాలతో పాటు పంచాయతీ నిర్వహణ జరుగుతుందని చెప్పారు. 144 కోట్లు గల దేశ జనాభా ఆరోగ్యంగా ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ఆ దిశగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజలు ప్లాస్టిక్ నిషేధించాలని ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లకు ఆరోగ్య జాగ్రత్తలు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు భీమా సౌకర్యం జీతభత్యాలు చెల్లింపు వంటి వాటిపై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. గ్రామ సర్పంచ్ కళ్యాణ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు మెలిపాక రాజు, ఎండిఓ కే అప్పారావు డిప్యూటీ ఎండిఓ పి సతీష్ తోపాటు 29 పంచాయతీలు చెందిన గ్రామ కార్యదర్శిలు, కూటమి నాయకులు నాయుడు, విజయలక్ష్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో గల 110 మంది గ్రీన్ అంబాసిడర్లను సత్కరించి వారికి నిత్యవసర వస్తువులు, దుస్తులు చింతలూరు క్వారీ యజమానులు స్థానికుల సహాయంతో అందజేశారు. దీంతో క్వారీ యజమానులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.

# వాడ్రాపల్లిలో సైబర్ క్రైమ్ పై అవగాహన

## – ఎస్ఐ పి ప్రసాద్ రావు



**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో సైబర్ క్రైమ్ నేరాలపై శుక్రవారం ఎస్సై పి ప్రసాదరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ పీ ప్రసాదరావు మాట్లాడుతూ అపరచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ కు ఓటిపి చెప్పడం చెప్పడం చేయరాదని, లాటరీలు, డ్రా పలికిందని వచ్చిన ఫోన్లను నమ్మ రాదని అన్నారు, మీ గ్రామంలో అపరిచితు వ్యక్తులు సంచరిస్తే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని అన్నారు, 18 సంవత్సరాల్లోపు పిల్లలకు తల్లిదండ్రులు బైకులు ఇవ్వరాదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఎస్సై పి ప్రసాదరావు అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శివ, రమణ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యం లా గ్రామాలను తీర్చిదిద్దాలి

## : ఎండిఓ మహేష్



**రావికమతం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** గ్రామాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీల పారిశుధ్య సిబ్బంది సహకారాలు అందించాలని ఎండిఓ మహేష్ కోరారు. మండలంలో మేడివాడ గ్రామంలో శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ్య సిబ్బందికి పరిశుభ్ర గ్రామాలను తీర్చిదిద్దడంపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ వీధులలో చెత్త పోగులుగా వేయకుండా ఇళ్ల యజమానులను చైతన్య పరచాలన్నారు. ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేరు చేసి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు. తయారీ కేంద్రంలో ఉన్న చెత్తను వర్మీ కంపోస్ట్ గా మార్పు చేయాలని తెలిపారు. డ్రైనేజీలలో మురుగు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ ఎం సీతారామస్వామి పంచాయతీ కార్యదర్శి దారినాయుడు, సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి పొందని వారు ఫిర్యాదు చేయండి

## : తాసిల్దార్ అంబేద్కర్

**రావికమతం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత, సీఎం కిసాన్ పథకాలలో లబ్ధి పొందని వారు సచివాలయంలో ఫిర్యాదు చేయాలని తాసిల్దార్ అంబేద్కర్ శుక్రవారం కోరారు. ఈ కేవైసీ చేయించుకోకపోవడం, బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ కాకపోవడం, పట్టాదారు పాసు పుస్తకానికి ఆధార్



నెంబరు అనుసంధానం కాకపోవడం, తదితర కారణాలవలన రైతులు కు లబ్ధి చేకూరాదన్నారు. ఇటువంటివారు తక్షణం ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్ లు సంప్రదించి ఏ కారణం చేత అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందలేదు దానికి అవసరమైన ధ్రువీకరణాలు తో సచివాలయంలో దరఖాస్తు చేయాలని తెలిపారు.

# వచ్చే ఎన్నికల నాటికి పార్టీని పటిష్టం చేయండి

## : గుడివాడ అమర్నాథ్



**రావికమతం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికీ రావికమతం మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీని పటిష్టం చేయాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కోరారు. రావికమతం మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞత తెలిపేందుకు శుక్రవారం కంచిపాటి జగన్నాథరావు అమర్నాథ్ స్వగ్రహం మింది వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని కార్యకర్తల ఏకాభిప్రాయం మేరకు మండల పార్టీ అధ్యక్షుడుగా జగన్నాథ రావు ను నియమించమని చెప్పారు . ఇకనుంచి ప్రతిక్షణం జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం బాటలు వెయ్యాలని కోరారు. అనంతరం జగన్నాధ రావును మాజీమంత్రి అమర్నాథ్ సన్మానించారు.

# అల్లూరి జిల్లాలో ఉక్కుమనిషి ఐక్య యాత్ర




**అరకులోయ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఐక్య యాత్ర నిర్వహిస్తున్నట్టు విశాఖపట్నం మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వర రావు తెలిపారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్ఫూర్తి దాత సర్దార్ వల్లభ బాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్య యాత్ర నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.అల్లూరి జిల్లాలో ప్రధానంగా ఈ ఐక్య యాత్రను అరకులోయలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ యాత్ర అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభించి అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్,పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం వరకు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ,మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, విద్యార్థులు,అధ్యాపకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యనిర్వాహకులు,పుర ప్రముఖులు పాల్గొంటారని ఆయన చెప్పారు.దేశభక్తి, సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించి,ఈ వేడుకల్లో యువతను భాగస్వాములను చేస్తూ,ఐక్యత స్ఫూర్తి యాత్ర నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.భారత తొలి ఉప ప్రధాని,హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు.స్వాతంత్ర్య భారతదేశంలో 565 సంస్థలను విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభ భాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు.అత్యంత ధైర్యశాలి,రాజకీయ చతురత కలిగిన సర్దార్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని ఆయన చెప్పారు.దేశ వ్యాప్తంగా నెల రోజులపాటు ఐక్యతా మార్చ్ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వశాఖ మై భారత్ డిప్యూటీ డైరక్టర్ జి. మహేశ్వరరావు వెల్లడించారు. ఈ మేరకు అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న ఐక్య యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు, వై.విజయలక్ష్మి,ఇందిరాగాంధీ ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత ఆర్.లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపదకై శిక్షణ



కోటబొమ్మాళి, నవంబర్ 21, మేజర్‌న్యూస్: సూచించారు. థీమ్-5 "పచ్చని మరియు పరిశుభ్రమైన గ్రామాలు" కార్యక్రమం భాగంగా ఎం.పీ.డీ.వో కుప్పిలి ఫణీంద్ర కుమార్ మండల పరిధిలోని క్లాప్ మిత్రాలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌కు శుక్రవారం స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో క్లాప్ మిత్రాలుకు ఇండ్ల వద్ద తడి%-%పొడి చెత్త వేరు వేరుగా సేకరించే విధానం, చెత్తతో సంపద తయారీ కేంద్రాల్లో వాటిని వర్గీకరించే పద్ధతులు వివరించారు. అలాగే ఎస్.ఏ.డి.ఈ.పీ పిట్స్‌లో తడి చెత్త నుండి కంపోస్టు తయారీ, ఆ కంపోస్టును వర్మీ కంపోస్టుగా మార్చే ప్రక్రియ, పొడి చెత్తలోని ప్లాస్టిక్ మరియు ఇతర పునర్వినియోగ పదార్థాల విక్రయం ద్వారా ఆదాయం పొందే మార్గాలపై శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థినిల పొట్ట కొడుతున్న కొయ్యూరు కేజీబీవీ హాస్టల్

### - సరుకులు అమ్ముకుంటూ పట్టుబడిన కేజీబీవీ హాస్టల్ ప్రిన్సిపాల్ పరిమళ

కొయ్యూరు, నవంబర్ 21, మేజర్‌న్యూస్: ప్రభుత్వం గిరిజన వసతి గృహాలకు సరఫరా చేస్తున్నా సరుకులను సక్రమంగా పిల్లలకు పెట్టకపోగా, అక్రమంగా అమ్ముకోవడం దురదృష్టం. మండలంలోని రాజేంద్రపాలెం కస్తూరిబాయ్ హాస్టల్ ప్రిన్సిపాల్ విద్యార్థినిలకు సరఫరా చేస్తున్న సరుకులను ప్రైవేటుగా అమ్ముకుంటూ, స్థానిక వైఎస్ఆర్ నాయకులకు రెడ్ హ్యాండ్ పట్టు పడింది. సాల్ట్ ప్యాకెట్లు,గ్యాస్



బండలు, ఇతర సరుకులు స్థానికంగా కిరాణా షాపులకు అమ్ముకుంటున్నట్లు వైఎస్ఆర్పిపి నాయకులు చిన్నారావు నాయకులు గోకిరి చిన్న ఆరోపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం సాల్టు ప్యాకెట్లు ఇతర సరుకులు కిరాణాకొట్టకు సరఫరా చేస్తూ, స్థానిక వైఎస్ఆర్పిపి నాయకులకు రెడ్ హ్యాండ్ గా పట్టుబడింది. గతంలో ఇలాగే వసతి గృహానికి సరఫరా చేస్తూ సరుకులను ప్రైవేటుగా అమ్ముకున్నట్లు వైఎస్ఆర్పిపి నాయకులు ఆరోపిస్తున్నారు. వసతికి గృహాల సరుకులు ప్రైవేటుగా అమ్ముకుంటూ విద్యార్థుల పొట్ట కొడుతున్నారని కారణంగానే విద్యార్థులకు పౌష్టిక ఆహార లోపం కలుగుతుందని వైఎస్ఆర్పిపి నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై సంబంధిత మండల స్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని, ఉన్నతాధికారం దర్యాప్తు నిర్వహించి తగిన చర్య తీసుకోవాలని వైఎస్ఆర్పిపి నాయకులు గోకిరి చిన్న ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఈవిడిపై చాలా ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజులు క్రితమే ఐఏఎస్ ఆఫీసర్ వచ్చి తనిఖీ చేసిన సరే .. ఇంత నిర్లక్ష్య వైఖరి.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

శ్రీకాకుళం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం టౌన్ జబ్బా వీధికి చెందిన వారణాసి ప్రశాంత్ అనే వ్యక్తి తేదీ 20.11.2025 న మద్యం సేవించి బైక్ నడుపుతూ శ్రీకాకుళం ఏడు రోడ్డుల జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసుల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డాడు. ఈ కేసులో నిందితుడిని శుక్రవారం రెండవ తరగతి మెజిస్ట్రేట్ కె. శివరామకృష్ణ ముందు హాజరుపరచగా, ఆయన రెండు రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సీఐ రామారావు మాట్లాడుతూ: మద్యం తాగి వాహనం నడిపే వారికి జైలు శిక్ష తప్పదు అని వాహన చోదకులు తమ భద్రత కోసమే అలాంటి చర్యలకు దూరంగా ఉండాలి అని తెలిపారు.

# గుడ్ టచ్ బ్యాట్ టచ్ పై అవగాహన



పలాస, నవంబర్ 21, మేజర్‌న్యూస్: గుడ్ టచ్ బ్యాడ్ పై అవగాహన కార్యక్రమాన్ని పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం తాళభద్ర అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ గంగమ్మ శుక్రవారం నిర్వహించారు.కిశోరి వికాసం అనే పేరిట బాల బాలికలు 11 నుండి 15 సంవత్సరాల వయస్సు కలిగిన వారితో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బాల్యవివాహాలు వల్ల కలిగే అనర్థాలు,నష్టాలను వివరించారు.గుడ్ టచ్ బ్యాట్ టచ్ పై అవగాహన కల్పించారు.అలాగే ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎన్ శైలజ,ఎస్ శాంతి,రమాబాయి తో పాటు ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఇంటికి రెండుసార్లు బిల్లులు

### - ప్రభుత్వం నుంచి గట్టిగానే లాగిన తండ్రీ,కొడుకూ

నందిగాం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం పెద్ద లవునిపల్లి పంచాయతీ, చిన్న లవునిపల్లి గ్రామంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కేటాయించిన ఇంటి మీద ఒకే ఇంటి మీద రెండుసార్లు బిల్లులు చేసుకుని అనుచిత లబ్ధి పొందారు. 2013లో రెండుసార్లు, 2018లో మూడుసార్లు, అలాగే 2023లోనూ 2024లోనూ కూడా బిల్లులు చేసుకుని డబ్బులు చేసుకున్నారు. ఈ బిల్లులు అంబోడి



జోగారావు అనే వ్యక్తి మీద మంజూరు య్యాయి. ఇలా ప్రభుత్వాన్ని మోసం చేసి డబ్బులు చేసుకోగలగడానికి ప్రధాన కారణం.. అంబోడి జోగారావు కుమారుడు సచివాలయం ఉద్యోగి (వెల్ఫేర్ అసిస్టెంట్) కావడమే.. అప్పట్లో ఇతను నందిగాం సచివాలయంలో పనిచేసేవాడు. అలా.. సచివాలయంలో సాటి ఉద్యోగులతో చెప్పి, టీడీపీ ప్రభుత్వంలో బిల్లు అయిపోయిన ఇంటికి,వైసీపీ ప్రభుత్వంలోనూ మరోసారి బిల్లులు చేయిచుకో గలిగాడు. దాంతో తండ్రీ, కొడుకూ ఇద్దరు తప్పు చేసి, దోషులుగా తేలారు.

# కనకదుర్గమ్మ ను దర్శించుకున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు



బుచ్చయ్యపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్: రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు కొద్ది రోజుల క్రితం తన కుమారుడు పెళ్లి పనుల్లో బిజీ బిజీగా గడిపిన తర్వాత గురువారం అమరావతి లో తన కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. అనంతరం శుక్రవారం తెల్లవారుజామున విజయవాడ కనకదుర్గమ్మ ను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు ప్రత్యేకంగా పూజలు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఆయనతో పాటు బుచ్చయ్యపేట మండల విలేకరుల రామలింగేశ్వరరావు, రామకోటి, శ్రీను, వేణు, పోలిబాబు, నాగేశ్వరరావు తదితరులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# స్వచ్ఛ గ్రామాలతోనే ఆరోగ్యవంతమైన సమాజం



మెళియాపుట్టి, నవంబర్ 21, మేజర్‌న్యూస్: మెళియాపుట్టి మండలంలోని నడసంద్ర గ్రామం లో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ క్లాప్ క్లాప్ మిత్రలకు కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పిఐసిఎస్ అధ్యక్షుడు. సలాన మోహనరావు మాట్లాడుతూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో క్లాప్ మిత్రల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. స్వచ్ఛ గ్రామాలు నిర్మితమైతేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్టమైన లక్ష్యంతో పనిచేస్తున్నాయని గ్రామాలను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు అంతా కలిసి పనిచేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధించాలంటే అందరి సహకారం అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో, డి డి ఓ. అలివేలు మంగమ్మ, ఎంపీడీవో పి .నరసింహ ప్రసాద్, ఉపాధి ఏపీఓ రవి, డిప్యూటీ ఎంపీడీవో. రామకృష్ణ,మండల టిడిపి అధ్యక్షుడు సంబాల వెంకటరావు, టిడిపి నాయకులు బైర్సింగ్ దినకర్, భాస్కర్ గౌడ్, బసవ పరమేశ్వర రెడ్డి ,అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి వైసీపీ కట్టుబడి ఉంది

### - ఆశీలమెట్ట కార్యాలయంలో మత్స్యకారుల దినోత్సవం

### - మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖ సిటీ, నవంబర్ 21, మేజర్‌న్యూస్: మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి వైసీపీ కట్టుబడి ఉందని వైసిపి నాయకులు, విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలోనే మత్స్యకారులకు న్యాయం జరిగిందని చెప్పారు.కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి తిలోదకాలిచ్చి పబ్బం గడుపుతుందని ఆరోపించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం జిల్లా గనగల్ల రామరాజు, జిల్లా యువత విభాగం ఉపాధ్యక్షుడు ఆనంద్, రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ లంక రమణ ఆధ్వర్యంలో మత్స్యకారుల దినోత్సవం జరిగింది. శుక్రవారం కొంతమంది మత్స్యకారుల కలిసి వాసుపల్లి గణేష్ కుమార్ కి చేపలు బహుమతిగా అందజేశారు. అలాగే 31వ అధ్యక్షులు బాపు ఆనంద్, జిల్లా అధ్యక్షుడు దొడ్డి రామానంద్ ఆధ్వర్యంలో ఒక పోస్టర్ ను వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం మత్స్యకారులను అసలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తీర ప్రాంతాల్లో కెమికల్ ఫ్యాక్టరీలు చేస్తున్న నష్టానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. సముద్రంలో ఉపయోగించే బోట్లకు డీజిల్ సబ్సిడీ లీటర్కు రూ9 రూపాయలు ఇస్తున్నారని, దానిని 20 రూపాయలకు పెంచాలని చెప్పారు. మినీ జెట్టీలు కట్టించి తుఫానులు వచ్చే సమయంలో ముందుగా వేటకు వెళ్లిన మత్స్యకారులను కాపాడాలని డిమాండ్ చేశారుని. వైసిపి ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులకు ఏ సమస్య వచ్చినా అప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. కానీ నేటి కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పనిచేస్తుందని విమర్శించారు. అసలు ప్రభుత్వం ఉందా లేదా అని ప్రశ్నించారు. వైసీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, వైసీపీ శ్రేణులు కార్యకర్తలు మహిళా నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం మంజూరు కోసం ఈనెల 30 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి

**బుచ్చయ్యపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం మంజూరు కోసం అర్హత కలిగిన లబ్ధిదారులు ఈనెల 30 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు గురువారం తెలిపారు.అర్హత కలిగిన లబ్ధిదారులు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాలలో ఆధార్,రైస్ కార్డుతో దరఖాస్తు సమర్పించాలన్నారు. రాష్ట్రంలో అర్బన్,రూరల్ హౌసింగ్ స్కీంలలో మూడు కేటగిరీల విభాగాలలో ఇల్లు మంజూరు చేస్తామన్నారు.స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తామన్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలి

**– ఉద్యోగుల గ్రీవెన్స్ 13 అర్జీలు**

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ మండలల నుండి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారుల ను ఆదేశించారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ లో పంచాయతీ రాజ్ శాఖ వి -9, రెవిన్యూ శాఖ వి - 3, మొత్తం 13 మంది ఉద్యోగులు వారి సమస్యలపై కలెక్టర్ కు అర్జీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సమన్వయ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.సుబ్బలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రబీ పంటలపై రైతులకు శిక్షణా కార్యక్రమం

**కోటబొమ్మాళి, నవంబరు 21, మేజర్‌న్యూస్:** మండలం చిట్టివలస గ్రామంలో ఆత్మ పథకంలో భాగంగా,శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం రబీ 2025 – 26 సీజన్ లో రబీ పంటలపై మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అపరాలు, వేరుసెనగ మరియు మొక్కజొన్న పంటలలో కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం & పురుగు, తెగులు యాజమాన్యం గురించి వివరముగా రైతులకు తెలియ పరిచి, రైతుల యొక్క సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కారం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టెక్కలి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు (ADA) కె. జగన్ మోహన్ రావు, కృషి విజ్ఞాన కేంద్రం, ఆముదాలవలస శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై సురేష్ , స్థానిక మండల వ్యవసాయాధికారి ఎస్ . గోవింద రావు, వి ఎ ఎ సత్య రాజ్, వి ఎ ఎ శ్రావణి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామం పరి శుభ్రంగా ఉంచుదాం ప్రజల ఆరోగ్యాలను కాపాడుదాం



**అచ్చుతాపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** గ్రామాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీల పారిశుధ్య సిబ్బంది సహకారాలు అందించాలని ఎండిఓ చిన్నరావు కోరారు. మండలంలో మాటూరు గ్రామంలో శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ్య సిబ్బందికి పరిశుభ్ర గ్రామాలను తీర్చిదిద్దడంపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ వీధులలో చెత్త పోగులుగా వేయకుండా ఇళ్ల యజమానులను చైతన్య పరచాలన్నారు. ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేరు చేసి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు. తయారీ కేంద్రంలో ఉన్న చెత్తను వర్మీ కంపోస్ట్ గా మార్చు చేయాలని తెలిపారు. డ్రైనేజీలలో మురుగు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ ఎం బాబురావు పంచాయతీ కార్యదర్శి షేక్ శ్రీనివాసరావు, సూపర్ సర్పంచ్ రమేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులను ఘనంగా సత్కరించిన సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ రామారావు



**బుచ్చయ్యపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం అర్చకులు దొంతుకుర్తి సన్యాసిరావు శర్మకు ఘన సత్కారం లభించింది. ఇటీవల కార్తీక మాసోత్సవాలు ముగిసిన సందర్భంగా దిబ్బిడి, బుచ్చయ్యపేట గ్రామాల్లో ఉన్న పలు ఆలయాల్లో అర్చకులను శుక్రవారం దిబ్బిడి శివాలయంలో గ్రామ ప్రజా ప్రతినిధుల సమక్షంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూడి రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మికతకు కృషి చేస్తూ ఆలయ ఆచార సాంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షిస్తున్న అర్చకుల సేవలు ఎనలేనివని సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ పూడి రామారావు అన్నారు. బుచ్చెయ్యపేటలో విజయ దుర్గాదేవి ఆలయ అర్చకులు నేరెళ్ల నాగ నరసింహా శర్మ,స్థానిక శేషాద్రి కొండపై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు మధు ప్రకాష్, దిబ్బిడి మాణిక్యాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు దొంతుకుర్తి సన్యాసిరావు శర్మ లను సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ పూడి రామారావు సుజాత పుణ్య దంపతులు, బుచ్చెయ్యపేట సర్పంచ్ సుంకర లక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షుడు దొంకిన అప్పలనాయుడు, దిబ్బిడి ఉప సర్పంచ్ అద్దిపల్లి రామారావుతో కలిసి ఘనంగా సత్కరించగా అర్చకులు వేద పండిత ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకొని మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. ఆధ్యాత్మికత సాధనయే మోక్షానికి మార్గం అన్నారు. ప్రజలలో చైతన్యం పెంచడానికి గ్రామాల్లో ఆధ్యాత్మిక సదస్సులు, ప్రవచనాలు, భజనలు, యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దిపల్లి సన్యాసిరావు, వీఆర్పీ నాయుడు, బంటు నాయుడు, వియ్యపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ పై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశం



**నర్సీపట్నం, నవంబర్ 21, మేజర్ న్యూస్:** వచ్చేనెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కారం అయ్యేలా ఇప్పటినుండే చర్యలు చేపట్టాలని నర్సీపట్నం అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిత్ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన పోలీసు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. లోక్ అదాలత్ లో పెండింగ్ కేసులను అత్యధికంగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఇప్పటినుండే ఇరువర్గాల కక్షిదారులను సంప్రదించి కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు.

## పాత కొండెంపూడిలో విశాఖ డెయిరీ పాలకేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం



**బుచ్చయ్యపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో పాత కొండెంపూడిలో రూ.6 లక్షలు నిధులతో నిర్మించనున్న పాలకేంద్రం భవనానికి విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు సంక్షేమమే విశాఖ డెయిరీ ధ్యేయం అని అన్నారు. విశాఖ డెయిరీకి నాణ్యమైన పాలును సరఫరా చేసి డెయిరీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు మద్దతు దర ఇవ్వడంతో పాటు, సభ్య రైతుల కుటుంబాలకు విద్య,ఉద్యోగ, వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.దివంగత డెయిరీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసీరావు స్ఫూర్తితో వారి కుమారుడు చైర్మన్ ఆనందకుమార్ ఆధ్వర్యంలో గ్రామాల్లో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విశాఖ డెయిరీ అభివృద్ధికి పాడి రైతులు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆది సత్తిబాబు, పాల సంఘం అధ్యక్షులు దొండా రాజు, దొండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు



**పలాస, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి కోసంగిపురం వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాలను శుక్రవారం టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ హరి తో కలిసి మున్సిపల్ కమిషనర్ ఇ. శ్రీనివాసులు పరిశీలించారు.గృహ సముదాయం లో మౌలిక సదుపాయాలు కల్పనకు అనగా రోడ్లు,కాలువలు, వీధిలైట్లు,మంచినీటి సరఫరా మొదలగు విషయంల పై మున్సిపల్ కమిషనర్ టిడ్కో సిబ్బందితో కలిసి చర్చించారు.మౌలిక సదుపాయాలు పూర్తి చేయడానికి తీసుకొనవలసిన అంశాలను పై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు,టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ హరి,టిడ్కో అసిస్టెంట్ ఇంజనీర్ రమణ,మున్సిపల్ ఆర్ ఐ అమర్,సి ఎల్ టి సి జగన్,సి ఎం ఎం మోహన్ మరియు సచివాలయం టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి కై వినతులు సమర్పించిన కార్పొరేటర్ ప్రియాంక



మధురవాడ, నవంబర్ 21, మేజర్‌న్యూస్: విశాఖ జీవియంసి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక పాల్గొన్నారు. 6వ వార్డులో ఉన్న సమస్యలపై ఆమె మాట్లాడారు. కే2 కోలనీ లో 30 వేలకి పైగా జనాభా నివశిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వలన గర్భిణీలు పిల్లలు రేషన్ కి 15 కి.మీ ప్రయాణం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం నిర్మాణం చేపట్టాలని, అలాగే శుభకార్యాలు జరుపుకునే విధంగా కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని. 2) కొమ్మాది గ్రామంలో 38వ సచివాలయం పెండింగ్ లో ఉన్న 100 అడుగుల బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని. 3)38వ సచివాలయంలో తప్పులు పెరిగిపోయాయి వాటిని తొలిగించి ప్రజా సౌకర్యార్థం పార్కు తో పాటు ఓపెన్ థీమ్ నిర్మించాలని యస్సి కోలనీ అనుకొని ఉన్న సర్వే నెం 159/1 లో గత 30 సం నుంచి పాకలు వేసుకొని దళితులు జీవనం కొనసాగిస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు పట్టాలు భుజాలు చేయాలని కోరారు. 4) 38వ వార్డు అమరావతి కోలనీ కే2, కే3 ఉన్న ఇళ్ళు కు ఇంటి పన్నులు వేయించి సంపూర్ణ హక్కు కల్పించాలని, ప్రభుత్వం కెటాయించిన ఇళ్ళు పైన ట్యాంక్ లు ఎప్పటికప్పుడు నాచు పట్టడం వలన మంచి నీరు కలుషితం అవుతుంది కనుక శుభ్రమైన నీరు వచ్చే మార్గంలో బహిరంగ కోళాయిలు ఏర్పాటు చేయాలని, 5) కొమ్మాది రెవళ్ళపాలెం బక్కన్న పాలెం గ్రామాల్లో రైతులు పేరు మీద ఉన్న భూములు ప్రభుత్వం తీసుకొని హుదూద్ తుఫాన్ సమయంలో వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలెదు. ప్రభుత్వం వారికి భూములు కేటాయించి గృహములు నిర్మించి ఉన్నారు. కానీ ఇప్పటి వరకూ అక్కడి రైతులకు గాని ఏ లబ్ధిదారులకు గాని ఆ ఇళ్ళు ను కేటాయించక పోవడం వలన ఆ గృహములు శిథిలావస్థకు చేరుకున్నాయి. రైతులకు నష్ట పరిహారం క్రింద ఆ గృహములు ఇప్పించాలని మేయర్ కి జీవియంసి గ్రేటర్ విశాఖ కమిషనర్ కి కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక వినతులు సమర్పించి విజ్ఞప్తి చేసారు.ఆమె వినతులు స్వీకరించిన మేయర్ - జీవియంసి కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారని ఆమె తెలిపారు.

# అక్షర ఆంధ్ర కార్యక్రమంలో వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం




ఆనందపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం "అక్షర ఆంధ్ర" కార్యక్రమం క్రింద వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 225 మంది వాలంటీర్ టీచర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు.గ్రామాల్లో అక్షరాస్యత పెంపుదల లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమం ప్రకారం, శిక్షణ పొందిన ప్రతి వాలంటీర్ టీచర్ తమ గ్రామంలోని 10 మంది చదువులేని పెద్దలకు, 100 రోజుల పాటు, ప్రతిరోజూ ఒక గంట చొప్పున చదువు నేర్పాల్సి ఉంటుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎండీఓ అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగం నుండి ఏడిచిన్ని కృష్ణ , డీఆర్‌డీఏ నుండి హెచ్‌డీ ఏపీఎం వెంకటలక్ష్మి, ఎండీఓ కార్యాలయం నుండి ఏఓ గారు, ఏపీఎం ఎస్తేరు రాణి పాల్గొని వాలంటీర్ టీచర్లను అభినందించారు.అక్షరాస్యత సాధనలో వాలంటీర్ల పాత్ర కీలకమని, గ్రామస్థాయిలో విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ప్రథమ సంవత్సర విద్యార్థుల ఆహ్వాన వేడుకలు




విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 21, మేజర్‌న్యూస్: మనిషిగా పుట్టిన వ్యక్తి మానవతా విలువలతో బ్రతకాలని, మానవులను హీనంగా చూస్తున్న ఈ సమాజంలో మనిషి మనీషి గా బ్రతకడం అద్వితీయం అని తెలుగు శాఖ అధిపతి జె అప్పారావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనియాడారు.ఎంతో మంది గొప్ప గొప్ప వ్యక్తులు తమ జీవితాలను ప్రజలకోసం త్యాగం చేశారని వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి, జీవితంలో ప్రేమ, దయ,కరుణ, జాలి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే తెలుగు శాఖలో ఉన్న ఆచార్యులు గొప్పవారని తెలియజేశారు. తెలుగు శాఖ చాలా గొప్పదని , భారతదేశంలో అత్యధిక జె ఆర్ ఆఫ్ నెట్ లు సాధించిన ఏకైక శాఖ ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు శాఖ అన్నారు. గురువుల గొప్పతనాన్ని తెలియజేశారు. స్టాటిస్టిక్స్ శాఖాధిపతి ఆచార్య మునిస్వామి గారు మాట్లాడుతూ మానవ జీవితంలో విద్య చాలా ప్రముఖమైనదని ,విద్య అమృత తుల్యమైంది అని, ప్రతి మనిషీ విలువైనవారే న , ఎవరి విలువ వారిదని. వ్యక్తుల విలువను పెంచుకోవడం కోసం జ్ఞాన సముపార్జన చేయాలని తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులను పూజించాలని అన్నారు,అదేవిధంగా సాంకేతిక విద్యా పరిజ్ఞానం కోసం చక్కగా విద్యార్థులకు వివరించారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య అడ్డాడ నరసింహారావుమాట్లాడుతూ ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఉన్నతమైన విలువలకు నిలయం అని, తెలుగు శాఖ విద్యార్థులు ఆ విలువలను నిలుపుతున్నారని కొనియాడారు.తెలుగు శాఖ విద్యార్థుల చక్కని వస్త్ర ధారణను చూసి తెలుగు కట్టుబాట్లు ముందుకు నడిపిస్తున్నారని, తెలుగు భాషను అజరామరంగా కంటికి వెలుగులా కాపాడుతున్నారని, మున్ముందు తెలుగు కాపాడాలని అదీ ఆంధ్రుల అందరి బాధ్యతని తెలియజేశారు.సమాజంలో జీవిస్తున్న మనం సమాజం కోసం కూడా వృద్ధి చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఆచార్య పి అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు శాఖలో చదువుకున్న విద్యార్థులు జె ఆర్ ఆఫ్, నెట్ లు సాధిస్తున్నారని తెలుగు శాఖను కొనియాడారు.. మనిషి సంకల్పంతో ఉంటే దేనిని అయినా సాధించగలమని కొనియాడారు.డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ చదువుకున్న వ్యక్తులకు మంచి చెడులు తెలుస్తాయని, పురాణాలు కూడా ఇవే చెబుతున్నాయి అని ఉదాహరణలతో వివరించారు. డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ తెలుగు శాఖకు ఎక్కడెక్కడ నుండో వచ్చి చదువుకుంటున్నారని, దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ జీవితంలో గమ్యం ఏర్పాటు చేసుకోవాలని, దానికొరకు ఎంత వరకు శ్రమించాలో అంత శ్రమించాలని, పెద్దలనుండి మంచి విషయాలను గ్రహించాలనీ అన్నారు. డాక్టర్ దాసు మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యత రోజు రోజుకు తగ్గుతుందని అన్నారు. డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ గ్రంథాలయం సద్వినియోగం పరుచుకోవాలని తెలియజేశారు. డాక్టర్ గిరీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సమయపాలన అవసరమని, దానిని సద్వినియోగం చేయాలని అన్నారు. డాక్టర్ శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తెలియజేశారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య గజ్జా యోహాను బాబు మాట్లాడుతూ తెలుగు శాఖ గొప్పదని, భారతదేశంలో ఉన్నటువంటి ఏ శాఖ అయినా కూడా తెలుగు శాఖను చూసి గర్విస్తుందని తెలియజేశారు. బహు గ్రంథకర్త ఆచార్య వెలమల సిమ్మన్న గారు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు విద్యలకు నిలయమని అన్నారు .అంతే కాకుండా అంతర్జాతీయ విశ్వ విద్యాలయం ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు అని అన్నారు.ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు శతాబ్ది ఉత్సవాలు చేసుకోబోతుంది ఆ అవకాశాన్ని మీరులి వినియోగించుకుని, బాగా చదువుకుని మంచి విద్యార్థులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించండన్నారు . తెలుగు సాహిత్యానికి ఒరబడులు దిద్ది, సాహిత్యం, భాష, భాషా శాస్త్రం ,వ్యాకరణం మొదలైన విషయాలకు తెలుగు శాఖ మూలం అని, తెలుగు శాఖలో రాసిన అనేక గ్రంథాలు అందరికీ ప్రామాణికమని అన్నారు.ఈ సభలో చందు ,వాణిశ్రీ మొదలైన వారు మాట్లాడారు. విద్యార్థులు పరిశోధకులు పాల్గొని విజయవంతం చేశారు.

# రేపు రన్ ఫర్ అంబేద్కర్




విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 23 ఆదివారం విశాఖ బీచ్ రోడ్డు కాళీమాత విగ్రహం నుండి వైఎంసిఏ విగ్రహం వరకు రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి సిద్ధార్థ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వైజాగ్ బీచ్ రోడ్లో రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ ఏడాది 11 వ రన్ అంబేద్కర్ కార్యక్రమం నవంబర్ 23 ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రతిష్ఠాత్మక వైజాగ్ బీచ్ రోడ్ లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ఆనాటి రాజ్యాంగ సభకు అందించిన రోజున దేశం రాజ్యాంగ దినోత్సవం జరుపుతుందని ఈ సందర్భంగా భారత రాజ్యాంగం లక్ష్యాలను ప్రజలలో అవగాహన కల్పించే దిశగా ఈ రన్ నిర్వహణ జరుగుతుందని నిర్వాహక రవి సిద్ధార్థ తెలియజేశారు. ఈ సందర్భంగా ఈరోజు విశాఖ పబ్లిక్ లైబ్రరీలో ప్రెస్ మీట్ నిర్వహించి విశాఖ ప్రజలందరూ పాల్గొనేలా పిలుపునివ్వడం జరిగింది

# ప్రపంచ మత్స్యకార దినోత్స వం



విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 21, మేజర్‌న్యూస్: ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా మెరీన్ లివింగ్ రిసోర్స్ డిపార్ట్మెంట్, అవంతి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సంయుక్తంగా ఒక్కరోజు వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.వై. కె రవికుమార్ మేనేజింగ్ డైరెక్టర్ వైశాకి మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ హాజరయ్యారు. ప్రొఫెసర్ కె. రమేష్ బాబు హెచ్. ఓ. డి, ప్రొఫెసర్ పి. ఏడుకొండలు, ప్రొఫెసర్ ఏ. కే. రెడ్డి, డాక్టర్ కె ఫణి ప్రకాష్, ఇతర టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకార దినో త్సవం ప్రాముఖ్యతను, జీవరాశులను పరిరక్షించాలి, జీవనోపాధి, ప్రాణధారణ, పోషక భద్రతకు పునాది జీవన రక్షణ గురించి విద్యార్థులకు వివరించారు.

# ఘనంగా పోలిపాడ్యమి వేడుకలు



బుచ్చయ్యపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్: మండలంలో పోలి పాడ్యమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామున పలు గ్రామాల్లోని నదీ తీరాలు, చెరువులు, కాలువలు వద్ద భక్తులు దీపాలు వెలిగించి వదిలారు. వడ్డాదిలోని పెద్దేరు, విజయరామరాజుపేటలో బొడ్డేరు, తాచేరు నదులలోనూ, మండలంలోని వివిధ గ్రామాల్లోని చెరువులు, కాలువలలో భక్తులు దీపాలు వెలిగించి నదుల్లో విడిచిపెట్టారు. వడ్డాదిలోని పెద్దేరు నదీ తీరం భక్తులతో సందడిగా మారింది.దీపాలు దేదీప్యమానంగా వెలిగాయి.అనంతరం భక్తులు శివాలయాలలో పూజలు చేశారు.వడ్డాదిలోని రామలింగేశ్వర స్వామి,భ్రమరాంబికా మల్లికార్జున స్వామి, స్వయంభు పద్మ లింగేశ్వర స్వామి, బంగారుమెట్టలోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి,పి భీమవరం, దిబ్బిడి, విజయరామరాజుపేట,రాజాం,సీతయ్యపేట శివాలయాలలో భక్తులు పోలి పాడ్యమి పూజలు నిర్వహించారు.గత నెల 22న ప్రారంభమైన కార్తీక మాస ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి.నెలరోజుల పాటు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పెందుర్తి పోలీసులు కార్డన్ అండ్ సర్చ్..!

- రాధిచెరువు (జేఎన్ఎన్యూఆర్ఎం) కాలనీ లో ఆకస్మిక తనిఖీలు
- సరైన పత్రాలు లేని 12 వాహనాలు,కారు సీజ్
- బెల్ట్ నిర్వహిస్తున్న వ్యక్తి నుండి 21 బొటల్స్ స్వాధీనం..అరెస్ట్..!
- ముగ్గురు రౌడీ షీటర్ల ఇళ్ళు పై తనిఖీలు





**పెందుర్తి, నవంబర్ 21, మేజర్న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పెందుర్తి సీఐ కె.వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 05:30 గంటల నుండి సుమారు రెండు గంటల పాటు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ రాధిచెరువు (జేఎన్ఎన్యూఆర్ఎమ్) కాలనీ లో నిర్వహించారు.ఈ పోలీసు ఆపరేషన్ భాగంగా సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలు,ఒక కారు స్వాధీనం చేసుకుని,తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.అదేవిధంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని గుర్తించి పట్టుకున్నారు.అక్రమ బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తి నుండి నుండి 180 ఎంఎల్ మద్యం సీసాలు -21 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని సంబంధిత నిందితుడు పై కేసు నమోదు చేశారు.అలాగే ఈ కార్డన్ అండ్ సర్చ్ లో ముగ్గురు రౌడీ షీటర్ల ఇళ్ళ పై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.దీనితో ఒక్కసారిగా రౌడీ షీటర్లు హడల్ పోయారు. ఆ సాంఘిక కార్యకలాపాలు ఎవరైనా పలు పడిన చట్ట విరుద్ధంగా పనులు చేసిన ఉపేక్షించేది లేదని సీఐ సతీష్ హెచ్చరించారు.

# రేపటి నుంచి అకౌంట్లలోకి గూగుల్ పరిహారం

### భూములిచ్చిన రైతులను ప్రలోభపెట్టే దళారులపై గంటా సీరియస్



**విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్న్యూస్:** తర్లువాడలోని గూగుల్ డేటా సెంటర్ కోసం సేకరించిన భూములకు ఎక్కువ ధర ఇస్తానని రైతులను తప్పుదోవ పట్టిస్తున్న దళారుల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. గురువారం సర్క్యూట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ తో కలిసి రైతులతో ఆయన సమావేశమయ్యారు. రైతుల అభ్యర్థన మేరకు ఎకరాకు నిర్ణయించిన రూ.17 లక్షల ధరను ప్రభుత్వం రూ.20 లక్షలకు పెంచిందని.. అదే సమయంలో ఎకరానికి 20 సెంట్లు చొప్పున తర్లువాడ పరిసరాల్లో భూమి కూడా ఇస్తామని ప్రభుత్వం జీఓ ఇచ్చిందన్నారు. రికార్డుల్లో లేని ఆక్రమణదారులకు ఎకరానికి రూ.8.5 లక్షల చొప్పున నిర్ణయించిన ధరను రూ.10 లక్షలు చేశారని తెలిపారు. శనివారం నుంచి పరిహారాన్ని నేరుగా రైతుల అకౌంట్లలోకి జమ చేయనున్నట్టు ప్రకటించారు. రైతులు మాట్లాడుతూ కొందరు దళారులు తమ వద్దకు వచ్చి రెండు ఎకరాలకు 55 సెంట్లు అభివృద్ధి చేసిన భూమి సహా రూ. 1.15 కోట్ల నగదు కూడా ఇస్తామని రెండు, మూడు రోజులుగా సమావేశాలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనికి అంగీకరించే రైతులకు ఒక్క రోజులోనే 50 శాతం సొమ్మును అకౌంట్లలో జమ చేస్తామని నమ్మబలుకుతున్నారని పేర్కొన్నారు. మాయ మాటలు చెప్పి కొందరు రైతులను వెంట తిప్పుకుంటున్నారని, ఒక పక్క ప్రభుత్వం భూమి సేకరించగా.. అదే భూమిని అమ్మాలని ఒత్తిడి తెస్తున్న ఆ దళారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో తమకు తెలీకుండా తమ పేర్లతో కోర్టులో కేసులు వేశారని కూడా రైతులు గుర్తు చేశారు. ఈ ఉదంతంపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆర్డీఓ సంగీత్ మాథుర్ చెప్పగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆ దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆనందపురం సీఐ వాసు నాయుడిని గంటా ఆదేశించారు. పరిహారంతో పాటు ఇళ్ల నిర్మాణం కోసం ఇస్తామన్న 3 సెంట్ల ప్రభుత్వ స్థల విస్తీర్ణాన్ని 5 సెంట్లకు పెంచాలని.. గతంలో స్కిల్ డెవలప్మెంట్ భవనానికి, స్కూల్ కు భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆమోదయోగ్యమైన రైతుల కోరికలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తానని గంటా హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్డీఓ సంగీత్ మాథుర్, ఎమ్మార్వో శ్రీనిబాబు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, మాజీ సర్పంచ్ లు మజ్జి వెంకట్రావు, బాలి అయ్యప్ప, తాట్రాజు అప్పారావు, బంకు రాజు, మజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు, శాంతి స్వరూప్ భట్నాగర్ జయంతి

### - ఏ యూ పూర్వ ప్రొఫెసర్



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 21, మేజర్న్యూస్:** రాజ్యసభ సభ్యులు, అవార్డు గ్రహీత, అంతర్జాతీయ భౌతిక శాస్త్ర నిపుణులు స్వర్గీయ ప్రొఫెసర్ బర్రి రామచంద్ర రావు (బిఆర్ రావు ) 103 వ శాంతి స్వరూప్ భట్నాగర్ జయంతిఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆవరణలో ఆచార్య బిఆర్ రావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏయూ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, మాజీ ఉపకులపతి ఆచార్యఎస్ వి సుధాకర్ , మాజీ రెక్టర్, విభాగాధిపతి ఆచార్య సమతా మాట్లాడుతూ ఆచార్య బి.ఆర్ రావు విశాఖ జిల్లా ఎలమంచిలి లో నిరుపేద మత్స్యకార కుటుంబంలో జన్మించినప్పటికీ నిరక్షరాస్యత తో రాజ్యమేలుతున్న రోజులలో అనేక కష్ట నష్టాలు ఎదుర్కొని విశాఖ ఏవియన్కాలేజీలో బిఎస్సీ డిగ్రీ చదువుకొని, తదుపరి క్లిష్టమైన ఆంధ్ర యూనివర్సిటీలో భౌతిక శాస్త్రంలో విద్యనభ్యసించి అక్కడే పరిశోధకుడుగా సమర్ధవంతమైన విషయ పరిజ్ఞానం తో ఆచార్యుడిగా ఆంధ్ర యూనివర్సిటీలో ప్రవేశించి తదుపరి రేడియో ఫిజిక్స్ స్పిస్ ఫిటిక్సీ తదితర విషయాలలో అనితర సాధ్యమైన పరిశోధనలు గావించి అనేక అవార్డులు సాధించడం జరిగింది. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా సేవలందిస్తూ, ఆంధ్ర యూనివర్సిటీలో ఆరు రోజులలో మొట్టమొదటి కంప్యూటర్ సెంటర్, ల్యాబ్ లను ఏర్పాటు చేసిన వ్యక్తి, యుజిసి వైస్ చైర్మన్ గా అవకాశం రావడంతో ఢిల్లీ వెళ్లడం జరిగింది, తదుపరి తన విశేష ప్రతిభతో అనేక పరిశోధనలతో ప్రపంచస్థాయి లో అత్యుత్తమ భౌతిక శాస్త్రవేత్తల్లో ఒకరు గా నిలిచారు. ఈ సందర్భంలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కు రెండుసార్లు అధ్యక్షత వహించారు. అదేవిధంగా సౌత్ ఇండియాలో మొట్టమొదటి సారిగా శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీతగా నిలిచారు. ఇప్పటివరకు ఈ అవార్డు సౌత్ ఇండియాలో ఇంతవరకు ఎవరికీ రాలేదు. ఈయన యొక్క విశేష ప్రతిభను గుర్తించి నాడు భారత దేశ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ దేశానికి సైంటిఫిక్ అడ్వైజర్ గా నియమించి తదుపరి 1982 లో రాజ్యసభ సభ్యుడు గా అవకాశం ఇవ్వడం జరిగింది. తరువాత రాజీవ్ గాంధీ హయంలో సైంటిఫిక్ అడ్వైజర్ ముఖ్య భూమిక వహించడం జరిగింది, ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఆచార్య బర్రి రామచంద్ర రావు గల్లి స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు ప్రపంచ మేధావులతో పోటీపడి, ఈనాటి భౌతిక శాస్త్ర పరిశోదనలకు అధ్యుడిగా నిలిచారు. ఈ సందర్భంలో ఆయన మేధాశక్తికి ప్రతి ఒక్కరూ గుర్తించే విధంగా ఆంధ్ర యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది, అదేవిధంగా యాదృచ్చికంగా ఆయన జయంతి నాడీ ప్రపంచ మత్స్యకారి దినోత్సవం కూడా జరుపుకోవడం జరుగుతుంది.

### రెవెన్యూలో అభ్యంతరాల పరిష్కారానికి

# రెండేళ్ల గడువు



**విశాఖసిటీ, నవంబర్ 21, మేజర్న్యూస్:** విశాఖలో శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు ప్రైవేటు స్థలాల వివాదాలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు భూ సంబంధిత రెవెన్యూ పరమైన సమస్యలపై రైతుల నుంచి వచ్చే అభ్యంతరాల పరిష్కారానికి రెండేళ్ల గడువు అవసరమని, ఆ మేరకు చట్టపరమైన నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వానికి నివేదిస్తామని రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు తెలిపారు. సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజులతో కలిసి శుక్రవారం విశాఖపట్టణంలో పర్యటించిన ఆయన కలెక్టరేట్ వీసీ హాలులో విలేకరులతో మాట్లాడారు. సమగ్ర భూ రీసర్వే అంశంపై అధికారులతో చర్చించిన అంశాలు, కమిటీ చేసిన ప్రతిపాదనల గురించి వివరించారు. రీ-సర్వే లేదా ఇతర రెవెన్యూ పరమైన అంశాల్లో రైతులు చేసే అభ్యంతరాల పరిష్కారానికి తహశీల్దార్ స్థాయిలో ఉన్న ఏడాది కాలం పరిమితిని, మరొక ఏడాది పాటు అనగా రెండు సంవత్సరాలకు పెంచాలని సూచిస్తూ కమిటీ ప్రతిపాదించిందన్నారు. ఏడాది కాల పరిమితి దాటిపోతే రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి ఉందని, దీనివల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కావున అభ్యంతరాల పరిష్కార గడువును పెంచాలని ప్రతిపాదించినట్లు స్పష్టం చేశారు. సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి ఆచరణలో పెట్టేందుకు చర్యలు తీసుకొనేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రయివేటు భూముల వివాదాల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అధికారాలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ రాలేదని త్వరితగతిన అమల్లోకి వచ్చేలా ఉన్నతాధికారులతో చర్చిస్తామని ఛైర్మన్ పేర్కొన్నారు.

**6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయింది...**2,093 గ్రామాల్లో కొనసాగుతోంది డైరెక్టర్ విలేకరుల అడిగిన ప్రశ్నలకు బదులుగా రీసర్వేకు సంబంధించిన వివరాలను సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ వివరించారు. ఇప్పటి వరకు 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, అక్కడ సుమారు 7 లక్షల వరకు అభ్యంతరాలు వచ్చాయని, అందులో మూడు లక్షల వరకు సంక్లిష్టమైనవని.. జాయింట్ ఎల్.పి.ఎం., నాలుగు లక్షల వరకు పరిష్కరించడానికి వీలుగా ఉన్నవని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రెండు లక్ష్యల అభ్యంతరాలను పరిష్కరించామని, మిగిలిన రెండు లక్షల అభ్యంతరాలకు 2025, డిసెంబర్ 31లోగా పరిష్కారం చూపుతామని చెప్పారు. 4,400 ఫిర్యాదులు కోర్టుల పరిధిలో ఉన్నాయన్నారు. మూడో విడతలో భాగంగా 2025, జనవరి 20వ తేదీ నుంచి 2,093 గ్రామాల్లో రీ-సర్వే మొదలు పెట్టామని, 628 పైలెట్ గ్రామాలను తీసుకున్నామని చెప్పారు. ఫేజ్ -2లో 740 గ్రామాలు, ఫేజ్-3లో 720 గ్రామాలను ఎంపిక చేశామని వివరించారు. మిగిలిన మరొక 7,200 గ్రామాల్లో కూడా రీసర్వేను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. 2027, డిసెంబర్ 31 నాటికి అన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తి చేస్తాం. గ్రామీణంలో స్వామిత్వ ద్వారా, పట్టణాల పరిధిలో నక్ష ద్వారా సర్వే ప్రక్రియలను కొనసాగిస్తామని తెలిపారు. రీ-సర్వేలో కార్స్ నెట్వర్కును వినియోగిస్తున్నామని చెప్పారు. సుమారు 44,000 ఎల్.పి.ఎం.లను ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించినవిగా గుర్తించామని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తుది చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.